అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సోమవారం 01-5-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

www.navatelangana.com

సంపుటి: 9 సంచిక: 69 Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar 10 పేజీలు వెల: 6.50

కలిసికట్టుగా బీజేపీని ఓడిద్దాం

దేశం ముందున్న ప్రధాన కర్తవ్యం ఇదే

- లక్ష్య సాధనకు లౌకిక, ప్రతిపక్ష పార్టీలతో కలసి పనిచేస్తాం : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పునరుద్ఘాటన
- జమ్మూ కాశ్మీర్‌లో

సత్వర ఎన్నికలకు డిమాండ్



న్యూఢిల్లీ : బీజేపీని ఒంటరి చేసి, ఓడించడమే దేశం ముందు, ప్రజల ముందు ఉన్న ప్రధాన కర్తవ్యమని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు లౌకిక , ప్రతిపక్ష పార్టీలతో సీపీఐ(ఎం) కలసి పనిచేస్తుందని, సహకరిస్తుందని పార్టీ కేంద్రకమిటీ పునరుద్ఘాటించింది. అలాగే జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేసింది. అదానీ అవినీతి బాగోతంపై జేపీసీని వెంటనే ఏర్పాటు చేయాలని కోరింది. ఈ నెల 27-29 తేదీల్లో ఇక్కడ జరిగిన సీపీఐ(ఎ కేంద్ర కమిటీ సమావేశంలో తీసుకున్న ...9లో



ఆకాశమంత ఎత్తుకు

నా తెలంగాణ..

మరుగుజ్జుల్లారా..పున:నిర్మాణమంటే ఇదీ..

ప్రతిపక్షాలపై సీఎం కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు..!!

- వైభవంగా సచివాలయం ప్రారంభోత్సవం
- కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ఫైలుపై తొలి సంతకం


అభివృద్ధిలో నా తెలంగాణ ఆకాశమంత ఎత్తుకు ఎదిగిందనీ, అది మరుగుజ్జులకు కనిపించకపోతే తానేం చేయలేనని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. 'రాష్ట్ర పరిపాలనకు గుండెకాయగా, అత్యంత శోభాయమానంగా నిర్మించిన సచివాలయం నా చేతుల మీదుగా ప్రారంభించడం నా జీవితంలో దొరికిన గొప్ప అదష్టంగా భావిస్తున్నా' అని అన్నారు. సచివాలయ నిర్మాణంలో అందరి కృషి ఉందని కొనియాడారు.

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్


తెలంగాణకు తలమానికమైన, దేశానికి దిక్సూచిగా నిలిచిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం అత్యంత వైభోవేతంగా ఆదివారం ప్రారంభమైంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్, మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో సీఎం కేసీఆర్ కొత్త సచివాలయం రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు పలు క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగానే తన పరిపాలనపై విమర్శలు గుప్పిస్తున్న ప్రతిపక్షాల నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అనంతరం సీఎం కేసీఆర్ సచివాలయంలోని ఆరో అంతస్తులోని తన ఛాంబర్‌లో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఫైలుపై తొలి సంతకం చేశారు. మంత్రులు కూడా తమ శాఖలకు చెందిన కీలక ఫైళ్లపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. 'తెలంగాణ అవతరణకు ముందు అనేక వాదోపవాదాలు, అనేక చర్చలు చూశాం. తెలంగాణ అవతరించిన తర్వాత కూడా పున:నిర్మాణం కోసం అంకితభావంతో అడుగులు వేసే సందర్భంలో కొందరు అర్భకులు తెలంగాణ ...3లో

ఆరు ఫైళ్లపై సంతకం

కొత్త సచివాలయంలోని ఆరో అంతస్తులోని సీఎం కార్యాలయానికి వెళ్లిన ముఖ్యమంత్రి, సుముహూర్తంలో కుర్చీలో ఆసీనులయ్యారు. ఆరు ఫైళ్లపై సంతకాలు చేశారు.



1. దళితబంధు పథకం	4.కేసీఆర్ న్యూట్రిషన్ కిట్
2. పోడుభూముల పట్టాలు	5.కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్
3. సీఎంఆర్‌ఎఫ్ నిధులు	6.పాలమూరు లిఫ్టు ఇరిగేషన్



ఎర్రెర్రని దారుల్లో...

మెక్ కార్మిక్ ఫ్యాక్టరీ కార్మికులు తమ యజమానుల దాష్టీకానికి కుమిలి పోలేదు. తిరగబడ్డారు. వారి దోపిడీపై ఎగబడ్డారు. ఆ తర్వాత 8గంటల పని దినం సాధించుకున్నారు. ఎర్రజెండా ఆద్యులైనారు. ఆరాధ్యు లైనారు. కార్మి కోద్యమ వినీలాకాశంలో ధృవతారలైనారు. ఆ చికాగో కార్మికులు పరిచిన దారే ఆ తర్వాత ప్రపంచ కార్మికోద్యమానికి రాదారయ్యింది. న్యూటన్ మూడవ సూత్రం ప్రకృతి ధర్మం! పాలకులు ఎంత బలంగా అణిచివేసే ప్రయత్నం చేస్తే అంతే బలంగా ఉద్యమాలు పెల్లుబుకుతాయి.

నాటి రుధిర ధారలు... అవిగవిగో... ఇంకా పచ్చిగానే ఉన్నాయి. లఖింపూర్‌ఖేరిలో రైతుల జీవితాలను చిదిమేసిన కార్ల కాన్వాయి గీసిన రక్తపు చారలు... కనపడటం లేదా?! దేశాలేవైనా, పాలకులెవరైనా చికాగో యజమానుల నుండి 'బ్యాటన్' అందుకుని కష్టజీవులపై బుల్‌డోజర్లు తోలుతూనే ఉన్నారు. అయితే స్పార్టకస్ వారసులేం తక్కువ తిన్నారూ? నాటి విచ్చుకత్తులూ, పిడి బాకుల మధ్య పోటీలేదు. ఒకర్నొకరు చంపుకోవాల్సిన దుర్నీతి నేడు లేదు. కార్మికులు, వారిని చూసి రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు సంఘటితమవు తున్నారు. సంఘాలు స్థాపించుకుం టున్నారు. యంత్రాలు శత్రువులు కాదన్న విషయం 'లుడ్డైట్' అమరులకే అర్థమైంది. పని గంటలు తగ్గించుకుంటేనే చాలదన్న తెలివిడి ఎరుకలోకొచ్చిన తర్వాత పెట్టుబడి దోపిడీనే పెకలించాలన్న అవగాహన పెరుగుతోంది. 'ప్యారిస్ కమ్యూన్' వైఫల్యాలను స్వయంగా బేరీజు వేసుకున్న లెనిన్ రైతాంగాన్ని విప్లవంలో అంతర్భాగం చేశాడు. బలమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి అంకురార్పణ చేశాడు. 1917లో సోవియట్ యూనియన్ ఉనికిలోకొచ్చింది. ప్రపంచ మానవాళి చరిత్రలో మొట్టమొదటిసారి దోపిడీ రహిత సమాజాన్ని మానవాళి చవిచూసింది. ఆ తదుపరి, మూడవ వంతు భూమండలంలో ఆ వ్యవస్థ అనుభవంలోకొచ్చింది.

> మన దేశంలోనూ నయా ఉదారవాద విధానాల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. కార్మిక హక్కుల్ని 'కోడ్‌లు' తినేశాయి. 8గంటల పనిదినానికి వారసులుగా గర్వించే వారు 12గంటల పనిదినం సర్వ వ్యాపితమవు తున్నందుకు అప్రమత్తం కావాల్సి ఉంది.

అయితే నేడది గత చరిత్ర అయ్యింది. 1991 తర్వాత ఫ్రాన్సిస్ ఫుకయామా వంటి వారు చరిత్ర అంతమయిందన్నారు. పెట్టుబడిదారీ విధానమే శాశ్వతమన్నారు. దోపిడీ చిరాయువన్నారు. ఆ దశాబ్దంలోనే (1998లో) ఆసియా టైగర్ల సంక్షోభం భళ్ళున బద్దలైంది. కొరియా చూడు, థాయిలాండ్ చూడు అంటూ నల్లముసుగేసి బయస్కోప్ పాటపాడిన పాలకులంతా తెల్లమొహమేశారు. దానివెంటే డాట్ కామ్ సంక్షోభం, హౌసింగ్ బుడగ సంక్షోభం ఉరికొచ్చి స్థిరపడిపోయి ఉన్నాయి.

> కార్పొరేట్లను మేపే పనిలో మోడీ బృందముంటే, సమాజాన్ని విచ్ఛిన్నం చేసే పనిలో సంఘ్ పరివారముంది. ప్రపంచ ఆకలి సూచీలో 2022 నాటికి 107వ ర్యాంకుకు మనదేశం చేరినా అక్షయపాత్ర కథలు విని కడుపులు నింపుకోమని ఆరెస్సెస్ జోకొట్టేపనిలో ఉంది.

అమెరికాతో సహా అన్ని పాశ్చాత్య దేశాల్లో "పెట్టుబడిదారీ విధానం నశించాల"నే నినాదాలు మిన్నంటుతున్నాయి. పెట్టుబడిదారీ విధానం ఉద్యోగాలివ్వ లేదని, కేవలం ఒక్క శాతం ప్రజల ఆదాయాల్నే పెంచుతోందని తమ అనుభవంలో తెలుసుకుంటున్నారు. 'ప్యూ' సంస్థ సర్వే ప్రకారం అమెరికాలోని యువతలో 1940ల కంటే ఎక్కువమంది సోషలిజం అంటే ఇష్టపడుతున్నారు. యాక్సియోస్ / మొమెంటివ్ సర్వే ప్రకారం 18-24 వయసున్న యువతలో 51శాతం సోషలిజమంటే ఇష్టపడుతున్నారు. నయా ఉదారవాదం ఇక "డెడ్‌ఎండ్"కు చేరుకుందని అనేక మంది ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం. కానీ గట్టెక్కేటందుకు ప్రజల్ని చీలుస్తు న్నారు. అయినా వీటిని అధికమిస్తూ లాటిన్ అమెరికన్ దేశాల్లో అనేక ప్రత్యామ్నాయాలు వెల్లివిరుస్తున్నాయి.

మన దేశంలోనూ నయా ఉదారవాద విధానాల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. కార్మిక హక్కుల్ని 'కోడ్‌లు' తినేశాయి. 8గంటల పనిదినానికి వారసులుగా గర్వించేవారు 12గంటల పనిదినం సర్వ వ్యాపితమవు తున్నందుకు అప్రమత్తం కావాల్సి ఉంది. గత ఐదేండ్లలో ఫ్యాక్టరీలు, గనులు, ఇతర నిర్మాణాల్లో 6500మంది కార్మికులు మన దేశంలోనే చనిపోయారు. ఇది అధికార యుతమైన లెక్క! కళ్లు, కాళ్ళు, చేతులు పోయినవారి దిక్కే లేదు. కార్పొరేట్-హిందూత్వ శక్తులు ఎవరి పనిలో వారు నిమగ్నమయ్యారు. కార్పొరేట్‌లను మేపే పనిలో మోడీ బృందముంటే, సమాజాన్ని విచ్ఛిన్నం చేసే పనిలో సంఘ్ పరివారముంది. ప్రపంచ ఆకలి సూచీలో 107వ ర్యాంకుకు చేరినా అక్షయపాత్ర కథలు విని కడుపులు నింపుకోమని ఆరెస్సెస్ జోకొట్టేపనిలో ఉంది. తిండి లేదు. ఉపాధి లేదంటూ 'ఇహపర'మైన విషయాలపై ఆందోళనెందుకు? అయోధ్యలో రామ మందిరం చూడండి. తాము 'విముక్తి' చేయబోయే కాశీ, మథురలు చూడండి." అంటూ సాగుతున్న ప్రచారం మన అనుభవమే కదా! మనుస్మృతి అమలుకు, బ్రహ్మణాధిక్య సమాజ నిర్మాణం పనిలో సంఘ్ పరివార్ నిమగ్నమై ఉంది. మహిళలు, దళితులు, ఆదివాసీలపై దాడులు దేశమంతా జరుగుతున్నాయి. వాటినెదిరించకుండా, కుల వ్యవస్థ మూలాలను ప్రశ్నించకుండా, ఓడించకుండా మన దేశంలో వర్గ ఐక్యత అసాధ్యం. వర్గ ఉద్యమ ప్రస్థానంలో కూడా అసాధ్యమే. భారతదేశంలో ఇదే కీలక మేడే కర్తవ్యం!



> మహిళలు, దళితులు, ఆదివాసీలపై దాడులు దేశమంతా జరుగుతున్నాయి. వాటినెదిరించకుండా, కుల వ్యవస్థ మూలాలను ప్రశ్నించకుండా, ఎదిరించి ఓడించకుండా మన దేశంలో వర్గ ఐక్యత అసాధ్యం.

'కంకి-కొడవలి" కొనసాగుతుంది'

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీపీఐ ఎన్నికల గుర్తుగా 'కంకి కొడవలి' కొనసాగుతున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీకి రాష్ట్ర స్థాయి గుర్తింపును కొనసాగిస్తున్నట్టుగా పేర్కొంటూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిందని పేర్కొన్నారు. దేశంలో కేరళ, మణిపూర్, తమిళనాడు రాష్ట్రాలతో పాటు తెలంగాణలో కూడా గుర్తింపును కొనసాగిస్తున్నట్టుగా ఆ నోటిఫికేషన్‌ద్వారా తెలిపారని గుర్తుచేశారు. 2018 ఎన్నికల గుర్తులకు సంబంధించిన నియమనిబంధనల ప్రకారంగా రాష్ట్రంలో పార్టీకి ఉన్నటువంటి నిర్మాణం, ఇతర అంశాలను పరిగణనలోనికి తీసుకుని రాష్ట్రస్థాయి గుర్తింపును కొనసాగిస్తున్నట్టుగా, స్థానిక సంస్థలతోపాటు, రాష్ట్రంలో పార్టీ ప్రాతిపదికగా జరిగే అన్ని ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ గుర్తు అయినటువంటి "కంకికొడవలి" యధాతథంగా కొనసాగిస్తున్నట్టుగా ఆ నోటిఫికేషన్ వెల్లడించిందని పేర్కొన్నారు. జాతీయ స్థాయి హోదాను కూడా త్వరలోనే తిరిగి పొందగలిగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ అభిమానులు, కార్యకర్తలు, అనుచరులు, ఓటర్లు మరింత విశ్వాసంతో పార్టీని పురోగమనం వైపు తీసుకెళ్లాలని కూనంనేని ఈ సందర్భంగా కోరారు.

రాజ్యాంగానికి సవాలుగా బీజేపీ విధానాలు

ఏఐఎడబ్ల్యూయూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వివిధ రాష్ట్రాల్లోనూ, కేంద్రంలోనూ అధికారం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని విధ్వంసం చేయటం, ఆధిపత్య భావజాలాన్ని సమాజంపై రుద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ విమర్శించారు. ఆదివారం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వెంకట్ మాట్లాడుతూ కార్పొరేట్లు, మతోన్మాదులు కలిసి దేశంలో పెట్రేగిపో తున్నారని, అరాచకాలు, దౌర్జన్యాలతో పాలన సాగి స్తున్నారని అన్నారు. దేశ సంపదను అడ్డగోలుగా సంపన్నులకు దోచిపెడు తున్నారని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం సామాజిక తరగతుల హక్కులు చట్టాలను సమాధి చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఈ అఘా యిత్యాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు ఇతర సామాజిక తరగతు లను కలుపుకొని సమరశీల ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. యూపీలో మూడు కోట్ల మందికిపైగా దళితులు ఉన్నారని, కోట్లాది మంది ముస్లిం మైనారిటీలు ఉన్నారని, 80 అసెంబ్లీ స్థానాలకుపైగా దళితులకు కేటాయించబడ్డాయని తెలిపారు. యూపీలో మొత్తం వ్యవసాయ, పారిశ్రా మిక ప్రాధాన్యత రంగాలన్నింటి లోని ఉత్పత్తిలో దళితులు, మైనారిటీలే అత్య ధికంగా ఉన్నారని తెలిపారు. ఉత్పత్తిలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నటువంటి దళితులు, మైనారిటీలకు ఇప్పుడు అమలులో ఉన్న హక్కులు, చట్టాలను కాలరాసి చాతుర్ వర్ణ వ్యవస్థను, మనుధర్మ శాస్త్ర అనాగరిక పద్ధతిని తిరిగి తేవడానికి బీజేపీ పన్నాగాలు పన్నుతోందని విమర్శించారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేసారని, అభివద్ధి పేరుతో అణగారిన తరగతుల భూములను యోగి ప్రభుత్వం గుంజుకుంటున్నదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పనులు లేక ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి పెద్ద సంఖ్యలో ఇతర రాష్ట్రాలకు పేదల వలసలు పోతున్నారని ఆయన తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, యూపీ లోని యోగి ప్రభుత్వం కలిసి కష్టజీవులకు నేడున్న కనీస హక్కులు లేకుండా చేస్తున్నారని ఈ దురా ఘాతాలపై ప్రశ్నించినటువంటి వారిపై అమానుషంగా హత్యలు, ఎన్కౌంటర్లు చేస్తున్నారని అన్నారు. నేడు దేశంలోనూ, యూపీలోనూ దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారా లు, హత్యలు అన్నీ ప్రభుత్వ ప్రేరణతో, ప్రభుత్వం యొక్క అండదండల తోనే జరుగుతున్నాయని, ఇవి ప్రభుత్వ హత్యలు, దాడులు తప్ప మరొకటి కాదని తెలిపారు. రాజ్యాం గం కల్పించిన హక్కులను అడగటానికి అవకాశం లేని పరిస్థితులు నేడు యూపీలో కొనసాగుతున్నాయని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో బీజేపీ దుష్ట ఆర్థిక విధానాలను, రాజ్యాంగాన్ని ధ్వంసం చేయటా నికి చేస్తున్న కుట్రలను సమరశీల పోరాటాల ద్వారా అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో వ్యకాస జాతీయ ఉపాధ్యక్షులు బ్రిజిలాల్ భారతి, జాతీయ కమిటీ సభ్యులు సతీష్, రాజీవ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ఉద్యోగ సంఘాల హర్షం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంపై పలు ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తంచేశాయి. చారిత్రాత్మక నూతన సచివాలయాన్ని రికార్డ్ సమయంలో అద్భుతంగా నిర్మించి తన చేతులమీదుగా ప్రారంభించడమే కాకుండా, రాష్ట్రంలో వివిధ శాఖల్లో దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న 5,544 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసిన సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ పక్షాన చైర్మెన్ మామిళ్ల రాజేందర్ సెక్రటరీ జనరల్ వి.మమత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్గం జగదీష్, టీజీవో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణలతో పాటు టీఎన్జీవో, టీజీవో నేతలు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం : గాదె వెంకన్న

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ దేశానికే ఆదర్శమని ఆర్జేడి కాంట్రాక్టు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు కతజ్ఞతలు తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణలో గెజిటెడ్ స్థాయి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేసిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. క్రమబద్ధీకరణ ఉత్తర్వుల కోసం కషి చేసిన మంత్రులు, అధికారులందరికీ పేరుపేరునా కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

స్వాగతిస్తున్నాం : యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ

కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణకు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీగా స్వాగతిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపింది. 11 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1,335 మంది యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని కూడా రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మెన్ డాక్టర్ ఎం.రామేశ్వరరావు, కన్వీనర్ డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్ ఒక ప్రకటనలో కోరారు. 2015లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక సర్క్యులర్‌ను జారీ చేసిందని, దానికనుగుణంగా యూనివర్సిటీలో పనిచేస్తున్న 1,335 మందిని రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్‌కు ధన్యవాదాలు :మాచర్ల రామకృష్ణగౌడ్

రాష్ట్రంలో 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, లెక్చరర్ల శ్రమను, వెట్టి చాకిరిని గుర్తించి ఆ ఉద్యోగులను క్రమబద్ధీకరించిన సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ మాచర్ల రామకష్ణగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అందుకు సహకరించిన మంత్రులు, విద్యాశాఖ కార్యదర్శి, ఇంటర్ విద్య, కాలేజియేట్, టెక్నికల్ కమిషనర్, ఆర్థికశాఖ కార్యదర్శి, జీఏడీ కార్యదర్శి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సహకరించిన అధికారులందరికి హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకుల కుటుంబాలు ప్రభుత్వానికి రుణపడి ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

మిగిలినవారినీ క్రమబద్ధీకరించాలి యూనైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్

పోరాటాల ఫలితంగానే కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని, మిగత ఉద్యోగులందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ కోరింది. రాష్ట్రంలో పనిచేస్తున్న 5,544 మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడంపై రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసియోద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదనాయక్ మాట్లాడుతూ వైద్యారోగ్యశాఖలో 2001 నుండి పనిచేస్తున్న ఉద్యోగుల్లో కొంతమందినే రెగ్యులర్ చేయడం అన్యాయమని తెలిపారు. 22ఏండ్లుగా యూనియన్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన పోరాటాలు, నిరవధిక సమ్మెలు నిర్వహించామని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కూడా రెగ్యులర్ కాని ఉద్యోగులు నిరాశ, నిస్పహలకు లోను కాకుండా క్రమబద్ధీకరణ జరిగే వరకు పోరాటాలలో ఐక్యంగా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీపై పీఆర్‌టీయూటీఎస్ హర్షం

రాష్ట్ర ప్రజలకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు అన్ని విభాగాలు ఒకే చోట ఉండేటట్టుగా సమీకత సచివాలయం నిర్మాణం చేపట్టి దానికి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీఆర్. అంబేద్కర్ పేరు పెట్టడం పట్ల పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్ రావు, శాసన మండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి, మాజీ శాసన మండలి సభ్యులు పూలరవీందర్, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాబోయే విద్యా సంవత్సరం ఆరంభంలో ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీకి సంబంధించిన ఉత్తర్వులు విడుదల కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. పదోన్నతులు, బదిలీల ప్రక్రియలో ఏర్పడిన న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి విద్యార్థులకు విషయ నిపుణుల కొరత తీర్చి, నాణ్యమైన విద్యను అందించే విధంగా కషి చేయాలని కోరారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను స్వాగతిస్తున్నాం క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అసోసియేషన్

ప్రభుత్వం కేవలం 5,544 మందిని మాత్రమే పరిగణలోకి తీసుకుని మిగతా వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాలను ప్రభుత్వం గాలికి వదిలేసిందనిక్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుండిగల్ యాదగిరి అన్నారు.

సర్కార్ నిర్ణయాన్ని ఖండించారు. 'తెలంగాణ సమగ్ర శిక్షా'లో దశాబ్ద కాలంగా విధులు నిర్వహిస్తున్న 21వేల మంది ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన మాటపై నిలబడాలని ప్రభుత్వాన్ని కోరారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్

తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులు /లెక్చరర్ల వెట్టి చాకిరి విముక్తిపై నూతన సచివాలయంలో తొలి సంతకం చేసిన సీఎం కేసీఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.రమణారెడ్డి, డాక్టర్ కుప్పిశెట్టి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా కాంట్రాక్టు ఉద్యోగుల విముక్తికి దిక్సూచిలాగా ఉంటుందని అన్నారు. 22ఏండ్లుగా క్రమబద్ధీకరణ కోసం ఉద్యమాలు చేశామని గుర్తుచేశారు.

కాంట్రాక్టు ఉద్యోగులపై కనికరం లేని విద్యాశాఖ

కేజీబీవీ ఉద్యోగులకు వేసవి సెలవులివ్వాలి: టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పన్నెండు నెలలు వేతనం ఇస్తున్నాం కాబట్టి వేసవి సెలవుల్లో కూడా రోజూ బడికి రావాల్సిందేనంటూ కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హుకుం జారీచేయడం సబబు కాదని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిరోజూ పాఠశాలలో బయో మెట్రిక్ అటెండెన్స్ వేయాలనీ, సగం మంది బడిలో ఉండాలనీ, మిగిలిన సగం మంది ఊళ్లలో తిరిగి బాలికలను పాఠశాలలో చేర్పించటానికి క్యాంపైన్ చేయాలంటూ ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేసవి మండిపోతుంటే నెలా పదిహేను రోజులు గ్రామాల్లో తిరగటం ఏంటనీ, పిల్లలు లేకుండా ప్రతిరోజూ బడికొచ్చి ఏం చేయాలని అడుగుతున్న ఉద్యోగులు ఆవేదనను పరిగణలోకి తీసుకోవాలని వారు కోరారు. విద్యాశాఖ వెకేషన్ డిపార్ట్మెంట్ అనీ, ఆ డిపార్ట్మెంట్ లోని కాంట్రాక్టు ఉద్యోగుకు కూడా వేసవి సెలవులు వర్తిస్తాయని గుర్తు చేశారు. కానీ మానవత్వం లేకుండా కేజీబీవీ ఉద్యోగులను వేసవి సెలవుల్లో కూడా పాఠశాలకు హాజరు కావాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించటాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కనీస వేతనాలు ఇవ్వకున్నా రెసిడెన్షియల్ పద్ధతిలో పాఠశాలలు నిర్వహిస్తూ నైట్ డ్యూటీలు, ఆదివారం, పండుగ రోజుల్లో సైతం విధులు నిర్వహిస్తూ మానసికంగా ఒత్తిడికి గురౌతున్న ఉపాధ్యాయులకు వేసవి సెలవులు కూడా వర్తింపజేయకపోవటం శోచనీయమని తెలపారు.అన్ని పాఠశాలలకు ఇచ్చినట్టుగానే కేజీబీవీ ఉద్యోగులకు కూడా వేసవి సెలవులు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు వేసవి సెలవులివ్వాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై అశోక్ కుమార్, ఎం రవీందర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పని గంటల చక్రబంధంలో కార్మికులు

రోజుకు 12 పని గంటలను అనుమతిస్తూ దక్షిణాది రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు చట్టసభలు ఫ్యాక్టరీల చట్టానికి సవరణలు ఆమోదించాయి. ఆ తర్వాత తమిళనాడు వెనక్కి తగ్గినా..అంతర్జాతీయ ఐఫోన్ సంస్థ ఫాక్స్‌కాన్ వంటి కంపెనీలకు ప్రయోజనం కలిగించేందుకు కర్నాటక ముందుకు వెళుతోంది. ఇబ్బడిముబ్బడిగా ఉత్పత్తిని పెంచుకునేందుకు వీలుగా బీజేపీ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. కార్మిక చట్టాలలో ఈ మార్పుల పై కార్మిక సంఘాలు మండి పడుతున్నాయి.

కంపెనీల ప్రయోజనాల కోసం రాష్ట్రాల వెంపర్లాట

రోజుకు 8 పని గంటల కోసం పెరుగుతున్న డిమాండ్



న్యూఢిల్లీ : చైనాతో పోటీ పడి ఉత్పత్తి రంగంలో ప్రపంచంలోనే మేటిగా నిలవాలంటే పని గంటలు పెంచకతప్పదని చెబుతున్నాయి. అంతేకాదు...వారానికి 48 పని గంటల విధానంలో ఎలాంటి మార్పులు ఉండవని నమ్మబలుకుతున్నాయి. వారానికి నాలుగైదు రోజులు పని చేస్తే చాలునని కార్మికులు, ఉద్యోగులను మభ్యపెడుతున్నాయి.

వాస్తవానికి ఈ నూతన చట్టాలు కార్మికులను చక్రబంధంలో ఇరికిస్తున్నాయి. తమిళనాడు ప్రభుత్వం విమర్శలకు తలొగ్గి చట్ట సవరణను వెనక్కి తీసుకుంది. కర్ణాటక మాత్రం తాను ఫాక్స్‌కాన్ సంస్థ ప్రయోజనాల కోసమే చట్ట సవరణ తెచ్చానని నిస్సిగ్గుగా చెబుతోంది. చైనా, వియత్నాం, తైవాన్‌తో పోటీ పడాలంటే ఈ మార్పులు తప్పవని అంటోంది.

రోజుకు ఎనిమిది గంటల పని విధానాన్ని ఈ రెండు రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు సరిగా అంచనా వేయడం లేదు. బ్రిటన్‌లో 18వ శతాబ్దపు పారిశ్రామిక విప్లవం నూతన పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను సృష్టించింది. దీని ప్రకారం కార్మికులు కట్టుబానిసలుగా యంత్రాలపై రోజుకు 12 నుండి 16 గంటలు పని చేయాల్సి వచ్చేది. చిన్నారులు కూడా పనికి వెళ్లక తప్పని పరిస్థితి. ఈ ఆటవిక చట్టాన్ని నిరసిస్తూ సోషలిస్టు నాయకుడు రాబర్ట్ ఓవెన్ 1810లో తొలిసారిగా గళం విప్పారు. రోజుకు 10 పని గంటలు మాత్రమే ఉండాలని డిమాండ్ చేశారు. 'ఎనిమిది గంటల పని...ఎనిమిది గంటల వినోదం...ఎనిమిది గంటల విశ్రాంతి' అనే నినాదంతో కార్మిక సంఘాలు ముందుకు సాగాయి. 1869లో బ్రిటన్‌లో బెక్టన్ ఈస్ట్ లండన్ గ్యాస్ కంపెనీ కార్మికులు సుదీర్ఘ కాలం సమ్మె చేసి 18 పని గంటలకు బదులుగా షిఫ్టుకు 8 పని గంటలు మాత్రమే ఉండేలా యాజమాన్యాన్ని ఒప్పించడంలో విజయం సాధించారు. 1917 అక్టోబర్ విప్లవం తర్వాత సోవియట్ యూనియన్ మొదటిసారిగా 8 పని గంటల విధానాన్ని అమలు చేసింది. భారత్‌లో బ్రిటన్ పాలకులు కూడా ఇదే డిమాండ్‌ను ఎదుర్కోవాల్సి వచ్చింది. 1942లో వైస్రాయ్ కౌన్సిల్‌లో సామాజిక సంస్కరణవాది బీఆర్ అంబేద్కర్ 8 పని గంటల డిమాండ్‌ను ముందుకు తెచ్చారు. చివరికి అది చట్టరూపం దాల్చింది. 1948వ సంవత్సరపు పరిశ్రమల చట్టంలోని సెక్షన్ 54 తొమ్మిది పని గంటలను చట్టబద్ధం చేసింది. మధ్యలో కార్మికుల విశ్రాంతి కోసం అరగంట సమయం కేటాయించారు. చట్టంలోని సెక్షన్ 51 వారానికి 48 పని గంటలను నిర్దేశించింది. అయితే ఈ చట్టం పలు సందర్భాలలో ఉల్లంఘనలకు దారితీస్తోంది. నిర్దేశిత సమయం కంటే పని గంటలు ఎక్కువగానే ఉంటున్నాయి. దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు నీరుకారిపోతున్నాయి. కార్మిక చట్టాలకు రక్షణ లేకుండా పోతోంది. ఫాక్స్‌కాన్ వంటి సంస్థలు అధిక ఉత్పత్తి, సుదీర్ఘ పనిగంటలు, తప్పనిసరి ఓవర్‌టైమ్ వంటి డిమాండ్లను ముందుకు తెస్తున్నాయి. మన దేశంలో కార్మికులు గౌరవప్రదమైన జీవనం సాగించాలంటే వారికి రోజుకు 8 పని గంటలు మాత్రమే కల్పించాల్సిన అవసరం ఉంది. విశ్రాంతి, వినోదం కూడా అందించాలి. ప్రభుత్వాలు ఆ దిశగా చట్టాలు రూపొందించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఫాక్స్‌కాన్ కథ ఇది...

చైనాకు చెందిన ఫాక్స్‌కాన్ సంస్థ చరిత్ర ఘనమైనదేమీ కాదు. 2010లో షెంఝెన్ నగరంలోని ఫాక్స్‌కాన్ సిటీ పారిశ్రామిక పార్కులో ఆటవికమైన పని పరిస్థితులు, అరకొర వేతనాల కారణంగా కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరికొందరు మానసిక అనారోగ్యానికి గురయ్యారు. కిక్కిరిసిన డార్మెటరీలలో ఉండే కార్మికులు ఊపిరాడక స్పృహ కోల్పోయిన సందర్భాలూ ఉన్నాయి. చివరికి ప్రజాగ్రహంతో కంపెనీ దిగివచ్చింది. వేతనాలను కొంతమేర పెంచింది. అయితే కోవిడ్ మహమ్మారి సమయంలో ఐఫోన్ 14 ప్రో ఉత్పత్తిని పెంచే పేరుతో కంపెనీ మరోసారి అరాచక పరిస్థితులను ముందుకు తెచ్చింది. కార్మికులకు వేధింపులు పెరిగాయి. హెనన్, హుబై, సిచువన్ రాష్ట్రాలలో ఏర్పాటు చేసిన కంపెనీ యూనిట్లలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. కార్మికులకు ఎలాంటి విశ్రాంతి, విరామం ఇవ్వకుండా లక్ష్యాలు నిర్దేశించారు. కనీసం మరుగుదొడ్డికి వెళ్లే అవకాశం కూడా ఇవ్వలేదు. ఉత్పత్తిని పెంచడమే ప్రధాన లక్ష్యంగా మారింది. కోవిడ్ సమయంలో కార్మికులు కంపెనీ క్యాంపస్‌లలోనే ఉండాల్సి వచ్చింది. పలువురు కార్మికులు వేధింపులు తాళలేక కాపలా వారి కన్నుగప్పి, ఫెన్సింగ్ దూకి పారిపోయారు. 'ఐఫోన్లు నరకంలో తయారయ్యాయి' అని ఓ కార్మికుడు చెప్పిన మాట అక్కడి దుర్భర పరిస్థితిని కళ్లకు కట్టింది.

అమిత్ షాను విమర్శించినందుకు...

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను విమర్శిస్తూ ఆర్టికల్ రాసినందుకు సీపీఐ(ఎం)ఎంపీ జాన్ బ్రిట్టాస్ కి రాజ్యసభ చైర్మెన్ జగ్‌దీప్ ధన్కర్ సమన్లు ఇచ్చారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కేరళను చిన్నచూపు చూశారని రాసిన వార్తాపత్రిక కథనానికి వివరణ ఇవ్వాలని కోరారు. రాజ్యసభ చైర్మెన్ చర్య "దిగ్భ్రాంతికి గురిచేసింది" అని జాన్ బ్రిట్టాస్ అన్నారు. ఎంపీ బ్రిట్టాస్ మాట్లాడుతూ, "ఉపరాష్ట్రపతి కూడా అయిన ధన్కర్‌ను కలవాల్సిందిగా రాజ్యసభ సెక్రెటేరియట్ మొదట నాకు నోటీసు పంపింది. గత వారం ధన్కర్‌ను కలిసి, ఈ విషయం గురించి మౌఖికంగా "బ్రీఫ్" చేసాను. ఆ తరువాత రాతపూర్వక వివరణ ఇవ్వవలసిందిగా అడిగారు" అని తెలిపారు. ఈ చర్య "దేశ చరిత్రలో కనీ వినీ ఎరుగనిది" అని బ్రిట్టాస్ అన్నారు. అటువంటి సమావేశం జరిగినట్టు ధ్రువీకరించడానికి, తిరస్కరిం చడానికి రాజ్యసభ వర్గాలు నిరాకరించాయి. "అన్ని సమావేశాలకు అధికారులను పిలవరు" అని రాజ్యసభ సెక్రెటేరియట్ అధికారి తెలిపారు.

బ్రిట్టాస్ దేశద్రోహానికి పాల్పడ్డారని కేరళ బీజేపీ ప్రధాన కార్యదర్శి పి.సుధీర్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ధన్కర్ ఈ చర్య తీసుకున్నట్టు భావిస్తున్నారు. "అధికార బీజేపీ రాజ్యసభ చైర్మెన్‌కు ఫిర్యాదు చేయడం. అధికార పక్షం నుంచి వచ్చిన ఫిర్యాదుపై చర్చించడానికి ఛైర్మన్ నన్ను అధికారికంగా సమావేశానికి పిలిచినందుకు నేను విస్తుపోయాను" అని పేర్కొన్నారు.

ఫిబ్రవరి 20న ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురించబడిన "ప్రచారానికి సంబంధించిన ప్రమాదాలు" అనే శీర్షికతో బ్రిట్టాస్ తన అభిప్రాయాన్ని రాశారు. కర్నాటక పర్యటనలో షా "తన పార్టీ మాత్రమే కర్నాటకను సు రక్షితంగా ఉంచగలదని" చెప్పినట్టు రాశారు. కర్నాటకలో కేరళ గురించి "...మీ దగ్గర కేరళ ఉంది. దాని గురించి నేను పెద్దగా చెప్పదలచుకోలేదు" అంటూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ వ్యాసం రాశారు. "నేను (కథనంలో) హెూం మంత్రి చేసిన ఆరోపణలపై ఇప్పుడే స్పందించాను. అందులో తప్పేమీ లేదు. చాలా పేరున్న వార్తాపత్రిక ప్రచురించింది. ఇది వాక్ స్వాతంత్ర్యం. భావప్రకటనా స్వేచ్ఛ. నా ప్రాథమిక హక్కు" అని అన్నారు. "నేను దీని గురించి చైర్మన్‌కి తగినంతగా వివరించాను. అయితే అధికార పార్టీ కార్యకర్త ఒకరు అలాంటి ఫిర్యాదును దాఖలు చేయడం, రాజ్యసభ సెక్రెటేరియట్, చైర్మెన్ దానిని గుర్తించడం పట్ల నేను ఆశ్చర్యపోయాను. ఈ మొత్తం ప్రక్రియ నన్ను పూర్తిగా దిగ్భ్రాంతికి గురి చేసింది" అని బ్రిట్టాస్ అన్నారు.

"కేరళను లక్ష్యంగా చేసుకుని షా చేసే ప్రకటనలు ఆయన నిరాశకు నిదర్శనం. అలాగే దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చడానికి, రాజ్యాంగం స్థానంలో మనుస్మృతితో ఈ దేశాన్ని గతానికి రివైండ్ చేయడానికి ఆయన చేసిన ప్రయత్నానికి నిదర్శనం. కేరళ ఆయన పార్టీ డిజైన్లను అవిశ్రాంతంగా ప్రతిఘటించింది" అని రాశారు.

'యాదృచ్ఛికంగా, కేరళలో వామపక్ష ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని అమిత్ షా గతంలో బెదిరించారు. భౌగోళిక ప్రాముఖ్యత కంటే, కేరళ ఆలోచనే బీజేపీని కలవరపెడుతోంది. వాస్తవానికి, షా ప్రకటనలు కొంతవరకు ప్రాణాంతకమైనవి, ఎందుకంటే కేరళ మతపరమైన స్నేహానికి అభేద్యమైన కోట. అందువల్ల తన పరిధికి మించినదని షా గ్రహించారు. అంటే కేరళను కించపరచడం ద్వారా రాజకీయంగా ఏమీ కోల్పోలేదని కూడా షా భావిస్తారు" అని రాశారు. "కేరళను చిన్నచూపు చూడడానికి షా కారణాన్ని వేరే చోట ఓట్లు లాగే ప్రయత్నంగా చూడాలి. దేశంలో భాగమైన రాష్ట్రం గురించి కేంద్ర హెూంమంత్రి ఇంత పరుషంగా మాట్లాడటం దుర్మార్గం" అని రాశారు.

హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన జనరల్ బాడీలో కమిటీకి ఎన్నికలు నిర్వహించారు. 82ఏండ్లల్లో హైదరాబాద్ సొసైటీ ఎన్నికలలో మూడుసార్లు మాత్రమే ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నికైంది. సొసైటీని 1941లో స్థాపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించడం ఇది మూడోసారి. అధ్యక్షులుగా ఎంవీ రమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా అనంతయ్య, సురభి అజిత, సంయుక్త కార్యదర్శులుగా కాంతారెడ్డి, గుర్రం మల్లేష్, కోశాధికారిగా నాగుల రాజేందర్ ఎన్నికయ్యారు. తమపై నమ్మకం, విశ్వాసం ఉంచినందుకు సభ్యులందరికీ అనంతయ్య ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

ఆకాశమంత ఎత్తుకు నా తెలంగాణ..



(మొదటిపేజీ తరువాయి)

భావాన్ని, అర్థాన్ని, పున:నిర్మాణ కాంక్షను జీర్ణించుకోలేని పిచ్చివాళ్ల కారుకూతలు కూశారు. "తెలంగాణ రాష్ట్ర పున:నిర్మాణమంటే ఏంటీ? ఉన్నయన్నీ కూలగొట్టి మళ్లీ కడతారా? మొత్తం తెలంగాణనే కూలగొట్టి మల్ల కడతారా?" అంటూ చిల్లర వ్యాఖ్యలు చేశారు. వాటిని పట్టించుకోకుండా ఈ రోజు ఆకాశమంత ఎత్తుకు ఎదిగిపోయింది నా తెలంగాణ అని గర్వంగా ప్రకటిస్తున్నా' అని సీఎం చెప్పారు.

మండు వేసవిలో మత్తడి దుంకే చెరువులే ...

పున:నిర్మాణం అంటే ఏంటో తెలియని మరుగుజ్జులకు నాలుగు మాటలు చెప్పదల్చుకున్నానని సీఎం కేసీఆర్ అన్నారు. సమైఖ్య పాలనలో కాకతీయుల కాలం నాటి చెరువులన్నీ శిథిలమైనపోయాయన్నారు. జీవనదులు, వాటికి ఉపనదులున్నా గోదావరిలో డబ్బులు, రాగి నాణేలు వేద్దామంటే నీళ్లు ఉండేవి కావన్నారు. రామగుండ వద్ద బ్రిడ్జి మీద నుంచి నడిచి ఎక్కడైనా చిన్న గుంతల్లో నీళ్లు కనిపిస్తే వాటిని వేసేవాళ్లమని చెప్పారు. పున:నిర్మాణంలో భాగంగా నేడు ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం చేశామనీ, ఆ ప్రాజెక్టు ప్రపంచానికే తలమానికంగా మారిందని చెప్పారు. వాగుల మీద నిర్మించిన చెక్‌డ్యామ్‌లూ గోదావరి, కష్ణ, మంజీర, మానేరు, హల్దీ, కూడవెల్లి తదితర ఉప నదులపై నిర్మించిన చెక్‌డ్యామ్‌లు ఏప్రిల్, మేలో కూడా మత్తడి దుంకుతున్నాయనీ, తెలంగాణ పున:నిర్మాణానికి భాష్యం ఇదేనని అన్నారు.

పున:నిర్మాణం అంటే ...

'ఆ నాడు నెర్రలుబారి నోళ్లువెల్లబెట్టిన లక్షలాది ఎకరాల తెలంగాణ బీడు భూములు నేడు నిండు నీటిపారుదలకు నోచుకొని పంట పొలాలై వెదజల్లుతున్న హరిత క్రాంతే తెలంగాణ పున:నిర్మాణం. ఈ యాసంగి పంటలో భారతదేశంలో ఉన్న వరి పైరు 94లక్షల ఎకరాలు. ఇందులో 56లక్షల ఎకరాలు తెలంగాణలో పండుతున్నదని నేను సగర్వంగా చెబుతున్నా. పున:నిర్మాణం అంటే ఒక కాళేశ్వరం... ఒక పాలమూరు ఎత్తిపోతల పథకం... ఒక సీతారామా ప్రాజెక్టు అని మనవి చేస్తున్నా. అర్ధరాత్రి కరెంటు పోయి.. ఎప్పుడు వస్తుందో తెలియక, పారిశ్రామిక వేత్తల ధర్నాలు, ప్రజల గగ్గోలు, జనరేటర్లు, ఇన్వర్టర్లు, కన్వర్టర్లతో ఉన్న రాష్ట్రంలో నేడు అవన్నీ మాయమై జాజ్వల్యమానమైన కరెంటు వెలుగులతో విరాజిల్లుతున్నది తెలంగాణ. ఇదీ పున:నిర్మాణం అంటే. అర్ధరాత్రి కరెంటు పెట్టేందుకు వెళ్లి పొలాల దగ్గర కరెంటు షాకులతో నాడు పాములు, తేళ్లకాట్లతో చనిపోయిన రైతులు నేడు దినం పూటనే సాయంత్రం 6 గంటల వరకు పొలాలను పారించుకొని దర్జాగా ఇంటికి వచ్చి కంటినిండా నిద్రపోతున్నారు. ఈ తెలంగాణ రైతుల దర్పమే తెలంగాణ పున:నిర్మాణమని తెలియజేస్తున్నా' అని అన్నారు.

మిషన్ భగీరథ ప్రతీక

'గ్రామాలు, పట్టణాలు ఎంత అద్భుతంగా అలరాలుతున్నాయో, ఎన్ని అవార్డులు సొంతం చేసుకుంటున్నాయో మీ అందరికీ తెలుసు. క్షీణించిపోయి, పత్తాలేకుండాపోయి అగమైనపోయిన అడవులు నేడు హరితశోభను వెదజల్లుతున్నాయి. ఇదీ తెలంగాణ పున:నిర్మాణం అంటే. కోల్పోయిన అడవులను తిరిగి తెచ్చుకోడమే పున:నిర్మాణమని ఆ అర్భకులు, ఆ మరుగుజ్జులకు చెబుతున్నా. వలసపోయిన పాలమూరు కూలీలు మొత్తం తిరిగి వచ్చి వాళ్ల సొంత పొలాల గట్ల మీద కూర్చుంటే ఇతర రాష్ట్రాల కూలీలు తెలంగాణ పొలాల్లో పని చేస్తున్న దృశ్యాలే తెలంగాణ పున:నిర్మాణమని చెబుతున్నా. ఒకనాడు దాహంతో అల్లాడి, ఫ్లోరైడ్‌తో నడుం వంగి లక్షలాది మంది జీవితాలు కోల్పోయిన, కుమిలిపోయిన తెలంగాణలో మిషన్ భగీరథలో ఇంటింటికీ నీరందిస్తున్నాం. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఏ నీళ్లు ఉంటయో.. ఆదిలాబాద్ గోండుగూడెంలో అదే నీరందిస్తున్న మిషన్ భగీరథ తెలంగాణ పున:నిర్మాణానికి ప్రతీక' అని కేసీఆర్ స్పష్టం చేశారు.

అంతర్జాతీయ నగరాలకు ధీటుగా తెలంగాణ

'అంతర్జాతీయ నగరాలకు ధీటుగా తెలంగాణ రూపుదిద్దుకుంటుందున్నది. రాష్ట్రమేర్పడ్డప్పటి నుంచి తెలంగాణలో మత కల్లోలాలు లేవు. సమ్మిళిత అభివృద్ధితో ముందుకు పోతున్నాం. పారిశ్రామిక రంగంలో లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఐటీ విధానంలో బెంగళూరును దాటిపోతున్నాం. మురికి కూపాలుగా ఉన్న పట్టణాలను అభివద్ధి చేస్తున్నాం. పచ్చదనం, డంపుయార్డులతో, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లతో పట్టణాలు, గ్రామాలు అభివద్ధి చెందుతున్నాయి. అంతర్జాతీయ నగరాలకు ధీటుగా అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు, లింక్ రోడ్లతో హైదరాబాద్ అభివద్ధి చెందుతున్నది. నగరం నలుదిక్కులా సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు నిర్మిస్తున్నాం. యాదాద్రి ఆలయ పున:నిర్మాణం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది. ప్రపంచంలో అభివద్ధిని, పున:నిర్మాణానికి కొలమానంగా తీసుకునే సూచికలు రెండే రెండు ఒకటి తలసరి ఆదాయం. రెండో ది తలసరి విద్యుత్ వినియోగం. ఇవి నిజమైన అభివద్ధి సంకేతాలు. తలసరి ఆదాయంలో ముందున్నాం. విద్యుత్ వినియోగంలో 2,140 యూనిట్లతో దేశంలోనే అగ్రభాగాన ఉన్నాం. ఆసరా పెన్షన్లతో పేదల ముఖాల్లో చిరునవ్వులు చూస్తున్నాం. సచివాలయం నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను' అన్నారు.

కూలగొట్టి కడతారా అని హేళన చేశారు..

పెద్ద పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. సమైక్య పాలనలో తెలంగాణలో చాలా విధ్వంసం జరిగిందనీ, నీళ్లు రానే రావు.. సాధ్యమే కాదు.. తెలంగాణ వెనుకబడిన ప్రాంతం. భారత ప్లానింగ్ కమిషన్‌లో కూడా హైదరాబాద్ మినహా అన్ని జిల్లాలను వెనుకబడిన జిల్లాల్లో చేర్చారు. ఈ రోజు తెలంగాణ సాధించిన ప్రగతిలో ప్రతి ఒక్కరి కషి ఇమిడి ఉంది. అనేక విభాగాలు కలిసి పని చేయడం వల్లే ప్రగతి సాధ్యమైంది. అద్భుతమైన రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం. మంత్రుల నుంచి సర్పంచ్ వరకు, సీఎస్ నుంచి గ్రూప్-4 ఉద్యోగుల వరకు అందరికీ నమస్కరిస్తున్నా. సమాన హక్కుల కోసం ఉద్యమించాలనీ, సమీకరించు, బోధించు పోరాడు అని సందేశం ఇచ్చిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, వారి సందేశంతోనే గాంధీజీ మార్గంలో శాంతియుత పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్నాం. అంబేద్కర్ చూపిన మార్గంలోనే మన ప్రయాణం కొనసాగుతున్నదనీ, ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ మూడు ప్రకారమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. ఆయన అంబేద్కర్ స్ఫూర్తిని అందుకుని 125 అడుగుల ఎత్తులో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించుకున్నాం. అనునిత్యం అంబేద్కర్ స్మరణకు రావాలనే ఉద్దేశంతో సచివాలయానికి ఆ మహనీయుడి పేరు పెట్టుకున్నాం. ఆయన అడుగుజాడల్లోనే నడుస్తామని హామీ ఇస్తున్నాం' అన్నారు.

సచివాలయంలో కొలువుదీరిన మంత్రులు..

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన సచివాలయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. ఆరో అంతస్తులోని సీఎం కార్యాలయానికి వెళ్లిన ముఖ్యమంత్రి సుముహూర్త సమయంలో కుర్చీలో ఆసీనులయ్యారు. ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ సహా ఆరు ఫైళ్లపై సంతకాలు చేశారు. అనంతరం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

తర్వాత మంత్రులు తమ చాంబర్లలో ఆసీనులయ్యారు. సంబంధిత ఫైళ్లపై తొలి సంతకాలు చేశారు. మంత్రి కేటీఆర్.. పేదల ఆత్మగౌరవ ప్రతీక అయిన డబుల్ బెడ్‌రూం ఇండ్లకు సంబంధించిన ఫైలుపై సంతకం చేయగా, మంత్రి హరీశ్ రావు రెండు దస్త్రాలపై సంతకం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తన చాంబర్‌లో ప్రత్యేక పూజలు చేశారు. ఒకటో అంతస్తులోని తన ఛాంబర్‌లో ఆసీనులైన మంత్రి సబితా ఇంద్రారెడ్డి.. రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న 19,800 మంది ఉపాధ్యాయులకు రూ.34.25 కోట్లతో ట్యాబ్‌లను, 5 వేల ప్రాథమిక పాఠశాలల్లో లైబ్రరీ కార్నర్‌లను రూ. 7.53 కోట్లతో ఏర్పాటు చేసే దస్త్రాలపై తొలి సంతకం చేశారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఫైల్‌పై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తొలి సంతకం చేశారు. పౌరసరఫరాల శాఖలో ఐసీడీఎస్ అంగన్వాడీలకు పోషకాల సన్నబియ్యం పంపిణీ ఫైలుపై, బీసీ, ఎంబీసీ కార్పొరేషన్ల ఆక్షన్ ప్లాన్ ఫైల్‌పై మంత్రి గంగుల కమలాకర్ తొలిసంతకం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాలుగు జిల్లాలోని 100 ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకం వర్తింపజేస్తు ఫైల్ పై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తొలి సంతకం చేశారు. భక్తుల ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకొని ప్రధాన దేవాలయాల్లో మిల్లెట్ ప్రసాదాన్ని అందుబాటులోకి తెచ్చే దస్త్రంపై ఆయన సంతకం చేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తన ఛాంబర్‌లో ఆసీనులై పలు దస్త్రాలపై సంతకాలు చేశారు. అనంతరం శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు.

తెలంగాణ మీడియాకు 'నో' ఎంట్రీ

కొత్త సచివాలయం ప్రారంభోత్సవానికి తెలంగాణ మీడియాకు పూర్తిస్థాయిలో ఆహ్వానాలు అందలేదు. దీంతో జర్నలిస్టు సంఘాలు నిరసన తెలిపాయి. మీడియా పట్ల వివక్ష చూపడాన్ని ఖండించాయి. స్థానిక మీడియాను పక్కనపెట్టడం సరికాదని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు ఎం. అరుణ్‌కుమార్, బి. జగదీశ్వర్ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర కీలకమని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమంలోనూ వివక్షను ప్రదర్శించడాన్ని ఖండించారు. పత్రికలు, ఛానెళ్ల వార్తలు, ప్రసారాల పట్ల ఏవైనా అభ్యంతరాలు ఉంటే జాతీయ ప్రెస్‌కౌన్సిల్‌కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. భవిష్యత్‌లోనైనా మీడియా పట్ల వివక్ష ప్రదర్శించరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భోజనాల దగ్గర రసాభాస

ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసాక అందరూ భోజనాలు చేసి వెళ్లాలని రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆహ్వానించారు. అయితే ఆమేరకు ఏర్పాట్లు చేయడంలో అధికార యంత్రాంగం విఫలమైంది. భోజనాల దగ్గర రసాభాస చోటుచేసుకుంది. ఏర్పాట్లు పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఉద్యోగులు, సిబ్బంది ఇబ్బంది పడ్డారు. అలాగే జాతీయ మీడియాకు, రాష్ట్ర మీడియాకు అసలు భోజనమే లేకుండాపోయింది. చివరకు జాతీయ మీడియాకు వాళ్లకు బసకేటాయించిన హోటళ్లల్లో ఏర్పాటు చేశారు. రాష్ట్ర మీడీయాను మాత్రం పట్టించుకోలేదు.



రగులుతున్న ఇథనాల్ చిచ్చు..

- పరిశ్రమ నిర్మించవద్దని స్తంభంపల్లి గ్రామస్తుల నిరసన
- అడ్డుకున్న పోలీసులు, తోపులాట

నవతెలంగాణ- వెల్గటూర్

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటయ్యే పరిసర గ్రామాల్లో రోజురోజుకూ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా చిచ్చు రగులుతూనే ఉంది. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న ఆందోళనను పోలీసులు అన్నివిధాల అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసుల ఒత్తిడి పెరిగినకొద్దీ ఆందోళన మరింత ఉధృతంగా మారుతోంది. కాగా, ఆదివారం తాజాగా స్తంభంపల్లిలో ఇథనాల్ మంటలు చెలరేగాయి. స్తంభపల్లి గ్రామంలో ఇథనాల్ పరిశ్రమ వద్దంటే వద్దంటూ గ్రామస్తులు మైసమ్మతల్లికి బోనాలతో మొక్కులు చెల్లించేందుకు వెళ్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దాంతో పోలీసులు, గ్రామస్తులకు మధ్య తోపులాట జరగగా గ్రామస్తులకు స్వల్పంగా గాయాలయ్యాయి. సీఐ కోటేశ్వర్, ఎస్ఐ నరేష్, నచ్చ చెప్పే ప్రయత్నం చేసినా గ్రామస్తులు వినిపించుకోకుండా నెత్తిన బోనం ఎత్తుకుని వెళ్లి బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. కాగా, స్తంభపల్లి గ్రామస్తులు మైసమ్మ బోనాలకు ఆహ్వానించగా పాల్గొనేందుకు వెళ్తున్న జగిత్యాల డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను హరిత హోటల్ పక్కన పోలీసులు అడ్డుకొని ధర్మపురి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామస్తులు అక్కడికి చేరుకొని పోలీసులతో వాదించారు. తమ గ్రామంలో బోనాలు పెట్టుకుని తాము పిలిస్తే వచ్చిన వారిని ఎలా కూడా అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. పోలీసులు దౌర్జన్యంగా వ్యవరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పేదల భూములు కాపాడాలి

- అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి
- శ్రీ సత్య సాయి సొసైటీ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పేదల భూములపై కన్నేసిన అక్రమార్కులపై చర్యలు తీసుకుని, ఆ భూములను కాపాడాలని శ్రీ సత్య సాయి సొసైటీ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ మియాపూర్ పరిధిలోని హైదర్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 172/2 నుంచి 9, 18, 19 సుమారుగా 98 ఎకరాలు పట్టా భూమిని రైతుల నుంచి శ్రీ సత్యసాయి కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసి 1100 మంది సభ్యులకు 1981-85 మధ్య కాలంలో విక్రయించారు. ఈ భూములపై కన్నేసిన భూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని శ్రీ సత్య సాయి సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. పార్థసారథి మాట్లాడుతూ.. పేదల భూములను గమనించిన గోల్డ్ స్టోన్ ప్రసాద్ ఈ భూములపై కన్నేసి కాజేయాలని చూస్తున్నాడన్నారు. ఈ భూములు అసైన్‌మెంట్ భూములుగా తప్పుడు పత్రాలు సృష్టించి 1996 లో జిల్లా కోర్టులో కేసు వేసినట్టు తెలిపారు. ఈ కేసుపై సొసైటీ హైకోర్టులో పోరాడగా ఈ స్థల మంతా రైతుల పట్టా భూమి అని, ఈ భూములు సొసైటీ సభ్యులకే చెందు తాయని 2019న హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ "గోల్డ్ స్టోన్ ప్రసాద్" సుప్రీం కోర్టును ఏడాది కింద ఆశ్రయించారని తెలిపారు. సుప్రీంకోర్టు "స్టేటస్ ఖో" విధిస్తూ, విచారణ చేపట్టగా, 2.5.2023న తదుపరి విచారణ జరగనున్న దని తెలిపారు. దీన్ని గమనించిన కొంత మంది ఈ స్థలంలో రాత్రి సమయంలో కార్య కలాపాలు చేపడుతున్నట్టు తెలిపారు. దీనిపై పోలీసుల కు ఫిర్యాదు చేయగా.. పోలీసుల విచారణలో భాస్కర్ రావు, ఇతర రాజ కీయ నాయకులు అండతో కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిసిందన్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకొని తమ భూములు కాపాడాలని డిమాండ్ చేశారు.

శ్రీశ్రీ చిరంజీవి

- ఆయన సాహిత్యానికి మరణం లేదు
- ఆ సాహిత్యంపై అధ్యయనం పెరగాలి
- 'శ్రామిక కవిసమ్మేళనం'లో వక్తలు



నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో

శ్రమనుంచే సాహిత్యం, సంగీతం, నాట్యం ఆవిర్భవిస్తాయనే వాస్తవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) ఎప్పటికీ చిరంజీవే అనీ, ఆయన సాహిత్యానికి మరణం లేదని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌ఛాన్సలర్ ఎస్వీ సత్యనారాయణ అన్నారు. తెలంగాణ సాహితి, అభ్యుదయ రచయితల సంఘం సంయుక్తాధ్వర్యంలో ఆదివారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రీశ్రీ జయంతి, మేడే సందర్భంగా 'శ్రామిక కవి సమ్మేళనం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్వీ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. మహాకవి శ్రీశ్రీ ఆధునిక సాహిత్యాన్ని భూమార్గం పట్టించి, భూకంపం సృష్టించారని చెప్పారు. అప్పటివరకు భావుకతలో కొట్టుకుపోతున్న కవిత్వాన్ని అభ్యుదయ, విప్లవ మార్గం పట్టించి, సాహిత్యంలో సామాన్యుడికి చోటు కల్పించారని కొనియాడారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినాలు ఇప్పుడు ప్రమాదంలో పడ్డాయనీ, సెజ్‌ల పేరుతో పనిని 12 గంటలు తప్పనిసరి చేస్తూ, శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకరణ, అదానీ, అంబానీకరణలు వచ్చేసి, ప్రజా జీవితాలను ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. ఈ దశలో శ్రీశ్రీ కవిత్వంపై యువరచయితలు, కవుల అధ్యయనం మరింత పెరగాలని ఆకాంక్షించారు. 'అడ్డంగా రాస్తే వ్యాసం... నిలువుగా రాస్తే కవిత్వం' కాదనీ, కలకాలం జనం నాలుకలపై నాట్యంచేస్తూ, సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ తట్టిలేపే రచనలు రావాలని చెప్పారు. మార్క్సిజం, లెనినిజం దార్శనికతతో కవిత్వం గోడలపై నినాదంగా మారాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ ప్రపంచంలో వర్గ దృష్టి, పేద, ధనిక తారతమ్యం ఉన్నన్నాళ్లు శ్రీశ్రీ జీవించేఉంటాడని అన్నారు. ఓంకారార్థాన్ని విప్లవానికి అన్వయించి, సంస్కృత భాషకు ప్రత్యామ్నాయాన్ని తన కవిత్వం ద్వారా చూపారన్నారు. కార్యక్రమానికి తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఆనందాచారి, తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత కందిమళ్ల ప్రతాపరెడ్డి, అభ్యుదయ పాటల రచయిత బండి సత్తన్నకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ శ్రీశ్రీ కవిత్వం ఎందర్నో ప్రభావితం చేసిందనీ, బాధ నుంచి పుట్టే కవిత్వం శాశ్వతమవుతుందని అన్నారు. ప్రముఖ రచయిత తంగిరాల చక్రవర్తి ఆహూతులను వేదికపైకి ఆహ్వానించగా, శరత్ సుదర్శి వందన సమర్పణ చేశారు. అంతకుముందు కేవీఎల్, సలీమ 'శ్రామిక కవి సమ్మేళనం' నిర్వహించారు. పలువురు కవులు తమ కవితల్ని చదివి వినిపించారు. తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ మోహనకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.

రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలి

- కేసీఆర్ పాలనలో జవాబుదారితనం లోపించింది
- సీఎల్పీనేత భట్టి విక్రమార్క
- జనగమ, ఆలేరులో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర
- ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్/ఆలేరురూరల్

రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని, బడుగు, బలహీన వర్గాల మైనార్టీ ఆశలు చిగురించాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం జనగామ జిల్లా మండలం పెంబర్తి, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం, పటేల్ గూడెం, గుండ్ల గూడెం, శివలాల్ తండా గ్రామాల్లో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కొనసాగింది. పాదయాత్ర ముందు డోలు కళాకారులు, పోతురాజుల విన్యాసాలు, గిరిజనుల నృత్య ప్రదర్శనలు చేశారు. మహిళలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. పటేల్ గూడెం గ్రామ సమీపంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో భట్టి మాట్లాడారు. దొరల పాలన సాగిస్తున్న కేసీఆర్ పాలనలో అధికారుల్లో జవాబుదారీతనం లోపించిందని, ఎవరి ఇష్టమొచ్చినట్టు వారు వ్యవహరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం ఎప్పుడో అటకెక్కిందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం అవుతుందని చెప్పి ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు.. శిలా విగ్రహాలుగా మారాయన్నారు. రోజురోజుకు కురుస్తున్న భారీ వర్షాలతో కల్లాల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దవుతుందని, అయినా ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పటేల్ గూడెం గ్రామానికి చెందిన రైతు కొండ రాఘవరెడ్డి వరి ధాన్యం పరిశీలించి తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల బాధలు తీర్చాల్సిన స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతే రాజుగా ఉండేవారని, తెలంగాణ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడ్డాక దళారులను ప్రోత్సహిస్తూ తక్కువ ధరకే విక్రయించేలా చూస్తున్నారని ఆరోపించారు. ఆలేరు నుండి జనగాం వెళ్లే పాత హైవే రోడ్డు గుంతల మయంగా మారిందన్నారు. 10 వేల జనాభా ఉన్న ప్రజలు నిత్యం ఆలేరుకు ప్రయాణం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటూ ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్, నియోజకవర్గ నాయకులు కల్లూరి రామచంద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడుదాం..
సమస్యలు పరిష్కరించుకుందాం..

రజక వృత్తిదారుల సంఘం మహాసభలో పైళ్ళ ఆశయ్య



నవతెలంగాణ-జనగామ

ఐక్యంగా పోరాటాలు నిర్వహించి రజకుల సమస్యలు పరిష్కరించుకుందామని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య పిలుపు నిచ్చారు. జనగామ జిల్లా కేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్‌లో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడిరాజు నరేష్, రాష్ట్ర నాయకులు ఎదునూరి మధర్, సుభద్ర, బాలకృష్ణ అధ్యక్ష వర్గంగా వహించారు. చివరి రోజైన ఆదివారం రజకుల సమస్యలపై 12 తీర్మానాలు ప్రవేశపెట్టగా, రాష్ట్ర మహాసభ ప్రతినిధులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ.. గీత, బీడీ కార్మికులకు ఇచ్చినట్టుగానే 50 ఏండ్లు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రజకులకు రక్షణ చట్టాలు కల్పించి ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. రజక వృత్తిదారులకు రూ.10 లక్షల రుణాలు అందించాలని కోరారు. ఉచితంగా విద్యుత్ అందించి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో, లాండ్రీలు, పోలీసు, రైల్వే, విమానయాన విద్యా రంగ, దోబీ పోస్టులను రజకులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ కులగణన చేపట్టి జస్టిస్ రోహిణి కమీషన్ సిఫారస్సులు అమలు చేయాలన్నారు. పాలకుర్తిలో వీరనారి ఐలమ్మ స్మారక స్మతి వనం కోసం 6 ఎకరాల భూమి కేటాయించాలని, అలాగే ట్యాంక్ బండ్‌పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో మోడ్రన్ దోభీఘాట్లు, కమ్యునిటీ భవనాలకు 2 ఎకరాలు కేటాయించాలన్నారు. రైతులకు ఈనాం భూములకు పట్టాలివ్వాలని, చాకి రేవు స్థలాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం రజకులు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. మహాసభలో సంఘం నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, తాక్రే, ఏదునూరి మదర్, ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, ఈదునూరి గట్టేశం, కొలిపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు వాపసు మార్గదర్శకాల్లో అస్పష్టత

ఇంటర్ బోర్డు నిర్లక్ష్యానికి పరాకాష్ట

- కార్పొరేట్ విద్యా సంస్థలు, అకాడమీల ఫీజు దోపిడీ : ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

విద్యా సంవత్సరం మధ్యలో చదువు మానేసే ఇంటర్ విద్యార్థులకు ఫీజు వాపసు ఇవ్వాలంటూ ఇంటర్‌బోర్డు విడుదల చేసిన మార్గదర్శకాల్లో అస్పష్టత నెలకొందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పేర్కొంది. కార్పొరేట్ కళాశాల్లో చదువుల కోసం విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్న వాటిపై చర్చ లేదనీ, రెసిడెన్షియల్ పద్ధతిలో అపార్టుమెంట్లలో నడిపిస్తున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకుంటామనే ప్రస్తావనే వాటిలో లేదని తెలిపింది. ఈమేరకు ఆదివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎస్ మూర్తి, టి నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ ర్యాంకుల పేరుతో విద్యార్థులను ఒత్తిడికి గురి చేయడం, కోచింగ్ పేరుతో లక్షల రూపాయల వసూలు చేయడంపై మార్గదర్శకాల్లో అసలు పేర్కొనలేదని విమర్శించారు. ఫీజు వాపసు ఇవ్వని కళాశాలలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వివరించలేదని తెలిపారు. పరోక్షంగా వారికే మద్దతు ఇచ్చినట్టుగా ప్రభుత్వ మార్గదర్శకాలున్నాయని పేర్కొంది. వేసవి సెలవుల్లో శ్రీచైతన్య, నారాయణ, ఆకాష్, ప్రిడ్జ్, రెసోనెన్స్, ఆల్ఫోర్స్ తదితర సంస్థలు మొదటి సంవత్సరం తరగతులు నిర్వహిస్తున్నా...ఇంటర్ బోర్డు అధికారుల్లో చలనం లేదని విమర్శించారు. తప్పుడు ర్యాంకులను ఇచ్చి తల్లిదండ్రులను బురిడి కొట్టించే ప్రయత్నం కార్పొరేట్ సంస్థలు చేస్తున్నాయని విమర్శించారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

గ్రామీణ ఉపాధి సమస్యలపై దశలవారీ పోరాటాలు

18న రాష్ట్ర సదస్సు

- మే 22 నుంచి 31 వరకు ఇందిరాపార్క్ వద్ద రిలే దీక్షలు
- పట్టణ ప్రాంతాలకు ఉపాధి పనిని విస్తరించాలి
- గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కమిటీ పిలుపు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు దూరం చేస్తున్నదనీ, ఇలాంటి విధానాలను వెనక్కి తీసుకోవాలని గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. పట్టణ ప్రాంతాలకు ఉపాధిని విస్తరించాలని కోరింది. దశల వారీ ఆందోళన పోరాటాలను నిర్వహించాలని నిర్ణయించింది. అందులో భాగంగా ఈనెల 18న రాష్ట్ర సదస్సు నిర్వహించాలనీ, మే 22 నుంచి 31 వరకు ఇందిరాపార్కు వద్ద రిలేదీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఈమేరకు ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాస) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పి. శంకర్, కార్యదర్శి పులి కల్పన, పీపుల్స్ మానిటర్ రింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పి. శివలింగం, దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. నరసింహ తదితరులు సమావేశమై, పలు నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామీణ ఉపాధి సమస్యలపై చర్చించారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి చట్టాన్ని గొంతు నులిపి చంపాలని చూస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే నిధులను భారీగా తగ్గించారనీ, ఉపాధి జాబ్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, మొబైల్ నెంబర్ లింకు పేరుతో కూలీల సంఖ్యను కుదించేందుకు సీరియస్ ప్రయత్నం చేస్తున్నదని చెప్పారు. ఉదయం ఏడు గంటలకు, సాయంత్రం ఐదు గంటలకు పని ప్రదేశంలో కూలీలు ఫోటోలు దిగి వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేస్తేనే వేతనాలు ఇవ్వాలని సర్కులర్‌ను జారీ చేయడం సరైందికాదని పేర్కొన్నారు. ఇంటర్నెట్ సరిగా పనిచేయకపోయినా, సాఫ్ట్‌వేర్ టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల కూలీల ఫోటోలు అప్లోడ్ కాకపోయినా చేసిన పనికి వేతనాలు వేయకుండా నిలిపి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో ఫోటో దిగిందేందుకు ఎండలో ఎదురు చూస్తూ ఉండడం వల్ల వడదెబ్బ తగిలి అనేకమంది చనిపోయిన ఘటనలున్నాయని పేర్కొన్నారు. చనిపోయిన కూలీల కుటుంబాలను ఆదుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఎక్స్‌గ్రేషియా చెల్లించడం లేదని గుర్తు చేశారు. అనేక కుటుంబాలు పెద్దదిక్కును కోల్పోయి అనాధలుగా మారుతున్నాయని వివరించారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న వేతనాలు చెల్లింపు, పని చూపించే పద్ధతులను పూర్తిగా కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి లాక్కున్నదని విమర్శించారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడమేనని పేర్కొన్నారు. పని ప్రదేశంలో నీడ కోసం టెంటు, త్రాగునీరు, అత్యవసర మందులు వంటివి చట్టప్రకారం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలేదనీ, అయినా ఎక్కడా అవి కనిపించడం లేదని తెలిపారు. పట్టణీకరణ పేరుతో గ్రామాలను పట్టణ ప్రాంతాల్లో కలపడం వల్ల ఇప్పటివరకు కొనసాగిన గ్రామీణ ఉపాధి హామీ పనిని తొలగిస్తున్నారని వివరించారు. దీంతో ఆ ప్రాంతాల్లో పేదలు ఉపాధి కోల్పోతున్నారనీ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.

సవరణ

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నవతెలంగాణ దినపత్రిక మరియు బిజినెస్ స్టాండర్డ్ దినపత్రికల్లో **22-04-2023** తేదీన ప్రచురించిన సూర్యజ్యోతి స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ యొక్క ఫామ్-బి ప్రకటనకు సంబంధించి దిగువ సవరణ చేయబడింది. పేరాగ్రాఫ్‌లో చూపబడినట్లుగా "తప్పుడు మరియు తప్పుదోవ పట్టించే క్లెయిమ్‌లకు జరిమానాలు విధించబడును"కు దిగువన ఇది ఇన్సర్ట్ చేయబడింది. "లిక్విడేషన్ పిరియడ్‌లో ఒకవేళ స్టేక్‌హోల్డర్లు వారి యొక్క క్లెయిమ్‌లను సమర్పించకపోయినట్లయితే, కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ ప్రక్రియ కింద ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 ప్రకారం సెక్షన్ 38కు అనుగుణంగా సమర్పించినట్లుగా భావించాల్సి ఉంటుంది." ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న సవరణను గమనించాల్సిందిగా కోరడమైనది. సదరు ప్రకటనలో ప్రచురించిన మిగతా విషయాల్లో ఎలాంటి మార్పు లేదని గమనించగలరు.

సం/-
లిక్విడేటర్
డాక్టర్ కొండపల్లి వెంకట్ శ్రీనివాస్
IBBI/IPA-001/IP-P00520/2017-18/10945
సూర్యజ్యోతి స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ విషయంలో లిక్విడేటర్

మేడే పాఠం పోరాటం

ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ
సరళీకృత ఆర్థిక విధానాలతో
ప్రభుత్వ రంగం క్షీణించి
శాశ్వత ఉద్యోగాలు లేక
పొరుగు సేవలంటూ
కాంట్రాక్టు ఉద్యోగులంటూ
వాలంటీర్ వ్యవస్థ అంటూ
స్కీం వర్కర్స్ అంటూ
యాజమాన్య దయా దాక్షిణ్యాలతో
ప్రైవేట్ రంగ ఉద్యోగులు
భద్రతా భరోసా లేక
కనీస వేతనాలు లేక
ఆర్థిక స్థిరత్వం లేక
పగలనకా రాత్రనకా
నిర్ణీత పని గంటలు లేక
ప్రమాదకర పరిస్థితులలో
పనిచేయుచు కార్మికులు
శ్రమ దోపిడీకి గురవుతున్న వేళ
ఉపాధి లేని నిరుద్యోగ యువతకు
మేడే నేర్పిన పాఠం
శ్రమదోపిడి నివారణకు
కార్మికుల హక్కుల రక్షణకు
కార్మిక చట్టాల అమలుకు
పోరాటాలు ఉద్యమాలు చేస్తున్న
ప్రజా సంఘాలతో ఐక్యమయ్యే
సమయం వచ్చిందని
రాజ్యాంగం కల్పించిన
సంక్షేమ రాజ్య స్థాపన
సాకారమవ్వాలంటే
జాతిసంపదలో అందరు
భాగస్వాములవ్వాలంటే
సామాజిక న్యాయం జరగాలంటే
బడుగు బలహీన వర్గాలకు
రిజర్వేషన్లు అమలు కావాలంటే
ఉత్పత్తి సాధనాలను
సహజ వనరులను
ప్రభుత్వ రంగ సంస్థలను
పరిరక్షించుకోవడమే మార్గం
దానికి ఐక్య ఉద్యమాలే శరణ్యం
అదే మే డే నేర్పిన పాఠం
(మే డే కార్మికుల దినోత్సవం సందర్భంగా)

- పి. రామనాథం

బాలల చైతన్య గేయాలు.. చిటికెలు

వేల ఏండ్లుగా తెలుగు సాహితీ స్రవంతి అనేక పాయలతో ప్రవహిస్తూనే ఉంది. జానపద సాహిత్యం, పద్య సాహిత్యం, గద్య సాహిత్యం, బాల సాహిత్యం ఈ పాయలలో కొన్ని. ఇతర ప్రక్రియలతో పోల్చినప్పుడు బాల సాహిత్యం రాయడం చాలా తేలిక అనే అపోహ సాహితీవేత్తలలో ఉంది. నిజానికి బాల సాహిత్య సృజన అత్యంత కష్టమైన పని. గత రెండు దశాబ్దాలుగా తాను పనిచేస్తున్న పాఠశాలల్లో పిల్లలలో సృజనకారులను వెలికితీస్తూ నిరంతరం శ్రమిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుడు కన్నెగంటి వెంకటయ్య. పిల్లల నుంచి సృజనాత్మక రచనలు రాబట్టే క్రమంలో వారికి మార్గదర్శిగా ఉంటూ బాలసాహిత్యం రాస్తున్నాడు. పిల్లల కోసం అనేక గేయాలు, కవితలు, కథలు రాశారు. తన సాహిత్యాన్ని ప్రచురించడం కంటే పిల్లల సాహిత్యాన్ని ప్రచురించడంలోనే ఎక్కువ ఆనందాన్ని పొందే కన్నెగంటి ఇప్పుడు తన బాలగేయాలను 'చిటికెలు' పేరుతో వెలువరించారు.

- సాగర్ల సత్తయ్య, 7989117415

బాల సాహిత్యంలో మేలుబంతి లాంటి గ్రంథం చిటికెలు. అలతి అలతి పదాలతో సరళ సుందరంగా పిల్లల మనసు దోచే గేయాలు ఇవి. చెట్టు తల్లి వంటి కథా గేయంతో పాటు పిల్లలకు ఉల్లాసాన్ని కలిగించేవి. విజ్ఞానదాయకమైన గేయాలు ముఖ్యంగా విజయమా, చెట్టు గజల్, జమిలి కన్నులు వంటి గజల్స్ పిల్లలు పాడుకునే స్థాయిలో రాయడం అభినందించదగ్గ విషయం. ఈ గేయాలలో శాస్త్రీయ దృక్పథం ఉంది. పర్యావరణ స్పృహ ఉంది. దేశభక్తి, గురు భక్తి, మాతృ భక్తీ కనిపిస్తాయి. చిన్నపిల్లల్లోనే సామాజిక స్పృహను రగిలించే గొప్ప గేయాలు ఇవి.

"రైతన్నల మేలును కోరు / మిత్రమా! నీ బ్రతుకు తీరు / నీ పాదపు ధూళి తగిలితే / పూలన్నీ పండ్లవుతాయి / పంట చేల నాశించే / పురుగులను అంతం చేసే / విషపూరిత రసాయనాలు / కసిరి కాటు వేశాయా!"

(సీతాకోకచిలుకమ్మా)

సీతాకోకచిలుక గేయం గొంగళి పురుగు నుంచి సీతాకోక చిలుక పరిణతి చెందే వైనం, సీతాకోకచిలుకలు రైతులకు చేసే మేలు, నేడు సీతాకోకలు చిలుకలు అంతరించి పోతున్న దుస్థితికి కారణం మొదలైన అంశాలు అత్యంత సరళంగా పిల్లలు తేలికగా అవగాహన చేసుకునే స్థాయిలో వివరించారు. కాలుష్యం బారి నుంచి మానవాళిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని, పర్యావరణం పట్ల అవగాహనను కలిగించే మరొక గేయం 'అన్నా పుల్లన్నా'.

చెట్టు పరోపకార గుణాన్ని తెలియజేసే మరొక గేయ కథ 'చెట్టుతల్లి'

పొరుగుపక్షి చీదరించె /ఆదరించలేదు మనిషి /చెట్టుతల్లి చేర దీసి /పిల్లకాకులను పెంచె అనాధలైన పక్షి పిల్లలను చేరదీసి ఆదరించే గొప్ప గుణం చెట్టుకు ఉంటుందని తెలుపుతూ పరోక్షంగా చెట్టును కాపాడుకోవాల్సిన అవసరాన్ని చెప్పకనే చెప్పారు. చెట్టు గజల్ కూడా చెట్టు గొప్పదనాన్ని చాటి చెప్పింది. 'చిట్టి గేయాలు' 'ముద్దుల చిన్నారి' ప్రకృతి సౌందర్యాన్ని ఆవిష్కరించాయి.

పాఠశాల స్థాయిలో పిల్లల తరగతి గదిలో కాస్త నిరాసక్తంగా ఉండే అంశం చందస్సు బోధన. దీనిని అధిగమించడానికి చందస్సును అలవోకగా నేర్పించే వృత్త పద్య లక్షణాల గేయం రాశారు. పిల్లల మనసులో ఇవి నాటుకు పోతాయి.



బల్లి మిడతలు మింగినా, గుడ్లగూబ ఉడత కోసం చూసినా, నక్క కుందేలు కోసం చూసినా, పాము కప్ప కోసం వెతికినా, మృగం లేడీ కోసం వెతికినా, గద్ద కోడి పిల్ల కోసం చూసినా అది తన ఆకలి తీర్చుకోవడం కోసం మాత్రమే. అంతేగాని మనిషి సాటి మనిషిని చంపడం అన్యాయం అంటారు ఒక గేయంలో. మనిషిని మనిషి చంపే ఆటవిక న్యాయాన్ని నిరసిస్తూ ఇతర జీవులు కూడా కేవలం ఆకలి కోసం మాత్రమే పొరుగు జీవులను చంపుతాయని సోదాహరణంగా వివరించే గేయం శాంతి సందేశం.

ముత్యాల సరాలు చందస్సులో గురుబోధ గొప్పదనాన్ని చాటే మరొక గేయం విశ్వమంత గురువు. విద్యార్థులను విజయం వైపు అడుగులు వేయించే స్ఫూర్తివంతమైన గేయం 'విజయమా'. మహనీయుల స్మరించుకునే గేయాలు కూడా ఈ సంపుటిలో కనిపిస్తాయి

అంబేద్కర్ అంటే వొక /దళిత జనుడు కాదు/ పీడిత తాడిత నరాన/ ప్రవహించే జవజీవం/ భారత రాజ్యాంగ రూపం /దారి చూపు జ్ఞాన దీపం అంటూ అంబేద్కర్ ఈ జాతికి చేసిన సేవను ఆవిష్కరిస్తుంది.

విద్యార్థులలో దేశభక్తిని ప్రోదిచేసే గేయం 'గమనదేవుళ్ళు'. బానిస బతుకుల విముక్తి కోసం తనువును సమిధగ అర్పించి ఉరికొయ్యలను విరిమాలలుగా చిరునవ్వులతో ధరించిరి.

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవలసిన అవసరాన్ని 'వందేమాతరం.. వందేమాతరం...' తెలిపింది. ఇటువంటి మరొక గేయమే స్వాతంత్ర్యం కోసం జాతీయ గీతం గొప్పదనాన్ని, గాంధీ, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, తిలక్ మొదలైన స్వాతంత్ర సమరయోధులను కీర్తించినది.

గోరుముద్దలతో పాటు పురాణేతిహాసాలను నూరిపోసిన అమ్మకు నమస్కరించే పాట 'అమ్మా వందనం'. అమ్మతో పాటు అమ్మ భాషను గౌరవించాలని తెలుగు ఔన్నత్యాన్ని చాటుతూ కన్నెగంటి రాసిన గేయం తెలుగు భాష. జీవనది గంగానది వంటి తెలుగు భాషలో ఎన్ని పరాయి భాషలు అయినా అలవోకగా ఇమిడిపోతాయని, తెలుగు భాష మాత్రం నిత్యం ప్రవహిస్తూనే ఉంటుందని తెలియజెప్పారు.

"కన్నెగంటి వెంకటయ్య చిటికెవేస్తే చాలు పాటవుతుంది. గేయమవుతుంది. గజల్ అవుతుంది. గాన ప్రవాహమవు తుంది. కొన్ని చిటికెలు వేసి పిల్లలతో రాయించారు. కొన్ని చిటికెలతో శతకం చేయించారు. తాను పనిచేసిన పాఠశాలల పిల్లల్లో ఇంద్రధనస్సులు పూయించారు. ఆయన ఏ పనైనా చిటికెలో చేస్తారు." డాక్టర్ సీతారాం అభిప్రాయపడ్డట్లు నిజంగానే ఇటువంటి సృజనకారులైన ఉపాధ్యాయుల అవసరం నేటి సమాజానికి ఎంతో ఉంది.

పాఠశాలలో జరిగే ఏ కార్యక్రమంలోనైనా పాడుకోవడానికి స్వాగత గీతాన్ని అందించారు. కాళోజీ, జాషువాలపై రాసిన స్మృతి గీతాలు ఆయా కవులపై పిల్లలకు లోతైన అవగాహన కలిగిస్తాయి అనడంలో సందేహం లేదు.

ఆడపిల్లలపైన, స్త్రీలపైన జరుగుతున్న అఘాయిత్యాల పట్ల చైతన్య స్పృహను కలిగించే గేయం 'చెల్లెలా ఊర్మిళ..' ఇందులో స్త్రీల పట్ల జరిగే ఘోరాలకు కారణాలను తమను తాము రక్షించు కోవలసిన అవసరాన్ని చైతన్యాన్ని కవి అందించగలిగాడు. మన సంస్కృతి వైభవాన్ని చాటే బతుకమ్మ పాట, గ్రంథాలయ అవసరాన్ని చెప్పే గేయం ఈ సంపుటిలో కనిపిస్తాయి.

"కన్నెగంటి వెంకటయ్య చిటికెవేస్తే చాలు పాటవుతుంది. గేయమవుతుంది. గజల్ అవుతుంది. గాన ప్రవాహమవు తుంది. కొన్ని చిటికెలు వేసి పిల్లలతో రాయించారు. కొన్ని చిటికెలతో శతకం చేయించారు. తాను పనిచేసిన పాఠశాలల పిల్లల్లో ఇంద్రధనస్సులు పూయించారు. ఆయన ఏ పనైనా చిటికెలో చేస్తారు." డాక్టర్ సీతారాం అభిప్రాయపడ్డట్లు నిజంగానే ఇటువంటి సృజనకారులైన ఉపాధ్యాయుల అవసరం నేటి సమాజానికి ఎంతో ఉంది.

"కన్నెగంటి వెంకటయ్య ఖమ్మం కేంద్రంగా సాగుతున్న బాల వికాస యజ్ఞానికి రెండు దశాబ్దాలుగా ముందు నిలిచి నడుస్తున్న బాలవికాస కార్యకర్త. తన నేతృత్వంలో నిర్వహించిన కార్యశాల్లో వందలాది మంది చిన్నారి కవి గాయకులు అక్షరారంగేట్రం చేశారు". అన్న కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పత్తిపాక మోహన్ మాటలు బాల సాహిత్యం లో కన్నెగంటి కృషిని ప్రస్ఫుటం చేస్తున్నాయి. కన్నెగంటి కేవలం ఖమ్మం బాలవికాస యజ్ఞానికి కార్యకర్త మాత్రమే కాదు, ఉభయ తెలుగు రాష్ట్రాల బాలవికాసానికి మార్గదర్శి కూడా. రెండు దశాబ్దాలకు పూర్వమే ఈ ప్రయత్నం మొదలు పెట్టింది కన్నెగంటి వెంకటయ్య కావడం గమనార్హం.

"విద్యార్థులను సాహిత్య సృజన శీలురుగా మలచడంలో పడే శ్రమ, తపన చూసినప్పుడు ముచ్చటేస్తుంది. ఈర్ష్య కూడా కలుగుతుంది. మొత్తం ఇరవై నాలుగు గేయాలతో వెలువడిన ఈ పుస్తకంలోని గేయా లన్నీ ప్రతి పాఠశాలలో పిల్లలు విధిగా నేర్చుకో దగినవి. వీటి వల్ల జ్ఞానంతో పాటు సమాజం పట్ల అవగాహన ప్రకృతి పట్ల ఆరాధన దేశభక్తిని పిల్లల్లో రగిలించ గలం. విద్యార్థులకు కావలసిన విలువలను అందించడంలో రచయిత కృతకృత్యులయ్యారు.



మేడే గీతం

నింగిలోంచి తొలి సూర్యుడు తొంగి చూసినట్టు
నేల మీది చెట్టు చివర పిట్ట కూసినట్టు
అలల జడికి కలల గీతమాలపించినట్టు
శ్రమల తోట మందారం ఎగసిపూసినట్టు

పల్లవి : ఎర్రెర్రని బావుటా ఎగిరింది నేడు
శ్రామికుల తోడుగా నిలిచిండి చూడు
అనుపల్లవి : రేపు గెలుపు నాదేనని రెపరెపరెప మెరిసింది
మేడే దారులలోనే పీడిత విముక్తి అంది!

పని గంటను తన ఇంటికి నింపుకొనేవాని
తరతరాల దోపిడికి తెరను లేపినోన్ని
చెమట చుక్క దుర్బలమని చెరపట్టిన వాన్ని
నిగ్గదీసి నిలువరించి నినదించిన రోజు

కష్టజీవి కన్నీళ్లను తుడిచి ధైర్యమిచ్చింది
కడు బాధల కారణాలు విడమరచి చెప్పింది
పిడికిళ్ల బిగపడితే తెగిపడును సంకెళ్లని
పోరులోనే శ్రమఫలాలు చేరుననీ తెలిపింది

సంపద రాశులు నింపిన సాధకులే శ్రామికులని
పంపకాల మోసాలూ ఇంకా ఇక సాగవనీ
పీడన, దౌర్జన్యాలూ ఇక సహించబోమనీ
గర్జించిన సమూహాల సంకేతమే నేననీ

మానవతను హతమార్చే మతతత్వం మనకొద్దనీ
మనిషిని మనిషిగ నిలిపే ఆశయాన్ని నింపుకొని
పెట్టుబడికి పుట్టిన అసమానత తరిమేయగ
కట్టుబడిన జన చేతన కదన శంఖారావమయి

- కె.ఆనందాచారి

5న 'హార్ట్ బీట్' ఆవిష్కరణ

ఎం.విప్లవకుమార్ వ్యాస సంకలనం 'హార్ట్ బీట్' పుస్తకావిష్కరణ ఈ నెల 5న సాయంత్రం 6 గం॥లకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నారు. భూపతి వెంకటేశ్వర్లు సభాధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమంలో కంచ ఐలయ్య పుస్తకావిష్కరణ చేయనున్నారు. ముఖ్య అతిధులుగా విమలక్క, అతిధులుగా జాన్ వెస్లీ, మల్లు లక్ష్మి, కంబాలపల్లి కృష్ణ, చలకాని వెంకట్ యాదవ్, కొండూరి వీరయ్య, కలుకూరి రాజు తదితరులు హాజరు కానున్నారు. వివరాలకు 9573715656 నంబరు నందు సంప్రదించవచ్చు.

సాహితీ వార్తలు

బాలచెలిమి పర్యావరణ కథల పోటీలు

బాల చెలిమి ఆధ్వర్యంలో పర్యావరణంపై కథల పోటీలు నిర్వహించనున్నారు. పర్యావరణ పరిరక్షణ అంశంగా పిల్లల నుంచి, పెద్దల నుంచి కథలను ఆహ్వానిస్తున్నారు. ఎంపికైన కథలతో వేర్వేరు సంకలనాలు తీసుకువస్తారు. ఆసక్తి కలిగిన వారు మే 10 లోగా 9793059793 వాట్సాప్‌కు లేదా desk.chelimi@gmail.com మెయిల్ ఐడీ లేదా భూపతి సదన్, 3-6-716, స్ట్రీట్ నెం. 12, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ చిరునామాకు పంపవచ్చు. వివరాలకు 9030626288 నంబరు నందు సంప్రదించవచ్చు.


కవిగా, కథకునిగా, పరిశోధకునిగా, వాగ్గేయకారునిగా, జర్నలిస్టుగా, దళిత, తెలంగాణ ఉద్యమాల నాయకుడిగా ఎన్ని పాత్రల్లోకి ఒదిగినా అతడిది అంబేద్కర్ తాత్విక దృక్పథమే. పసునూరి పల్లె నుంచి పట్టణాల వరకు ఆధునిక సామాజిక అంతరాల సమాజంలో వివక్ష ఎలా రూపాంతరం చెందుతున్నా, అనేక విషయాలను స్వీయ అనుభవ పూర్వకంగా రాసిన యదార్థ బతుకు కథలే ఈ 'కండీషన్స్ అప్లయ్' కథలు.

కాలాన్ని పట్టించే 'కండీషన్స్ కథలు'

- వరకుమార్ గుండెపంగు, 99485 41711



దళిత జీవితాల్లోని ఒక్కో పార్శ్వాన్ని ఒక్కో కథలో క్షుణ్ణంగా రాయడమే కాకుండా, దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను ధిక్కార స్వరంతో నొక్కి చెప్పడం మనకు స్పష్టంగా కన్పిస్తుంది. దేశం అభివృద్ధి పథంలో వెలిగిపోతోంది. డిజిటల్ ఇండియాగా మారిపోతోంది. ప్రపంచ దేశాలకు ధీటుగా ఆర్థిక స్వావలంబన సాధించి ధనిక దేశాల సరసన నిలబడి వున్నదని చెప్పే అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ... తినేందుకు తిండిలేక ఆకలిని తట్టుకోలేక ఆకులుతినే ఒక వ్యక్తి రోదన చుట్టూ జరిగే వాస్తవిక జీవితాన్ని ఈ ప్రపంచం ముందుంచాడు. ఇందులోని 'లీఫ్ మ్యాన్' కథ చదువుతున్నంతసేపు ఈ దేశ ఆకలి నిజస్వరూప తిప్పలెన్నో కళ్ల ముందే కన్పిస్తుంటాయి. ఒక సర్వే సంస్థ 122 దేశాలలో చేపట్టిన సర్వేలో ఆహార సూచిలో నూటయేడవ స్థానంలో నిలిచింది మన దేశం. ఈ దౌర్భాగ్యాన్ని చెప్పుకోలేని పాలకుల దాపరిక పాలన మనది. ఆకలి కోసం రొట్టె ముక్కను దొంగిలించిన మధు అనే కేరళ యువకుడు ఈ దేశంలో ఆకలికి ఈ పాలకులు తెగేసి నరికిన శిల్పంలా కన్పిస్తాడు. ఇదే కోవలో 'లీఫ్ మ్యాన్' కథలో ఆకలి తట్టుకోలేక ఆకులు తినే పేదవాడికి పట్టెడన్నం పెట్టలేని సమాజం మాత్రం అలమటించే వాడిని దేవుణ్ణి చేస్తుంది. ఇది ఈ దేశ వైవిధ్య తనానికి సంకేతం.



కులాంతర ప్రేమ ఈ దేశంలో దళిత యువతీ యువకుల పట్ల పెనుభూత సవాలే. ప్రేమించినందుకే ఎంతో భవిష్యత్తు ఉన్న దళిత బిడ్డలు నడిరోడ్ల పైన నరకబడ్డారు. ఇవి కనిపించినవే. ఇంకా కనిపించని, బయటపడని దారుణాలెన్నో "పులి అడుగు దెబ్బ" కథలో అద్భుతంగా చిత్రించాడు రచయిత. ఎందరో కులపిచ్చి విటులకు పడక సుఖంలో కనిపించని కులం, పెళ్ళి వద్దకు రాగానే కుల కంపు వాసనలు గుప్పుమంటాయి. ఇలాంటి కులోన్మాదుల ప్రేమ పైశాచికంపై తాను కోల్పోయిన ఆత్మ గౌరవాన్ని, తన అస్థిత్వానికి కేంద్రమైన సూర్యుని వంటి తోలు డప్పుపైన పునీతురాలై, ఈ కథలో ఆత్మగౌరవ పులి అడుగు దరువులను కొడుతుంది రాజవ్వ.

ఈ దేశం నలుమూలల్లో పిల్లులను పొడుసుక తినేటోళ్లు, ఎలుకల్నీ, పాములని తినేటోళ్ళు, తాబేలు మొదలు చేపలను తినేటోళ్ళు ఉన్నారు. అలాగే పందులను నుంచి గాడిదల వరకు స్వేచ్ఛగా తినేటోళ్ళు ఉన్నారు. మరి ఎవ్వరి తిండిలో లేని మహత్యం ఈ దేశ దేవుళ్ళంతా కొలువై వున్నదల్లా దళితులు తింటున్న గొడ్డులోనే అంటా. ఇదెక్కడి చిత్రమో ఏమో అనిపిస్తుంది గానీ, ఇదే అతిపెద్ద కుట్ర! వేదకాలంలో యజ్ఞంలో బలిచ్చిన పశువుల సంగతే ఇప్పుడు అప్రస్తుతం, కానీ దేశం నలుమూలల రోజుకోక వార్త అత్యధిక జన సమూహం ఆరగించే బలిష్టమైన ఆహారం పైననే. ఇంగ్లీష్ చదువులు చదువుకుంటున్నా సరే ఆధునీకరణకు అలవాటు పడినా సరే మతం ఉచ్చులో పడినోడు పశువుల ఉచ్చనే పరమతీర్థంలా భావించి ఎదుటోడి తిండిపైన దాడులకు తెగబడినపుడు ఈ దేశంలో ఒక్కో దళితుడు నాన్-వెజిటేరియన్ కథలోని ఏకాంబ్రం అవతారమెత్తుతాడు.

నూట-నలభై కోట్ల జనాభా ఉన్న భారతావనిలో అడుగడుగున వెక్కిరిస్తున్న అతిపెద్ద జాతీయ సమస్య నిరుద్యోగం. ఎన్నో ఉన్నత చదువులు చదువుకున్న యువత ఫ్యాక్టరీలలో కార్మికులుగా అడ్డాలపై రోజువారీ కూలీలుగా దర్శనమిస్తున్న వైనం మనకు కన్పిస్తుంది. అధికారంలోకి రావడానికి ముందు ఎన్నికల్లో గొంతులు చించుకోని లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడతామనే మాటలన్నీ నీటిమూటలే అన్నట్లుగా వ్యవహరించే ఈ దేశ పాలకుల అలసత్వ పరాకాష్టకు "జెజ్జనక...జెన్" అనే కథ. ఒక సవాలుగా నిలబడి నిరుద్యోగ సమస్యకు కారకులైన పాలకుల అధికారాన్ని కూలదోసే ప్రక్రియను రగిలే గుండె గోసను డప్పు దరువుల్లో విన్పిస్తాడు.

ఈ దేశం అంటరానోడని ముద్రవేసి అనేకమైన చిత్రహింసలకు గురిచేసినా సరే, మరొక వందేళ్ల వరకు ఈ దేశంలో ఎటువంటి రాజకీయ, సామాజిక, ఆర్థిక, సమస్యలు తలెత్తినా సరే, ఏకైక పరిష్కారమై కనిపించే మహోన్నత శిఖరం డా.బి.ఆర్.అంబేద్కర్. ఆయనకు ఇదంతా కూడా చదువు వల్ల కల్గిన జ్ఞాన సంపద. నేటి ఆధునిక సమాజంలో కూడా పరిశ్రమలు, భూములు, అధికారాన్ని, సంపదనంతా తమ వద్దే ఉంచుకున్న ఆధిపత్య కులాలకు ధీటుగా ఎదిగి వారిని, ఎదిరించి నిలవా లంటే మనకున్న ఏకైక ఆయుధం చదువు అని తద్వారా వచ్చే జ్ఞానమే సాధనమని ఈ పుస్తకంలోని "తలదన్నినోడు" కథలో సవివరంగా చెప్తాడు పసునూరి.

"మీరు ఏ దిక్కుకు తిరిగినా సరే దారికి అడ్డంగా పెనుభూతంలా నిలబడ్తుంది కుల వ్యవస్థ. ఈ భూతాన్ని చంపి పాతరేయకుండా మీరు రాజకీయ సంస్కరణలుగానీ, ఆర్థిక సంస్కరణలు గానీ సాధించలేరనీ" అంటారు డా.బి.ఆర్.అంబేద్కర్. అమెరికా పోయి అక్కడ ఉన్నత చదువులు చదివి ఉన్నతమైన ఉద్యోగం చేస్తున్నా సరే అక్కడకు అంతకు ముందే చేరినా తిరోగమనవాదులు మన పేరు చివర ఉన్న తోకను కూడ గుచ్చి-గుచ్చి అడగడంలో ఎంతటి సిద్ధహస్తులో "తోకల లోకం" అనే కథలో మనకు సవివరంగా చెప్తాడు. ఈ దేశ పట్టణాల్లో ఎత్తైన కట్టడాలలో ఉన్నతమైన జీవితాన్ని అనుభవిస్తున్న ఆధిపత్య కులాలు తమతో నివసించే శూద్ర, అతి శూద్ర కులాలను తెల్సుకొనుటకు ఆరాటపడే విధానాన్ని అతి స్పష్టంగా తెలియ జేయటంలో రచయిత కులపీడినానికి గురైన జీవితం అనుభవం కన్పిస్తుందీ ఆధునిక దళిత కథల్లో. ఇదే విధంగా అట్టడుగు బడుగు బలహీన వర్గాలు ఎప్పటికీ ఏకతాటిపైకి రాకుండా నిచ్చెనమెట్ల కుల వ్యవస్థను సృష్టించిన మనువాదులు నేటికీ సఫలీకృతులుగానే ఉన్నారంటే కారణాలు దళిత అనైక్యత కూడ కారణమే. దీనికి ఆధిపత్య వర్గాల కుట్రలే ఆధారమని ఋజువు చేస్తూ "ధమ్కీ" కథ. ఇందులో మాల మాదిగల ఐక్యతను దెబ్బ తీయాలని శతవిధాల ప్రయత్నించిన పెత్తందారులు మనకు కన్పిస్తారు.

పట్టణాల్లో ఎత్తైన కట్టడాలలో ఉన్నతమైన జీవితాన్ని అనుభవిస్తున్న ఆధిపత్యకులాలు తమతో నివసించే శూద్ర, అతి శూద్రకులాలను తెల్సుకొనుటకు ఆరాటపడే విధానాన్ని అతిస్పష్టంగా తెలియజేయటంలో రచయిత కులపీడినానికి గురైన జీవితం అనుభవం కన్పిస్తుందీ ఆధునిక దళిత కథల్లో. ఇదే విధంగా అట్టడుగు బడుగు బలహీన వర్గాలు ఎప్పటికీ ఏకతాటిపైకి రాకుండా నిచ్చెనమెట్ల కులవ్యవస్థను సృష్టించిన మనువాదులు నేటికీ సఫలీకృతులు గానే ఉన్నారంటే కారణాలు దళిత అనైక్యత కూడ కారణమే.

ఫైవ్‌జీ టెక్నాలజీ కాలం నడుస్తున్నా సరే, కులం దీనికి పదుల రెట్ల వేగంతో తన రూపాన్ని మార్చుకుని మన చుట్టూరా వైఫై లాగే అంటిపెట్టుకుని ఉంటుందని "వాట్సప్ స్టేటస్" కథ ద్వారా బోధపడ్తుంది.

కులం వేసే ప్రతీ అడుగును నిత్యం గమనిస్తూ కులపీడన విధానాన్ని దాని స్వభావాన్ని తన కలంతో చిత్రీకరిస్తూ కథల రూపంలో మనముందు ఉంచాడు. స్వేచ్ఛ-సమానత్వం-సౌభ్రాతృత్వ సాధించడమే ఇతని రచనల ప్రధాన ఎజెండాగా, "బ్రాహ్మణ భావజాలానికే తప్పా, బ్రాహ్మణులకు వ్యతిరేకిని కాదనీ" ప్రకటించిన అంబేద్కర్ వారసుడిగా తన రచనలతో దేశ నలుమూలలకు (పలు భాషల్లోకి తన కథలు అనువదించబడడం ద్వారా) విస్తరిస్తున్నాడు కథకుడు డా. పసునూరి రవీందర్.

ఆమె..నేను..రాత్రి...

ఒకానొక కన్నీటి వర్షపు రాత్రి..
పూడుకు పోయిన గొంతుతో ఆమె అన్నది

గుండె తడి ఇంకింది కదా..
పెదాలు పెలుసెక్కి నెర్రెలు తీశాయి కదా
పెనవేసుకోవడానికి...పెనగులాడుకోడానికి
చేతులు లేవలెత్తలేను గదా
ఇక.. ఈ స్వరపేటికను మూసి ఈ తిత్తిలోని గాలిని
బయటకు పారద్రోలనా...

ఇన్నాళ్ళూ నా అణువణువూ తాకి
ఆపాద మస్తకం అనుభవాల జరీ కుచ్చిళ్ళు తొడిగి
అక్షర అక్షరానికి నీ అద్వితీయ అంతరంగ
వీణా గానాన్ని సింగారించావు గదా..

పదాలకు పచ్చిక బైళ్ళ పావడా చుట్టి
నీ కలల సుతిమెత్తని ఉలితో శిల్పాన్ని పట్టి
శిలల కాఠిన్యపు ఒంటికి సైతం
అనుభూతుల అత్తరులను అద్దావు కదా..

అనువును అనంతం చేసి
అనంతాన్ని అనువులోకి దిగేసి
పత్రికల ఒంటికి అనుభూతుల్ని నేర్పి
ఉద్యమాల ఉద్యాన వనాల్ని నా కంటి
పఠాలంపై ఆవిష్కరించి
ఖాళీ అయిన ప్రాణవాయువు
భాండాగారాలకెత్తావు కదా

నిద్ర పట్టని నీ రాత్రి కోసం
నేను నీ కన్నుల్లోకి ఒదిగి నీ గుండె
కవాటాలని
ముద్దు పెట్టుకున్నదీ నీ కోసమే
నీ కోసమే... అచ్చంగా నీ కోసమే
వెన్నెల మైదానాల అంచుల మీదుగా
ఇసుక తిన్నెలా పరుచుకొని మన
పాదాలను
కరుచుకునే మంచు పరదాల మీదుగా
మౌన బురుజుల మీదుగా..
కలల నిచ్చెనల మీదుగా
నీ కోసమే... నీ వేలు పట్టుకొని ...
ఊరు నిద్రపోతున్న వేళ
నువు మేలుకొని... నన్ను మేలుకొలిపి
మనిద్దరం కలిసి ఆ నిశబ్ద రాత్రిని గిల్లి
నిద్రపోనివ్వక

నువ్వూ ....
నేను...
రాత్రి....
బాధ పడి.. భయపడి.. ఒకరినొకరు పట్టుకొని
వాగ్దానాలేవి లేని
నమ్మకాల నావ మీద కాసింత నవ్వుకుని ...
కాసింత ఏడ్చుకుని ఒకరినొకరు విలీనం చేసుకొని
ఓ శీర్షికను తగిలించుకొని ఒడ్డున పడే వాళ్ళం

ఎందరని! ఎందరు మనల్ని ఆప్యాయంగా
ఆలింగనం చేసుకునే వాళ్ళు
కొందరైతే వాళ్ళ హృదయాల్లోకి
లాక్కొని బంధించుకునే వాళ్ళు
మరి కొందరు మస్తిష్కాలపై మనల్ని
శిలా ఫలకాల్లా తగిలించుకొనే వాళ్లు
ఎన్నాళ్ళయిందని నువు నన్ను తాకక
ఎన్నాళ్ళయిందని
నువు నా కురులనూ కుచ్చిళ్ళను సరిచేయక

ఏవి ఆ రాత్రులు?
కలల కోలాహలంతో మనం
ఊరేగింపైన కాలి జాడలెక్కడ?
శీతల రాత్రుళ్ళో ఒంటరి నక్షత్రాన్ని వెంటేసుకుని
వేకువ వరకూ పెనవేసుకున్న నమ్మకాలెక్కడ?
నీ కోసం ఏడ్చి..
నీ కోసం చేయి చాపి...
నిన్ను విడువలేక... వీడలేక
వదిలెయ్యనా ... ఈ కాస్త ఊపిరిని
చెప్పు ఒదిలెయ్యనా...
ఆర్తిగా దీనంగా అడుగుతుందామె

ఒక నిశ్శబ్ద దీర్ఘ శ్వాస తర్వాత నేనన్నాను

వద్దు ఇక్కడే ఉండిపో..
ఈ క్షణమే నేను ఓ ఊటల చెలిమెను తోడుతాను
తోడుగా నువ్వుంటావు

ఆమె నన్ను పెనవేసుకొని
నా ఊపిరి ఆమె లోకి ప్రవహిస్తుండగా..మళ్ళీ
ఆమె...
నేను...
రాత్రి ....

- చెమన్, 9440385563

సారూ మా వడ్లు ఎందుకు కొనరు.?

- అక్కినపల్లిలో నిలిచిన ధాన్యం కొనుగోలు
- అధికారులు వస్తున్నారు.. పోతున్నారు..?
- భయపెట్టిస్తున్న వర్షాలు.. ఆందోళన చెందుతున్న రైతులు

06లో..



వెల్మకన్న ఫీడర్ ఛానల్-శేషలేటి వాగు పనులు పూర్తి చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం
- చండూరులో కొనసాగిన సీపీఐ ప్రచార పాదయాత్ర

03లో..



అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

జరభద్రం...

- చోరీల సీజన్ వచ్చింది
- తాళాలు వేసి ఊరికి వెళ్తే కన్నాలు వేసే ప్రమాదం
- పగలు రాత్రి అనే తేడా లేకుండా చోరీలు
- వేసవికాలంలో మరింత అప్రమత్తం అవసరం

4,5లో

08 పేజీలు | సోమవారం 01 మే 2023 | www.navatelangana.com

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

02లో..

ఆయారే మేడే..
ఆయుధమై నేడే..!

- శ్రామికుడా సెల్యూట్
- నేటి నుండి వారం రోజులు మేడే వారోత్సవాలు



నవతెలంగాణ -నల్లగొండ

బడిలో.. గుడిలో.. సాగు భూమిలో.. కొండలు పిండి చేసే క్వారీలో.. ఇటుక బట్టీల్లో.. మైనింగ్ క్వారీలో.. నిప్పుల కొలిమిలో.. కరకు కారా?నాలో.. అంతటా నువ్వే.. అన్నింటా నువ్వే. వెలకట్టలేని త్యాగానికి అర్థం నీవు. శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతీక నీవు. శ్వేదం విలువకు నిలువెత్తు నిదర్శనం నీవు. శ్రమశక్తిని చాటి చెప్పే కార్మికుడా.. జోహార్ ! లక్షలాది సెమట సుక్కలు నేలరాలితే.. కోట్లాది ఆకాశహర్మ్యాలు ఆకర్షణీయంగా రూపుదిద్దుకుని అందరినీ ఆహ్లాదపరుస్తాయి. ఎర్ర.. ఎర్రాటి ఎండలో, నల్ల.. నల్లాటి శ్రామిక సూర్యుని వెన్ను వాహికపై నిగనిగలాడుతూ పారే సెమట సుక్కల ధార.. అతని అన్న వాహికను తడపలేక పోతోంది. శ్రామిక మిగతా 2లో

మూఢ నమ్మకాలు, బెట్టింగ్, మాదక ద్రవ్యాలపై అవగాహన

03లో..

సర్వం.. కల్తీమయం...!

- కొనితెచ్చుకుంటున్న అనారోగ్యం
- నామమాత్రపు చర్యలతో సరి
- ఎక్కడా కన్పించని అధికారుల దాడులు

4,5లో

ఆయారే మేడే.. ఆయుధమై నేడే..!

మొదటి పేజీ తరువాయి..

ఫలాలను పొంది ఇంద్ర భవనాలలో హంస తూలికాతల్పాలపై తేలియాడే పెట్టుబడి రక్కసి..సెమట సుక్కలను నేలపై పడి ఇంకి పొమ్మని శాసిస్తోంది. మొత్తం భూ మండలాన్నే శాసిస్తున్న పెట్టుబడిని కార్మిక రుషిక మండలంలోని సెమట సుక్కలు శపించాయి.

ఆ మహాకవి అన్న మాటలు నిజమే. జిల్లా లో అనేక మంది కార్మికులు స్వేదం చిందిస్తూ పనిచేస్తు వారి శ్రమకు ప్రతిఫలం లభించడం లేదు. వివి ధ రకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఉద్యోగ భద్రత లేక.. సక్రమంగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారి కష్టాలను పట్టించుకోవడం లేదు. సోమవారం కార్మిక దినోత్సవం.. మేడే వేడుకలను ఘనంగా నిర్మించేందుకు కార్మికలోకం ఏర్పాట్లలో నిమగ్నమైంది. అంతరిక్ష ప్రయోగాల్లో ఉపయోగించే క్షిపణి నుంచి చిన్న గుండు సూది వరకు, విమానం మొదలు సైకిల్ వరకు.. ఇలా మానవాళి మనుగడకు అవసరమయ్యే ఏ వస్తువు తయారు చేయాలన్నా శ్రమశక్తి తప్పనిసరి.. అలాంటి కార్మికుల జీవితాల్లో వెలుగు రావడం లేదు. ఏటా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నా వారి జీవితాల్లో మార్పు కనిపించడం లేదు. కార్మిక చట్టాలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. జిల్లా కార్మికుల సమస్యలపై సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూ సీ, ఐఎన్‌టీయూసీ, టీఎన్‌టీయూసీ, బీఎంఎస్ కార్మిక సంఘాలు నిరంతరం పోరాడుతూనే ఉన్నాయి. జిల్లాలో వివిధ రంగాల్లో సుమారు 5లక్షలా 20వేల మంది కార్మికులు వివిధ రంగాల్లో పని చేస్తున్నారు.

మే డే ఆవిర్భావం...

మేడే అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యతకు సంకేతం. కార్మికవర్గ చైతన్యానికి ప్రతి రూపం. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒక్కటైన కాలానికి నిలువెత్తు సాక్ష్యం. ఎనిమిది గంటల పనిదినం, కార్మిక హక్కులకు ప్రాణత్యాగాలకు నినదించిన మహోజ్వల ఘట్టం. కార్మికుల రక్తతర్పణతో చరిత్ర లిఖించబడింది. అదే 'మేడే'. 1886 మే 1న అమెరికా చికాగో నగరంలోని హే-మార్కెట్లో 8 గంటల పని దినం కోరుతూ లక్షలాది మంది కార్మికుల ప్రదర్శన చేస్తుంటే ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శనకారులపై విచక్షణా రహితంగా జరిపిన కాల్పులలో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైంది. ఒక పోలీసును హత్య చేశారనే నిరాధార అభియోగంతో కార్మిక నాయకులను ఉరి తీశారు. ఆ కార్మిక వీరులను ఉరి తీసినా ఆ అగ్నిజ్వాలలు అంతరించలేదు. ఆ పోరాటంలో చికాగో అమరులు గర్జించిన 'ప్రపంచ కార్మికులారా! ఏకంకండి' అనే నినాదం విశ్వవ్యాప్తంగా మారుమ్రోగి శ్రామిక చైతన్యాన్ని విజయమానికి చిహ్నంగా 8 గంటల పని దినం చట్టబద్ధం చేయబడింది. రగుల్కొల్పింది. ఈ శ్రామికవర్గ అదే అంతర్జాతీయ కార్మిక దినోత్సవానికి అంకురార్పణ అయ్యింది. 1890 మే 1వ తేదీన అమెరికా కార్మిక సంస్థ (ఎ.ఎఫ్.ఎల్) ప్రతి ఏటా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని జరపాలని పిలుపునిచ్చింది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా మద్రాసు కేంద్రంగా 1923 మే 1న కమ్యూనిస్టు నాయకుడు సింగారవేలు నాయకత్వంలో లేబర్ కిసాన్ పార్టీ ఆఫ్ హిందూస్థాన్ మే డేని నిర్వ హించింది. 1920లో కార్మిక సంఘం ఏర్పాటుతో అనాటి నుండి "మేడే" అప్రతిహతంగా కొనసాగుతున్నది.

కార్మికుల డిమాండ్లు....

ట్రేడ్ యూనియన్ల రిజిస్ట్రేషన్ చట్టం అమలు చేయాలి. కనీస వేతనాల చట్టం అమలు చేయాలి. నూతన శ్రామిక ఆర్థిక విధానాలను వెనక్కి తీసుకోవాలి. 8 గంటల పని వేళలు అమలు చేయాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, వారాంతపు సెలవులు ప్రకటించాలి. పరిశ్రమల్లో కనీస వసతి సౌకర్యాలు కల్పించాలి.

నేటి నుండి వారం రోజులపాటు మేడే వారోత్సవాలు

నూతనంగా ఏర్పడిన పశ్చిమగోదావరి జిల్లా మేడే సంబరాలకు సిద్ధమైంది. జిల్లా కేంద్రమైన భీమవరంతోపాటు మిగిలిన అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో మేడే జెండాలు రెపరెపలాడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 5 లక్షల మంది కార్మికులకు మేడే ర్యాలీలో కదం తొక్కనున్నారు. 600 ప్రాంతాల్లో మేడే జెండాను ఆవిష్కరించనున్నారు. ఇదిలాఉంటే సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా, జాతర తలపించే విధంగా వారంరోజుల పాటు మేడే వారోత్సవాలు నిర్వహించేందుకు సిఐటియు జిల్లా కమిటీ నిర్ణయం తీసుకుంది.

కార్మిక చట్టాలు అమలు కోసం మేడే స్ఫూర్తితో కార్మికులను



కదిలించి చైతన్య పర్చడమే జిల్లా కమిటీ లక్ష్యంగా తీసుకుంది. కార్మికుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న పనిదినాలు, హక్కులను పరిరక్షించుకోవడమే ఎజెండాగా పెట్టుకుని.. కార్మిక చట్టాల్లో మార్పులు చేయడంతోపాటు, కార్మిక హక్కులు కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని మేడే దినోత్సవం దిశా నిర్దేశం చేయనుంది. దీనిలో భాగంగానే జిల్లాల్లో మేడే ఉత్సవాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా కమిటీ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసింది. పోస్టర్లు, కరపత్రాల ద్వారా కిందిస్థాయిలో ఇప్పటికే విస్తృత ప్రచారం చేయడం జరిగింది. గడిచిన రెండేళ్ల కాలంలో కరోనా వల్ల వ్యక్తులుగా మేడే దినోత్సవాన్ని నిర్వహించినప్పటికీ ఈ ఏడాది మాత్రమూ కార్మిక సందోహం మధ్య మేడే సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. వినూత్న రీతిలో మేడే వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జరిగే మేడే దినోత్సవానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా వ్యాప్తంగా 600 చోట్ల పని ప్రదేశాల్లో మేడే జెండాను ఆవిష్కరించనున్నారు. అలాగే భారీ ర్యాలీలు, సభలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ జరిగాయి. ముఖ్య పట్టణాలు, మండల కేంద్రాలు, వివిధ పరిశ్రమల వద్ద ఎర్ర జెండాల తోరణాలు రెపరెపలాడుతున్నాయి. కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకునేందుకు కార్మికులు, కార్మిక నేతలు ఉత్సాహంతో ఉన్నారు. వారంరోజుల పాటు మేడే వారోత్సవాలు నిర్వహించే విధంగా సిఐటియు జిల్లా కమిటీ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి అన్నిఏర్పాట్లూ ఇప్పటికే పూర్తి చేశారు. మే 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకూ జిల్లాలోని ప్రతిరోజూ ప్రతి మండల కేంద్రంలో సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా, జాతర లను తలపించే విధంగా ఈ వారోత్సవాలు జరగనున్నాయి. దీంట్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు. మజ్జిగ చలివేంద్రాలతో పాటు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రతిరోజూ సాయంత్రం పూట అందరూ ఉండే చోట, నివాస ప్రాంతాల్లో సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్కీం వర్కర్లు, కార్మికులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కార్మిక కుటుంబాలతో కలిసి మేడే వేడుకలు జరుపుకునే విధంగా సిఐటియు జిల్లా కమిటీ నిర్ణయించింది. కార్మిక, కార్మిక సంఘాల నేతలు ఎక్కడా తగ్గకుండా మేడే వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ భాస్కర్ టాకీస్, నెహ్రూ గంజ్ , బస్టాండ్, దేవరకొండ రోడ్డు, ప్రధాన రహదారి కూడళ్లలో ఎర్ర తోరణాలు, జెండాలతో ముస్తాబు చేశారు. జిల్లా కేంద్రంతోపాటు వివిధ పరిశ్రమలు, పని ప్రదేశ ప్రాంతాల్లో 300 చోట్ల మేడే జెండా ఆవిష్కరణ జరగనుంది. 12 రంగాలకు చెందిన వివిధ కార్మికులు సుమారు ఐదు లక్షల మంది మేడే వేడుకల్లో భాగస్వాములు కానున్నారు. జిల్లా కేంద్రంలో స్థానిక సిఐటియు కార్యాలయం నుండి 2 వేల మందితో ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో కార్మిక, కార్మిక నేతలు పాల్గొని కదం తొక్కనున్నారు. ఈ ర్యాలీ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనం నుండి ప్రారంభమై బస్టాండ్, బోయవాడ, శివాజీ నగర్, హైదరాబాద్ రోడ్, పెద్దగడియారం, ప్రకాశం బజార్, మిర్యాలగూడ రోడ్, కలెక్టర్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగనుంది.

రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని వినతి

నవతెలంగాణ - భువనగిరి



ట్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చాలని బీజేపీరాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణ రెడ్డి ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులతో కలిసి ఆదివారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు . ఆ రోడ్డును గతంలో ప్రతిపాదించిన విధంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది మల్లేష్,అవుశెట్టి పాండు యాదవ్, బొజ్జ శివ, రమేష్,బిక్షపతి, అనిల్ భద్రయ్య ,రమేష్, ఐలయ్య, మధుసూదన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,మల్లారెడ్డి, వైకుంఠం, నరసింహ, అర్జున్ రెడ్డి, సంజీవరెడ్డి, వెంకటేష్, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

దళిత బంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా బహిరంగపర్చాలి

నవతెలంగాణ - భువనగిరి

దళిత బంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా బహిరంగపరచాలని, అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణకేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. .ఎమ్మెల్యే చిట్టా బయటపెట్టేంత వరకు పోరాటం ఆగదన్నారు. ఈ నెల 2 నుండి 9 వరకు అన్ని నియోజకవర్గాల్లో నిరాహారదీక్షలు చేపడతామని, 10 న వేలాది మందితో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక చైర్మెన్ భట్టు రామచంద్రయ్య , ఎమ్మెస్పి జిల్లా కో ఆర్డినేటర్ నల్ల చంద్ర స్వామి మాదిగ, దుబ్బ రామ కృష్ణ ,ఎమ్మెస్పి జాతీయ నాయకులు ఆలేరు నియోజక వర్గ కో ఆర్డినేటర్ మంద శంకర్, ఇటుకల దేవేందర్, సందేల శ్రీనివాస్ దుబ్బ దానయ్య పాల్గొన్నారు.





బియ్యం పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల మరణించిన దాసరి బాలయ్య కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య ఆదివారం పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ ,గ్రామ శాఖ అధ్యక్షులు చిరబోయిన మల్కయ్య ,నాయకులు కందుల సాయి మల్లయ్య, నరసింహ చారి, నర్సింలు, రామ నర్సయ్య, చిరంజీవి ,యేసయ్య ,నాగభూషణం పాల్గొన్నారు.

కొలనుపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బల్లెపు కర్ణాకర్ కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదివారం పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, పార్టీ సీనియర్ నాయకులు సొంటెం మహేష్ ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

నవతెలంగాణ - భువనగిరి



వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయములో వాసవిమాత విగ్రహానికి పంచామృతభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు తాటిపల్లి రవీందర్ కార్యదర్శి సుగ్గుల చంద్రశేఖర్ ,కోశాధికారి మితింటి భాస్కర్, జోన్ చైర్మెన్ మంచాల ప్రభాకర్ సభ్యులు పోకల సోమన్న,పద్మాల ప్రభాకర్ ,సోమ బనారస్ పాలొన్నారు.

కొలనుపాకలో మాన్‌కి బాత్ కార్యక్రమం

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో ప్రధానమంత్రి 100వ ఎపిసోడ్ మాన్ కి బాత్ కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భోగ శ్రీనివాస్ ,మద్ది శ్రీకాంత్ రెడ్డి, తక్కెల నర్సింగరావు ,కుమ్మరిండ్ల నరేందర్, మాసాపేట రాజు ,జిల్లా మహిళ మోర్చా కార్యదర్శి లక్ష్మి ,మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, నాయకులు శంకర్ ,కరుణాకర్ ,లక్ష్మణ్ ,సిద్దు ,శేఖర్ ,యాదగిరి, సురేష్ ,రాజు ,సాయి తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామంలో ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మర్రిగూడ ఆధ్వర్యంలో నూతన వరి కొనుగోలు కేంద్రాన్ని మండల రైతు బంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, యరగండ్లపల్లి సర్పంచ్ మాడెం శాంతమ్మ వెంకటయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్,ఎఫ్. ఎస్. సి. ఎస్ చైర్మన్ బాలం నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ పందుల యాదయ్యగౌడ్, మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ హయాంలో కార్మికులకు రక్షణ లేదు...

• సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

మోడీ పాలనలో గత 9 ఏళ్ళుగా స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్లను తెచ్చారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించేందుకు, పని భారం పెంచేందుకు శ్రీకారం చుట్టారు. యూనియన్లు పెట్టుకునే హక్కును నిరాకరిస్తున్నారు. కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలివ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను, న్యాయస్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారు. కార్మిక సంక్షేమం, సాంఘిక భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ లేకుండా పోతున్నాయి. మేడే వారోత్సవాల సందర్భంగా నవతెలంగాణతో సీఐటీయూ ఉపాధ్యక్షులుతుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రతి ఏటా లక్షల కోట్ల రాయితీలు కట్టబెడుతూ, ప్రజలపై భారాలు వేస్తున్నది. దేశం అంటే అబా ఆదానీల సొత్తుగా మార్చుతున్నది. గ్యాస్, పెట్రోల్, డీజిల్తో సహా అన్ని రకాల వస్తువుల ధరలు అడ్డగోలుగా పెంచింది. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు, రూ.15 లక్షలు పేదల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని, ధరలు తగ్గిస్తామని తదితర హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేసింది. తినే తిండిపైనా, కట్టే బట్టపైనా, ప్రతి వస్తువుపైన జిఎస్టీ విధించింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచింది. బడ్జెట్లో కోతలు పెట్టింది. కేంద్ర స్కీంలకు నిధులను తగ్గించింది. అత్యంత ప్రమాదకరమైన విద్యుత్ చట్టాన్ని అమలు చేయాలని, మోడీ ప్రభుత్వం రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తున్నది.జిల్లాలో ఎక్కడా కార్మికులకు 8 గంటల పనిదినాలు అమలు కావడం లేదు. కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టం, కాంట్రాక్ట్ లేబర్ లాంటి చట్టాలు అమలు కావడం లేదు. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలేదు. జిల్లాలో ఏ రంగంలోనూ సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు.రాజ్యాంగం కల్పించిన



కార్మిక హక్కుల ను కేంద్ర ప్రభుత్వం కాల రాస్తుంది. కార్మిక ప్రయో జనాలను కేంద్రం హరి స్తోంది. సవరణల పేరు తో కార్మికుల హక్కులను దెబ్బతీస్తున్నారు. పేదల ను కొట్టి ధనికులకు ప్రయోజనం కలిగించే విధంగా కేంద్రం విధానాలు ఉన్నాయి.ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో దేశ ప్రజలకు అచ్చేదిన్ వస్తాయని చెప్పిన మోదీ మాటలు నీటి మూటలుగానే మారి పోయాయి. కార్మిక చట్టాల సవరణలు చేసేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకుంటాం. ఎన్నో పోరాటాలు చేసి సాధించు కున్న చట్టాలను సవరించి కార్పొరేట్ వ్యవస్థలకు లాభం చేసేందుకు ప్రయ త్నించడం బాధాకరం. కేంద్రం కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తుంది.





వెల్మకన్న ఫీడర్ ఛానల్-శేషలేటి వాగు పనులు పూర్తి చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-చండూర్

చిన్న నీటి వనరులైన వెల్మకన్నె ఫీడర్ ఛానల్ శేషి లేటి వాగు పనులను పూర్తి చేసి మునుగోడు, చండూరు, గట్టుప్పల మండలాల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర 11వ రోజు చండూరు మండలం ధోనిపాముల, బంగారుగడ్డ, ఇడికూడ, పుల్లెంల,నేర్మట, కొండాపురం గ్రామాలకు చేరుకుంది. ఈ సందర్భంగా పాదయాత్ర రథసారథి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న నీటి వనరులపై చవితి తల్లి ప్రేమ చూపుతుందని దాని మూలంగా అధిక వర్షాల వల్ల వచ్చిన వరద నీరు వృథాగా వాగుల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, కే. శ్రీనివాస్ బచ్చనగోని గాలయ్య, జి.రామచంద్రన్,టి వెంకటేశ్వర్లు, బొలుగురి నరసింహ, నలపరాజు రామలింగయ్య, గిరిరమ, నలపరాజు సతీష్, పల్లె యాదయ్య,బొడ్డు వెంకటేశ్వర్లు,గంట రమేష్, ఊశయ్య,మాధగోని విజయలక్ష్మి, బరిగల వెంకటేష్,బోయపల్లి బిక్షమయ్య,జంగయ్య,పల్లె శంకరయ్య,మాధగోని అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు ఘన స్వాగతం....

బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు ఆదివారం చండూరు మండలం బంగారిగడ్డ ఇడి కూడా పుల్లెంల గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు. బంగారు గడ్డలో యువజన సమైక్య కార్యకర్తలు ఉత్సాహంగా భారీ ప్రదర్శన నిర్వహించగా బీఆర్ఎస్ మండల నాయకులు మాదగొని వెంకటేష్ పెద్ద గోనె వెంకన్న బీసీ సంఘం నాయకులు జక్కలి రవీందర్ స్థానిక సర్పంచ్ పల్లె వెంకటేశం స్వాగతం పలికి పాదయాత్రకు సంఘీభావం చెప్పారు. ఇడి కూడాలో సర్పంచ్ నల్ల లింగయ్య యాదవ్ స్వాగతం పలికారు పుల్లెంలలో యాదవ సంఘం నాయకులు ముక్కామల వెంకన్న ముక్కామల రాజు పాక నాగరాజు పాక మల్లయ్య పాదయాత్ర రథసారధి నెల్లి కంటి సత్యానికి శాలువాలతో సత్కరించారు.

ఎమ్మెల్సీగా సాల్మన్ రాజ్‌కు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-నల్లగొండ

క్రిస్టియన్ ఎమ్మెల్సీగా గోనె సల్మాన్ రాజుకు అవకాశం కల్పించాలని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ నిర్ణయించిందని పాస్టర్ ప్రదీప్ సామెల్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేకల భద్రాద్రి తెలిపారు. ఆదివారం పట్టణంలోని గడియారం చౌరస్తాలో గల సేంటినరీ బాప్టిస్ట్ చర్చి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ క్రిస్టియన్ ఎమ్మెల్సీగా గోనె సాల్మన్ రాజుకు అవకాశం కల్పించాలని కోరారు. విలేకరుల సమావేశంలో పాస్టర్ కె ఎం. మోజస్, సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్పీ. జయ ప్రకాష్,ఉపాధ్యక్షులు జెపి ప్రభు చరణ్, కార్యదర్శి దుబ్బ ఎలీషా, బిఆర్. మ్యాథ్యూస్,కోశాధికారి పిజె జేమ్స్, డీజే. అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

మూడ నమ్మకాలు, బెట్టింగ్, మాదక ద్రవ్యాలపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండలంలోని నాయకునితండాలో ఎస్ఐ పెద్దపంగ బాబు ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఆన్ లైన్ బెట్టింగ్, బాల్య వివహాలు, మూఢనమ్మకాలు, సోషల్ మీడియా ఉపయోగాలు, వివిధ చట్టాలు, మాదక ద్రవ్యలు, యువత పై వాటి ప్రభావాల గురించి శనివారం రాత్రి అహగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి హాలియా సీఐ బానోత్ గాంధీ నాయక్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. మూడ నమ్మకాలు, బెట్టింగ్, మాదక ద్రవ్యాల వలన పొంచిన ప్రమాదాల గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ బానోత్ గాంధీ నాయక్‌కి, స్థానిక ఎస్సై పెద్దపంగ బాబుకి యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేరావత్ కొండ, బిచ్యాలు, మునినాయక్, శ్రీను, హతిరాం, బిచ్యా, దేవుజా, రతన్, శంకర్, కిచ్య మధు, స్వామి, నాగు, రతన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ భరోసా సభను విజయవంత చేయండి

నవతెలంగాణ-చందంపేట

తెలంగాణ భరోసా సభను విజయంతం చేయాలని దేవరకొండ నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ ఇన్‌చార్జి ఎర్ర కృష్ణ జాంబవ్ పిలుపునిచ్చారు. నేరడిగోమ్ము మండలం కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ సభకు సంబంధించి వాల్ పోస్టర్‌ను మండల అధ్యక్షులు రావులపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 7న సరూర్ నగర్ గ్రాండ్‌లో జరుగుతున్నా బహిరంగ సభకు తెలంగాణలో ఉన్న సంబండ వర్గాల ప్రజలకు భరోసానివ్వడానికి బీఎస్పీ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టే శ్రీరాములు, అంజి, అనిల్, ఆంజనేయులు, ఆంజనేయులు, రామకృష్ణ, అనిల్, సుశాంత్న, మధు, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధులో అవినీతి ఎమ్మెల్యేల చిట్టా బయటపెట్టాలి

నవతెలంగాణ-పెద్దవూర



దళితబంధులో అవినీతి ఎమ్మెల్యేల చిట్టా సిఎం కేసీఆర్ బయట పెట్టాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఆడెపు నాగార్జున మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల ముందు మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో వివిధ దినపత్రికల్లో వచ్చిన పేపరు ప్రతులను ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు పై అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను కేసీఆర్ బయట పెట్టాలని, దళిత బంద్ పై అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ వ్యాప్తంగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఈ నెల 2 నుంచి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ జిల్లా మండల కేంద్రాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షులు మల్లెపల్లి నరేందర్ మాదిగ, బీసీ నాయకులు రమణ చారి, ఈగల ఈదయ్య, జూపల్లి కోటేష్ చెరుకుపల్లి రాజు, నవీన్, పవన్, చింటూ, రాజు తదితరులు పాల్గొన్నారు.

హద్దు మీరి మాట్లాడితే సహించేది లేదు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ప్రజల ఆదరణ పొందిన మచ్చలేనటువంటి దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌నాయక్ పై ఊరు పేరు లేనటువంటి వ్యక్తి కోఆప్షన్ సభ్యులు సిరాజ్ ఖాన్ హద్దు మీరి మాట్లాడితే సహించేది లేదని కొండమల్లేపల్లి మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దసురు నాయక్ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలో బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేపైన తప్పుడు మాటలు మాట్లాడడం మానుకోవాలని, లేదంటే వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జానీ గానీ తండా సర్పంచ్ రమేష్ నాయక్, ఉప సర్పంచ్ తులసి రామ్ నాయక్, గోవింద నాయక్, హరికృష్ణ, మాతృనాయక్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

జరభద్రం...

- చోరీల సీజన్ వచ్చింది
- తాళాలు వేసి ఊరికి వెళ్తే కన్నాలు వేసే ప్రమాదం
- పగలు రాత్రి అనే తేడా లేకుండా చోరీలు
- వేసవికాలంలో మరింత అప్రమత్తం అవసరం
- లాక్ డు హౌస్ మానిటింగ్ సిస్టం యాప్‌తో చోరీలకు అడ్డుకట్ట



నవతెలంగాణ-మాడుగులపల్లి

వేసవికాలం వచ్చింది ఇళ్లకు తాళాలు వేసి ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. అదే అదునుగా దొంగలు చోరీలకు పాల్పడుతూ తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ పోలీసులకు సవాలు విసురుతున్నారు. ఒకవైపు పోలీసులు నిఘా పెంచి దొంగలను పట్టుకున్నా చోరీలు మాత్రం అగడం లేదు. తాళం వేసిన ఉన్న ఇండ్లు వారికి కంటపడితే చాలు దొంగలు వదలడం లేదు. వేసవిలో ప్రజలు ఆరుబయట, డాబాలపై నిద్రించడం దొంగతనాలకు అవకాశంగా మారింది. వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని తాళాలు వేసి ఊర్లకు వెళ్తున్నారు. దీంతో దొంగతనాలు మరింతగా పెరిగే అవకాశం ఉంది. మండల కేంద్రంతో పాటు గ్రామాలలో దొంగతనాలు అరికట్టేందుకు రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని ప్రజలు పోలీసులను కోరుతున్నారు. అనుమానాస్పద వ్యక్తులను, వారి కదలికలపై ప్రత్యేక దృష్టి సాధించాలని కోరుతున్నారు.

జరభద్రం..

మండలంలో ఇటీవల కాలంలో జరిగిన చోరీలు పోలీసులకు సవాల్ విసిరుతున్నాయి. వేసవికాలం ఇండ్లకు తాళాలు వేసి ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. అదే అదునుగా చోరీలకు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. రోజుల తరబడి తాళం వేసిన ఇండ్లు ఊరికి వెళ్ళిన సమాచారం స్థానికంగా ఉండే పాత నేరస్థులతో తీసుకొని రెక్కీ నిర్వహించి దొంగతనాలకు పాల్పడుతున్నారు.

ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు పూర్తి అవడంతో పాటు మే ఒకటి నుంచి పాఠశాలలకు సెలవులు ఇవ్వనున్నారు. తమ పక్కన ఉన్నవారితో ఇరుగుపొరుగువారు తమ సొంతంగా విహారయాత్రలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సమయంలో



దొంగలు మీ ఇండ్లను లూటీ చేసే ప్రమాదం ఉంది. కాస్త నిర్లక్ష్యం చేసినా ఏండ్ల తరబడి దాచుకున్న సొత్తు దొంగలకు అప్పగించినట్లే. ఇతర కాలాలతో పోలిస్తే జిల్లాలో వేసవిలో దొంగతనాలు 30శాతం అధికంగా నమోదవుతున్నట్లు పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు.

తాళం వేసిన ఇండ్లే లక్ష్యం


అంతరాష్ట్ర దొంగలు ఇతర జిల్లాలకు చెందిన చోరీ గాల్లు ఈ సమయాన్ని ఎంచుకుంటున్నారు. మండలంకు వచ్చి అనువైన ప్రాంతాన్ని, ఎక్కువగా శివారు ప్రాంతంలో కాలనీలను లక్ష్యంగా చేసుకొని ఉదయం రెక్కీ నిర్వహించి, రాత్రి దోపిడీలకు పాల్పడుతున్నారు. ఒకేసారి రెండు మూడు ఇండ్లు దోచుకుని కావాల్సిన సొత్తు దొంగలించాక సొంత ఊర్లకు పారిపోతున్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

సత్యనారాయణ (మిర్యాలగూడ రూలర్ సీఐ),

మాడుగులపల్లి ఎస్సై క్రైగురి నరేష్

ఊరికి వెళ్లవలసి వస్తే విలువైన బంగారం, వెండి, డబ్బు తమ దగ్గరలో ఉన్న బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలి లేదా తమ వెంట తీసుకువెళ్లాలి. ఊరికి వెళ్లే ముందు దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలి. కాలనీలలో అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే వెంటనే100 కు ఫోన్ చేయండి. ఇంటికి సెక్యూరిటీ అలారం మిషన్ సెన్సార్ సెంట్రల్ లాక్ సిస్టం అమర్చుకోవాలి. వాహనాలను ఇంటి ఆవరణలో నిలిపి ఉంచుకోవాలి. ఇంటి ఆవరణలో సీసీ కెమెరాల్లో ఆన్లైన్ ద్వారా పర్యవేక్షించాలి. ఇంటి ముందు దినపత్రిక, పాల ప్యాకెట్లు, చెత్త



జమకానీయకుండా చూసుకోవాలి. ప్రధాన ద్వారానికి తాళం వేసినా కనిపించకుండా పరదాలు వేయాలి.

ఊరికి వెళ్తున్న విషయం సామాజిక మాధ్యమాల్లో పంచుకోకూడదు

టీడీపీ మండల కార్యదర్శి-కట్టా అనంతరెడ్డి



మామూలు రోజులతో పోలిస్తే వేసవి రాత్రి పూట పెట్రోలింగ్ పెంచాలి, ప్రత్యేక నేర బృందాలు ప్రాంత నేరస్తులను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలి, జైలు నుండి విడుదలైన పాత నేరస్థులు కదలికలపై నిగా ఉంచాలి. ఇతర రాష్ట్రాల నుంచి మండలంకు వచ్చి హోటల్లలో దిగే వ్యక్తులని, ముఠాలను గమనించాలి.



శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పొలగోని మహేందర్‌గౌడ్ వివాహానికి, చింతపల్లి మండల కిష్టరాయినపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి లావణ్య దంపతులు నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో కార్యక్రమంలో ఆదివారం దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నూకల భూషణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికచింతనతోనే మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-నకిరేకల్

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిర పదహారవ వార్షికోత్సవ, శ్రీ సరస్వతి దేవి అష్టమ వార్షికోత్సవం సందర్భంగా రుద్రాభిషేకం, నవగ్రహ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని మూసి రోడ్ లోని శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి సప్తమ వార్షికోత్సవం, కళ్యాణం సంద ర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతన దర్వాజా ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరై నూతనంగా నిర్మిత మైతున్న ఆలయాన్ని పరిశీలించారు.



ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి

ఆధ్యాత్మిక చింతనాలపరచుకోవాలని సింగిల్ విండో డైరెక్టర్ అండేకర్ అశోక్, సర్పంచ్ రాటకుండా రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన దినోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించార. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు అండేకార్ వేంకటేష్, కుర్మేడు గ్రామ సర్పంచ్ రాచకొండ నరేంద్ర ప్రసాద్, బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు చాంద్ పాషా, కుర్మేడు మాజీ సర్పంచ్ నాదిరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



సర్వం.. కల్తీమయం...!

- కొనితెచ్చుకుంటున్న అనారోగ్యం
- నామమాత్రపు చర్యలతో సరి
- ఎక్కడా కన్పించని అధికారుల దాడులు

నవతెలంగాణ-పెద్దవూర

అధికారుల నిర్లక్ష్యం, ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు కల్తీ వస్తువుల విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అన్నిరకాల నిత్యావసర సరుకుల్లో జోరుగా కల్తీ జరుగుతోంది. ముఖ్యంగా పిండి పదార్థాలు, నూనెలు, కారంపొడి, పసుపులో ఎక్కువ కల్తీ జరుగుతున్నట్టు తెలుస్తోంది. మహారాష్ట్ర నుంచి నాణ్యతలేని సరుకులను తక్కువ ధరకు తెచ్చి మనవద్ద అధిక ధరలకు విక్రయిస్తూ వినియోగదారులను నిలువునా ముంచుతున్నారనే విమర్శలున్నాయి.

ఎంత సంపాదించినా ఖర్చు విషయంలో ఆహార పదార్థాలకే మనం అధిక ప్రాధాన్యత ఇస్తాం. తిండి విషయంలో రాజీపడితే బతుకుబండి సాగదు గనుక నాణ్యమైన పండ్లు, కూరలు, పప్పులు, నూనెలు, బియ్యం, ఇతర పదార్థాలు కొనాలని అందరూ భావిస్తారు. ఈ భావనే కల్తీ వ్యాపారులకు బలంగా మారుతోంది. అధిక లాభాలకు ఆశపడి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే రసాయనాలు, నాసిరకం వస్తువులు కలిపి కొందరు వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. సాధారణ ప్రజలే కాదు, చదువుకున్నవారు సైతం ఆహార పదార్థాల్లో కల్తీ జరిగిన విషయాన్ని గుర్తించలేకపోతున్నారు. ఒకప్పుడు మామిడి పండ్లను మగ్గించేందుకు మాత్రమే కార్బయిడ్ వంటి విషపూరిత రసాయనాలు వినియోగించేవారు. ఇప్పుడు అన్నిరకాల పండ్లను రసాయనాలతో కృత్రిమంగా మగ్గించి విక్రయిస్తున్నారు. దీంతో ఏ పండ్లను కొనాలన్నా జనం భయపడే పరిస్థితి నెలకొంది. దీర్ఘకాలికంగా కల్తీ ఆహార పదా ర్థాలను తినడం, పానీయాలను సేవించడం వల్ల ఆరోగ్యం దెబ్బతినడం ఖాయం. కల్తీ ఆహార పదార్థాలు, పండ్లను తినడం వల్ల క్యాన్సర్లు, ఉదరకోశ వ్యాధులు వచ్చే ప్రమాదముంది. మహిళల్లో గర్భస్రావాలు, పిల్లల్లో ఎదుగుదల లోపించడం, వ ద్ధుల్లో నిద్రలేమి, అలసట వంటి అనారోగ్యాలు అనివార్యమవుతాయి.జీవన ప్రమా ణాలపై కల్తీ ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు.జంతు కళేబరాలతో వంట నూనెలు,యూరియా వంటి రసాయనాలతో పాలు, హానికారక పదార్థాలతో నెయ్యి, కృత్రిమంగా మగ్గబెట్టిన పండ్లు.. ఇలా కల్తీ సర్వాంతర్యామి అయిపోయింది. గతేడాది నల్గొండ జిల్లాలో జంతు కళేబరాలతో నూనెలు తయారు చేస్తున్న ముఠా గుట్టురట్టు చేశారు పోలీసులు.ఈ ఒక్కటే కాదు...అనేక రకాల వస్తువులు కల్తీ అవుతున్నా అది మనకు తెలియడంలేదు

న్యాయస్థానాల ఆదేశాలు బేఖాతరు

మరోవైపు న్యాయస్థానాలు ఆదేశాలను సైతం అధికారులు బేఖాతరు చేస్తు న్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కాల్షియం కార్బైడ్‌ను వినియోగించి పండ్లను కృత్రిమంగా మగ్గబెడుతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గతంలో ఉమ్మడి హైకోర్టు ఆదేశించింది. స్పందించిన అధికారులు వెంటనే రంగంలోకి దిగి కల్తీ మయం చేస్తున్న కొందరు వ్యాపారులపై కేసులు నమోదు చేశారు.ఇది జరిగి యేడాది గడిచిపోయింది.మళ్లీ వేసవికాలం ప్రారంభమై45 రోజులు మార్కెట్‌లోకి సీజన్ కంటే ముందే అనేక రకాల పండ్లు వచ్చాయి. నిగనిగలాడుతూ ఆకట్టుకుంటున్నాయి.మరీ ఆ పండ్లు నాణ్యమైనవా..లేదా కల్తీ అయ్యాయా తేల్చాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. కానీ సదరు అధికారులు ఇప్పటివరకు రంగంలోకి దిగలేదు.



ప్రస్తుత మార్కెట్‌లో ఏదీ కొందామన్నా..ఏదీ తిందామన్నా ఏదీ అన్నీ కల్తీవే. పప్పులు సైతం ఆరోగ్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. ఎంత డబ్బు పోసినా నాణ్యమైన పప్పులు లభించని పరిస్థితి ఏర్పడింది. పప్పులు, పండ్లు, కూరలే కాదు. ఇప్పుడు మార్కెట్‌లో కల్తీకాని సరకులే కనిపించడంలేదు. నెయ్యి, నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, మిఠాయిలు, శీతల పానీయాలు, పచ్చళ్ళు, పాలు, నీళ్లు..ఇలా ఏదిచూసినా కల్తీమయమే. కల్తీలు, నకిలీల నివారణకు పలు ప్రభుత్వ శాఖలున్నా నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నాయి తప్పితే అక్రమ వ్యాపారాలకు తెరదించడంలేదని ప్రజల వాదన. తూనికలు-కొలతలు, పౌరసరఫరాలు, కల్తీ నిరోధకశాఖ, విజిలెన్స్, పోలీసు, వాణిజ్యపన్నులశాఖ..ఇలా ఎన్నెన్నో ప్రభుత్వ విభాగాలు ఉన్నా కల్తీలపై పూర్తిస్థాయిలో దష్టిసారిస్తున్న దాఖలాలులేవు.వంటల్లో ఘాటైన వాసనకోసం, మంచి రుచికోసం మిరియాలు,గసగసాలు, జీలకర్ర, పసుపు, లవం గాలు,యాలకులు, ఇతర సుగంధ ద్రవ్యాలను వాడుతుంటారు.వీటిలో కల్తీ జరుగుతున్నా కనిపెట్టలేని పరిస్థితి నెలకొంది.ఎండబెట్టిన బొప్పాయి విత్తనాలను మిరియాల్లోనూ, జీలకర్రలో సొంపును కలుపుతున్నారు. బొప్పాయి గింజలు మిరి యాల్లా కనిపించేందుకు బ్లాక్ ఆక్సైడ్‌ను కలిపి ఎండలో ఆరబెడతారు. పసుపులో తవుడు, టీ పొడిలో రంపపు పొట్టు,కారంలో చౌకరకం పౌడర్లు కలుపుతున్నట్టు తెలుస్తోంది. గసగసాల్లో గోధుమరవ్వ కలిపాక, తెలుపుదనం కోసం పెయింట్ కలిపి ఆర బెడతారని తెలుస్తోంది.

దెబ్బతింటున్న ప్రజారోగ్య వ్యవస్థ..

కల్తీ ఆహార పదార్థాలతో వివిధ రకాల బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు, విషపూరిత రసాయనాలు మన శరీరాల్లోకి చేరుతున్నాయి. కల్తీ ఆహారం ఫలితంగా డయేరియా, క్యానర్లు వంటి 200 రకాల వ్యాధులు విజంచడంతో ప్రజారోగ్య వ్యవస్థ దారుణంగా దెబ్బతింటోంది.

నిత్యావసరాలు కల్తీ

శుభ్రత,నాణ్యత ప్రాతిపదికగా ఆహార పదార్థాలను కొనుగోలు చేయాలి. ఒకప్పుడు పాలల్లో నీళ్ల కలిపితే అయ్యో...కల్తీ జరిగిందని వాపోయేవారు. ఇప్పుడు పాలల్లో నీళ్లకు బదులు ప్రమాదకర రసాయనాలు కలుపుతున్నారు. సింథటిక్ పాలు అలాంటివే కనుక వినియోగదారులు జాగ్రత్తగా లేకపోతే మోసపోవడం, రోగాలపాలవడం ఖాయం. మోసగించే వాళ్లు ఎప్పుడూ ఉంటారు. మోసపోకుండా ఉండటం వినియోగదారుడి తెలివిపై ఉంటుంది.

మొక్కుబడి కేసులకే పరిమితం

ప్రజలు అనునిత్యం తప్పనిసరిగా వాడే బియ్యం,గోధుమలు,నూనెలు,పాలు, మిర్చి,పసుపు,ప్యాకేజీ ఫుడ్,శీతల పానీయాలు,మినరల్ వాటర్ ఇలా అన్నీ కల్తీ మయంకావడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. పండ్లు, ఆహార పదార్థాలు, తినుబం డారాల్లో నాణ్యతను పరీక్షించేందుకు దేశవ్యాప్తంగా లేబొరెటరీలు ఉన్నా నామమాత్రంగా 'శాంపిల్స్' సేకరించి మొక్కుబడిగా కేసులు పెట్టడం తప్ప కఠిన చర్యలు తీసుకుంటున్న పరిస్థితి లేదు.

కల్తీ ఇలా..తెలుసుకోవడమెలా....?

నిత్యం వాడే పదార్థాల్లో సాధారణంగా కల్తీ ఇలా జరుగుతోంది. డిటర్జెంట్ పౌడర్, యూరియా, సింథటిక్ మిల్క్‌లోకల్తీ చేస్తారు. కొద్దిపాలలో అంతే మొత్తం నీళ్ల కలిపితే డిటర్జెంట్ కలిపిన విషయం తెలిసి పోతుంది. పాలను వెచ్చపెడితే పసుపు వర్ణంలోకి మారినా, తాగినప్పుడు చేదుగా ఉన్నా అవి సింథటిక్ పాల కల్తీ జరిగినవని తెలుసుకోవచ్చు. విజిలెన్స్ అధికారులు మామూళ్ల మత్తులో పడి తనిఖీలు చేయడమే మర్చిపోయారు. ఇప్పటికయిన విజిలెన్స్ అధికారులు ప్రతిమండలంలో నితావసర వస్తువులు తనిఖీలు నిర్వహిస్తే కల్తీ వస్తువులు భారీస్థాయిలో పట్టుబడే అవకాశం ఉంది.







మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం

మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం. కార్మికవర్గ చైతన్యానికి ప్రతీక. శ్రమదోపిడికి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒక్కటైన చరిత్రకు సాక్షం. ఎనిమిది గంటల పనిదినం, కార్మిక హక్కుల కోసం నినదించిన మహోజ్వల ఘట్టం. 137 ఏండ్ల కిందట కార్మికులు సాగించిన వీరోచిత పోరాటాలు ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయి. అందులో మహిళల పాత్ర కూడా ఎంతో గొప్పది. ఆ స్ఫూర్తితో ప్రపంచ దేశాలతో కార్మికవర్గం సంఘటితమైతే తమ హక్కులు సాధించుకోవచ్చనే నమ్మకంతో ముందుకు కదిలారు. అనేక చట్టాలు రూపొందించు కోగలిగారు. ఆ వివరాలు నేడు మేడే సందర్భంగా మానవిలో...

భారతదేశంలో 1923లో ఆనాటి మద్రాసు నగరంలోని మెరినా బీచ్‌లో కా॥ సింగావేలు జెండాను ఎగురవేసి మేడేకు నాంది పలికారు. ఈ సుదీర్ఘ కాలంలో కార్మికవర్గంలో భాగంగా మహిళలకు కూడా అనేక చట్టాలు చేయబడ్డాయి. 8 గంటల పని, సమాన వేతన చట్టం, ప్రసూతి సెలవుల చట్టం, పసిపిల్లల తల్లులకు క్రెచ్ సౌకర్యం మొదలైన చట్టబద్ధ హక్కులు కల్పించబడ్డాయి. వీటి అమలు నామమాత్రంగా ఉన్నప్పటికీ మహిళా కార్మికులకు కొంత స్థైర్యాన్ని ఇచ్చింది.

కార్మికులుగా గుర్తించడం లేదు

గతంలో మహిళలు టీచర్లు, నర్సులు, డాక్టర్లు, ఇంటిపని వారు, భవన నిర్మాణ కార్మికులు లేదా ఇన్సూరెన్స్, బ్యాంక్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాలలో మాత్రమే ఉండేవారు. అయితే వీరిలో కూడా చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు అమలయ్యే సంఘటిత రంగంలో కేవలం 6శాతం మాత్రమే ఉన్నారు. మిగిలిన 95శాతం మందికి ఎటువంటి చట్టాలు వర్తించడం లేదు. నూతన ఆర్థిక విధానాలు అమలు జోరందుకున్న నేపథ్యం లో మన దేశానికి ఉత్పత్తి రంగం ప్రాముఖ్యత తగ్గి సేవారంగం విస్తరించింది. దాని వల్ల అనేక కొత్త రంగాలు, కొత్త తరహా కార్మికులు పుట్టుకొచ్చారు. మరీ విచారకరమైన, విచిత్రమైన పరిస్థితి ఏంటంటే గతంలో భవన నిర్మాణ, మున్సిపల్ వంటి అసంఘటిత రంగాలలో పని చేసే వారు కూడా కార్మికులుగా గుర్తింపబడ్డారు. వారికంటూ కొన్ని ప్రత్యేక విధానాలు చేయబడ్డాయి. కానీ నేడు స్కీం వర్కర్లు, జొమాటో, స్విగ్గీ, అర్బన్ క్లాస్ వంటి ఆన్‌లైన్ బేస్డ్ సర్వీసుల్లో పని చేసే కార్మికుల (గిగ్ వర్కర్లు)ను ప్రభుత్వం కనీసం కార్మికులుగా గుర్తించడానికి కూడా సుముఖంగా లేదు.

పెనం మీద నుండి పొయ్యిలోకి

కరోనా అనంతరం ప్రపంచ వ్యాప్తంగా కార్మికవర్గ పరిస్థితి మారిపోయింది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ 'వర్క్ ఫ్రం హోమ్'. దీన్ని ప్రవేశ పెట్టిన తర్వాత అనేక రంగాలలో 8 గంటల పని విధానం అటకెక్కింది. ముఖ్యంగా అమెజాన్, డెలాయిట్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి చిన్నా, పెద్దా సాఫ్ట్‌వేర్ కంపెనీలలో పనిచేసేవారిలో మహిళలు గణనీయంగా ఉన్నారు. వర్క్ ఫ్రం హోం మొదట్లో కొంత వెసులుబాటుగా అనిపించినప్పటికీ క్రమంగా పనిభారం పెరగటాన్ని ప్రత్యక్షంగా చూశాం. అనేక సర్వేలు కూడా వెల్లడించాయి. దీని వల్ల తీవ్ర శారీరక, మానసిక అనారోగ్యాలకు కూడా గుర య్యారు. పెనం మీద నుండి పొయ్యి మీద పడ్డ చందంగా గత ఏడాది సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగుల తొలగింపు ఊపందు కుంది. దీనిలో కూడా మహిళలు టార్గెట్ చేయబడ్డారు. అలాగే కరోనా కాలంలో వలస కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. అందులో కూడా మహిళల శాతం గణనీయంగా వుంది. అన్ని రంగాలలో ఉద్యోగాలు కోల్పోయిన వారి సంఖ్య చూస్తే ఇందులో కూడా మహిళలే ఎక్కువగా ఉన్నారు.

కట్టు బానిసత్వం...

ఏ 8 గంటల పని కోసం జరిగిన పోరాటాల ఫలితంగా 'మేడే' ఆవిర్భవించిందో ఆ మౌలిక హక్కు నేడు కాలరాయ బడుతుంది. ఆర్టీసీ, బ్యాంకులు వంటి ప్రభుత్వ రంగ సంస్థలతో పని చేసే మహిళలతో పాటు వైద్య, ఆరోగ్య రంగాల్లో పని చేస్తున్న నర్సులు, పారామెడికల్ సిబ్బంది, హౌస్‌కీపింగ్ కార్మికులు, విద్యా రంగంలో పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ వీరందరూ ఈ సమస్యలను ఎదుర్కొంటు న్నారు. మన రాష్ట్రంలో విద్యాశాఖ పరిధిలోని కస్తూర్బా, గిరిజన, మోడల్ సంక్షేమ స్కూళ్ళు, హాస్టళ్ళలో లక్షలాది మంది మహిళలు పని చేస్తున్నారు. వారు 24 గంటలు విధులు నిర్వర్తించాలి. కనీస వేతనం లేదు. ఉద్యోగ భద్రత, సెలవులు ఏమీ లేవు. కట్టు బానిస బతుకులకు గురవుతున్నారు. వీరి పని పరిస్థితుల వల్ల లైంగిక వేధింపులతో పాటు కుటుంబం నుండి కూడా సమస్యలు ఎదుర్కొవలసి వస్తోంది. వీరికి కనీసం ప్రసూతి సెలవులు కూడా వర్తించవు.

> **దేశం** నూరు వసంతాల మేడే జరుపుకుంటున్న వేళ కార్మిక వర్గంపై కార్పొరేట్లు, మతోన్మాదులు ప్రభుత్వ అండదండలతో దాడులు జరుపుతున్నారు. పోరాటాల ఫలితంగా సాధించు కున్న హక్కులను కాలరాసి, కార్మికవర్గాన్ని తిరిగి బానిసలుగా చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ హక్కులతో పాటు చారిత్రాత్మకమైన 8 గంటల పని విధానాన్ని కూడా తుంగలో తొక్కుతున్నారు. ఈ దాడుల ఫలితం మొత్తం కార్మికవర్గంపై ప్రభావం చూపుతున్నప్పటికీ, మహిళా కార్మికులపై మరింత ఎక్కువగా ఉంటుంది.
>
> **మహిళా కార్మికులపై ప్రభావం**

రియల్ ఎస్టేట్ రంగంలో మహిళలు

నిర్మాణ, రియల్ ఎస్టేట్ రంగంలో మహిళలపై వివక్ష తీవ్రస్థాయిలో ఉంది. ఈ రంగంకి పురుషుల కన్నా మహిళలకు సుమారు 30 నుండి 40 శాతం తక్కువగా వేతనాలు ఇస్తున్నారు. పరిశ్రమల్లో పని చేస్తున్న మొత్తం ఉద్యోగుల్లో మహిళల సంఖ్య కేవలం 12 శాతానికి పరిమితమైంది. నిర్మాణ, రియలెస్టేట్ రంగంలో దేశ వ్యాప్తంగా 5.7 కోట్ల మంది కార్మికులు పని చేస్తుండగా, ఇందులో పురుషులు 5 కోట్లకు పైగా ఉన్నారు. మహిళలు కేవలం 70 లక్షల మంది మాత్రమే. అత్యధిక మంది మహిళా కార్మికులు, ఉద్యోగులు ఎక్కువగా అసంఘటిత రంగంలో ఉన్నారు. వేతన వ్యత్యాసంతో పాటు లైంగిక అసమానతలు, వివక్ష పెద్ద ఎత్తున ఉన్నాయి. నిర్మాణ రంగంలో ఉపాధి పొందిన మహిళల్లో 84 శాతం మంది దినసరి కూలీలు.

సేల్స్ గర్ల్స్ సమస్యలు

దేశంలో కోట్లాది మంది మహిళలు సేల్స్ గర్ల్స్‌గా, షాప్ ఎంప్లాయిస్‌గా పని చేస్తున్నారు. మన రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉంటారు. వీరి జీవితాలు, జీతాలు అత్యంత దుర్భరంగా ఉంటాయి. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 12 గంటల పని చేయాలి. దీనికి తోడు పని ప్రదేశానికి వచ్చేటపుడు, వెళ్ళేటపుడు, బస్సుల్లో, రైళ్ళలో నించుని గంటల కొద్దీ ప్రయాణం చెయ్యాలి. ఫలితంగా వారి ఆరోగ్యం బాగా దెబ్బతింటోంది. అరికాళ్ళు, మోకాళ్ళు, నడుం నొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. రుతుస్రావ సమయంలో అయితే మరింత కష్టం. మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో మాత్రమే కూర్చునే అవకాశం దొరుకుతుంది. మిగిలిన సమయమంతా నిల్చొనే ఉండాలి. అయితే ఈ పద్ధతికి కేరళ, తమిళనాడు రాష్ట్రాలు స్వస్తి పలికాయి. కేరళలో 2018లో 'రైట్ టు సిట్' అనే నినాదంతో కూర్చొనే హక్కు కోసం కొంత మంది సేల్స్ గర్ల్స్ నిరసన వ్యక్తం చేశారు. వీరి న్యాయమైన డిమాండును అర్థం చేసుకున్న కేరళ ప్రభుత్వం 2019 జనవరిలో కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లోని ఉద్యోగులందరూ కూర్చునే ఏర్పాటు తప్పనిసరి చేస్తూ 'కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్'ను సవరించింది. 2022 సెప్టెంబర్ 13న తమిళనాడు కూడా ఇదే నిర్ణయం చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

స్కీం వర్కర్లు...

అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఎన్‌హెచ్‌ఎం, గ్రామీణ ఉపాధి హామీ, ఐకేపీ, వీఓఏలు, సర్వశిక్షా అభియాన్ తదితర 72 స్కీంలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. ఇందులో దేశంలో కోటి మంది, మన రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీం వర్కర్లు గత 40 ఏండ్లకు పైగా పని చేస్తున్నారు. వీరికి 90శాతం మంది మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ప్రజలకి చేరవేయటానికి స్కీం వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. కరోనా సమయానికి ప్రజలకు సేవలందించి, కరోనాను కట్టడి చేయటంలో స్కీం వర్కర్లు ముఖ్య పాత్ర పోషించారు. అయినా వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయి. పని భారం, చాలీచాలని వేతనాలతో అవస్థలు పడుతున్నారు. ఆశా, మధ్యాహ్నభోజనం తదితర స్కీం వర్కర్లకు నేటికీ ప్రసూతి సెలవులు కూడా లేవంటే వీరి పట్ల ప్రభుత్వం ఎంత నిర్లక్ష్య వైఖరితో ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు తమ సమస్యలు పరిష్కారం కోసం చేసిన అనేక పోరాటాల ఫలితంగా 2013 మేనెలకి 45 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనాం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తీర్మానించింది. ఈ నిర్ణయం జరిగి ఎనిమిదేండ్లు దాటినా కేంద్ర ప్రభుత్వం వీటిని అమలు చేయడం లేదు.

> **కనీస వేతనం అమలు చేయాలి**
>
> మేడే ఎన్నో ఏండ్ల నుండి జరుపుకుంటున్నాం. కానీ ఎక్కడి సమస్యలు ఎక్కడే ఉన్నాయి. 2018 అక్టోబర్‌లో మా జీతం 1500 పెంచుతున్నట్టు కేంద్రం ప్రకటించింది. కానీ ఇప్పటి వరకు అది అమలు కాలేదు. కనీస వేతనం 18 నుండి 26 వేలన్నా ఉండాలని మా డిమాండ్. ప్రస్తుతం మాకు 13650, హెల్పర్‌కి 7800 రూపాయలు వస్తున్నాయి. ఇంత తక్కువ వేతనంతో ఎలా బతకాలి? టీఏ, డీఏలు లేవు. వచ్చిన జీతంలో సంగం వాటికే సరిపోతాయి. కార్మికులుగా మాకు గుర్తింపే లేదు. అద్దెలు రాక మూడు నెలలు అవుతుంది. అవి కట్టడానికి అప్పులు చేయాల్సి వస్తుంది. కనీస వేతనం అమలు చేసే వరకు పోరాడతాం.
>
> **- అంగన్‌వాడీ టీచర్**
> చాంద్రాయణగుట్ట



హక్కుల పరిరక్షణకు కదలాలి

ప్రసూతి సెలవు చట్టం ఉన్నప్పటికీ 10శాతం మందికి కూడా అమలు కావడం లేదు. కార్మిక సంఘాలు, మహిళా సంఘాలు కలిసి అనేక ఏండ్లు ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం చేయబడింది. కానీ దాని అమలు కూడా నామ మాత్రమే. గత కొద్ది రోజులుగా ఢిల్లీ నగర వీధుల్లో మహిళా రెజ్లర్లు చేస్తున్న పోరాటం దీనికి ప్రత్యక్ష ఉదా హరణ. అందుకే నేడు జరుగుతున్న మేడేకి మన దేశం లో అత్యంత ప్రాధాన్యం వుంది. రాష్ట్ర వ్యాప్తంగా మేడే ఉత్సవాల్లో మహిళా కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కుల పరిరక్షణకు కదలాలి. రాజ్యాంగం కల్పించిన గౌరవ ప్రదమైన పని పరిస్థితులు సాధించుకునే దిశగా ఉద్యమించాలి.

- పద్మశ్రీ

నిరుద్యోగులకు కుచ్చుటోపీ

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే..రెండు లక్షల ఉద్యోగాలు

- జిల్లా రుణం తీర్చుకునే అవకాశం ఇవ్వండి :టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్రంలో 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు తెలంగాణ సచివాలయానికి ఆయన పేరు పెట్టి రాజ్యాంగం సాక్షిగా 30 లక్షల నిరుద్యోగులకి రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కుచ్చుటోపి పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆరోపించారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని గడియారం చౌరస్తాలో ఆదివారం నిర్వహించిన నిరుద్యోగ నిరసన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు మెట్టుగడ్డ నుంచి గడియారం చౌరస్తా వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కేసీఆర్ వలస వచ్చి పాలమూరు జిల్లాలో పార్లమెంట్ సభ్యుడయినా ఈ జిల్లాకు నీళ్ళ



ఇవ్వడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఎత్తిపోతల పథకాలు తప్ప ఎనిమిదేండ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్టలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇప్పటికీ 80 ఉద్యోగా లు ఖాళీగా ఉన్నాయంటే టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉద్యోగాల పట్ల ఎంత ఆసక్తి ఉందో తెలుస్తుందన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు తెలంగాణ పోరాటాన్ని నడిపించింది ఒక్క కాంగ్రెస్ పార్టీ తప్ప కేసీఆర్ ఏనాడు కూడా తెలంగాణ కోసం పోరాటం చేయలేదన్నారు. మొట్టమొదటి సారిగా చిన్నారెడ్డి నాయకత్వంలో తెలంగాణ సభ వనపర్తి జిల్లాలో జరిగిన దృశ్యాన్ని చూసిన కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీ పెట్టి రాజకీయ దోపిడికి తెర లేపారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు తర్వాత తిరిగి 80 ఏండ్లకు ఈ ప్రాంతవాసినయిన తనకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా అవకాశం లభించిందన్నారు. ఈ జిల్లాలో 14 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరితే మళ్లీ మనకు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం వస్తుందని తెలిపారు. నిరుద్యోగులు ఎవరు ఆందోళ న చెందొద్దని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. సభలో మాజీ ఎమ్మెల్యేలు చిన్నారెడ్డి, నాగం జనార్దన్ రెడ్డి, సంపత్ కుమార్, మల్లురవి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు జై మధు సూదన్ రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు వి హనుమంతరావు, ప్రసంగించారు.

ప్రజల సేవా నిరతి గొప్పది

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

దేశ ప్రజల సేవానిరతి గొప్పది అని ప్రధాని మోడీ అన్నారు. ఇతరుల్లో ఉన్న మంచి లక్షణాలను ఆరాధించడమే 'మన్ కీ బాత్' ఉద్దేశమని చెప్పారు. 2014 అక్టోబరు 3న ప్రారంభమైన నెలవారీ కార్యక్రమం ఈ ఆదివారంతో వందవ ఎపిసోడ్ పూర్తి చేసుకున్న సందర్భంగా తనకు ప్రజల నుంచి వేలాది ఉత్తరాలు, లక్షలాది సందేశాలు వచ్చాయన్నారు. సాధ్యమైనన్ని ఉత్తరాలను చదివి, సందేశాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించానని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఈ ఉత్తరాలను చదివేటపుడు ఎంతో భావోద్వేగానికి గురయ్యానని అన్నారు. 'మన్ కీ బాత్' కోట్లాది భారతీయుల మనసులో మాట, వారి మనోభావాల వ్యక్తీకరణ అని అన్నారు. మునుపటి ఎపిసోడ్లలో తాను ప్రస్తావించిన అంశాలతో ప్రభావితమైన వ్యక్తులతో ఆయన నేరుగా సంభాషించారు. ఈ సందర్భంగా విశాఖపట్నానికి చెందిన వెంకటేశ్ ప్రసాద్‌ను ప్రధాని గుర్తు చేసుకున్నారు. ప్రసాద్ దేశీయ వస్తువులను మాత్రమే వినియోగించేలా చార్ట్‌ను రూపొందించి, స్వదేశీ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. గత కాలపు స్మృతులకు, భావోద్వేగాలకు, సూక్తి ముక్తావళికి ఈ వందవ ఎపిసోడ్‌ను వేదికగా ఆయన మార్చారు. మనం అమృత కాలంలో ఉన్నామని, ఈ ఏడాది జీ-20 సదస్సుకు అధ్యక్షత వహిస్తున్నామని చెప్పారు. స్వదేశీ ఆట బొమ్మల పరిశ్రమ ల పునరుద్ధరణ వంటి ఉద్యమాలు వేగం పుంజుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడిందన్నారు. స్వదేశీ జాతి కుక్కల పట్ల చైతన్యానికి ఈ కార్యక్రమం నాంది పలికిందన్నారు. ఇంటింటా జాతీయ జెండా కార్యక్రమం ప్రారంభమైనపుడు కూడా మన్ కీ బాత్ గొప్ప పాత్ర పోషించిందని గుర్తు చేశారు.

హనుమకొండ జిల్లాలో సామూహిక లైంగికదాడి

పోలీసుల అదుపులో ఆటో డ్రైవర్, మరో ఇద్దరు యువకులు



నవతెలంగాణ- హనుమకొండ

హనుమకొండ జిల్లాలో శనివారం అర్ధరాత్రి ఓ వివాహితను ఇద్దరు యువకులు ఆటోలో కిడ్నాప్ చేసి లైంగికదాడికి పాల్పడిన ఉదంతం ఆలస్యంగా వెలుగుచూసింది. హనుమకొండ పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండలోని రాంనగర్‌కు చెందిన ఓ వివాహిత(40) కిషన్‌పురలోని ఓ కర్రీ పాయింట్‌లో కుకింగ్ మాస్టర్‌గా పనిచేస్తున్నది. భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా శుక్రవారం రాత్రి భర్తతో గొడవపడి రాత్రి సుమారు 12 గంటల సమయంలో తాను పనిచేస్తున్న కర్రీ పాయింట్ వద్దకు వచ్చి పడుకోవాలనుకుంది. ఇంతలోనే ఒక టీ స్టాల్‌లో పనిచేసే సతీష్ అనే యువకుడు ఒంటరిగా ఉన్న ఆమెను గమనించాడు. దురాలోచనతో వెంటనే విషయాన్ని బీమారానికి చెందిన రాజేష్(ఆటో డ్రైవర్)కు ఫోన్‌లో సమాచారం అందించాడు. వెంటనే రాకేష్ తనతోపాటు సనత్ అనే యువకుడిని వెంటబెట్టుకుని నయీం నగర్‌కు ఆటోలో చేరుకున్నారు. అప్పటికే వారు మద్యం మత్తులో ఉండటంతో ఒంటరిగా ఉన్న మహిళను ఆటోలో బలవంతంగా ఎక్కించుకొని సమీపంలో ఉన్న బీమారంలోని తాటి వనంలోకి తీసుకెళ్లారు. తనను ఎక్కడికి తీసుకెళు న్నారంటూ ఆమె అరవడం ప్రారంభించింది. దాంతో వారు అరవొద్దంటూ బెదిరించారు. బీమారం గ్రామ శివారులోకి వెళ్లిన తర్వాత ఆటో సౌండ్ బాక్స్ శబ్దం బాగా పెంచి ఆమెపై వారు లైంగికదాడికి పాల్పడ్డారు. ఆమె సొమ్మసిల్లి పడిపోవడంతో తెల్లవారుజామున సుమారు 5 గంటల వరకు ఆమెను తమతో ఉంచుకొని తిరిగి కిషన్ పురలోని కర్రీ పాయింట్ వద్ద ఆమెను దింపి వెళ్లిపోయారు. జరిగిన విషయాన్ని ఆమె తన భర్తకు చెప్పడంతో వెంటనే వారు హన్మకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు.. సీసీ కెమెరాల సహాయంతో నిందితులు రాజేష్, సనత్‌ను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌జీ చెప్పారు.

పంజాబ్‌లో విష వాయువు లీక్

చండీగఢ్ : పంజాబ్‌లో ఘోరం చోటు చేసుకున్నది. లుధియానాలో గ్యాస్ లీకైన ఘటనలో 11 మంది మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు..మరో ఇద్దరు బాలికలు ఉన్నారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నది. ఈ ఘటనలో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. గియాస్‌పురలోని ఈస్ట్‌మన్ చౌక్ వద్ద గల సువా రోడ్‌లో ఒక విషవాయువు లీకైంది. ఈ ప్రమాదం ఆదివారం ఉదయం చోటు చేసుకున్నది. దీంతో 11 మంది మరణించారు. నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నది. వారికి ఆస్పత్రిలో చికిత్సను అందిస్తున్నారురు. అయితే, ఈ గ్యాస్ లీక్ కావడానికి గల కారణాలు ఇప్పటికీ తెలియరాలేదు. ఈ ప్రాంతంలో భారీ జనసాంద్రత, అనేక పరిశ్రమలు, నివాస గృహాలు, పెద్ద సంఖ్యలో వలస కార్మికులు ఉంటారు. ఇక్కడే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ ప్రమాదంలో మరణాలను దక్షిణ లుధియానా ఎమ్మెల్యే రాజిందర్‌పాల్ కౌర్ ఛిన్న ధ్రువీకరించారు. ప్రమాద ప్రాంతానికి పోలీసులు, జిల్లా యంత్రాంగం, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు తరలాయనీ, సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ట్వీట్ చేశారు. మృతదేహాలను సివిల్ ఆస్పత్రికి తరలించారు. కాగా, ఈ ఘటనపై లుధియానా పోలీసులు భారతీయ శిక్షా స్మృతిలోని సెక్షన్ 304 కింద గుర్తు తెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్టు వెల్లడించారు.లుధియానాలోని డొరాహా పట్టణంలో ఇలాంటి గ్యాస్ లీక్ ఘటనే 2015 జూన్‌లో చోటు చేసుకున్నది. అమ్మోనియా గ్యాస్ లీక్ కావడంతో . ఆ ఘటనలో ఐదుగురు చనిపోయారు. దాదాపు వంద మంది అనారోగ్యానికి గురయ్యారు.

కలిసికట్టుగా బీజేపీని ఓడిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయాలను ఆదివారం నాడు ఒక ప్రకటన రూపంలో పార్టీ విడుదలజేసింది. ఆ ప్రకటన ఇలా పేర్కొంది.

ఆర్థిక పరిస్థితి గడ్డుగానే ఉంది

ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే భారతదేశ జిడిపి వృద్ధి అత్యంత వేగంగా జరుగుతోందని అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) పేర్కొంది. మోడీ ప్రభుత్వం దీనినే మరింత అతిశయంగా ప్రచారం చేస్తూ ఆర్థిక వ్యవస్థ వాస్తవ పరిస్థితిని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోంది. 2021 ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు 9.1శాతం వుండగా, 2020లో అది -5.8గా వుందన్న వాస్తవాన్ని ప్రభుత్వం కావాలనే విస్మరిస్తోంది. సాధారణ, కోవిడ్ ముందు సంవత్సరమైన 2019లో సమ్మిళిత వార్షిక వృద్ధిరేటును పరిగణనలోకి తీసుకుంటే, భారతదేశ వార్షిక వృద్ధి రేటు 3.8శాతం మాత్రమే. 2022, 2023 ఆర్థిక సంవత్సరాల్లో భారత్ 350బిలియన్ల డాలర్లను తన ఆర్థిక వ్యవస్థకు జోడించింది. అదే సమయంలో అమెరికా 1390 డాలర్లను, చైనా 1274 డాలర్లను వాటి ఆర్థిక వ్యవస్థకు జోడించాయి. పెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన దేశాలతో పోలిస్తే భారత్ తలసరి ఆదాయం చాలా తక్కువ. తలసరి ఆదాయం దృష్ట్యా చూసినట్లైతే, అమెరికా మన కన్నా 31రెట్లు , చైనా ఐదు రెట్లు, బ్రెజిల్ 4 రెట్లు, బ్రిటన్ 18రెట్లు, జర్మనీ 20రెట్లు అధికంగా కలిగి వున్నాయి. ఆ రకంగా చూసినట్లైతే, ప్రపంచంలోని ఐదవ అతిపెద్ద జిడిపితో వున్నప్పటికీ మన తలసరి ఆదాయం అంగోలా, ఐవరీ కోస్ట్‌ల కన్నా తక్కువగా వుంది.తయారీ రంగం, పారిశ్రామిక రంగాలు క్షీణించకపోయినా, స్తంభించిపోయాయి. 8 కోట్ల మౌలిక సదుపాయాల రంగాల వృద్ధి ఫిబ్రవరిలో 7.2శాతం వుండగా, మార్చిలో సగానికి సగం అంటే 3.6శాతానికి పడిపోయింది. దీని పర్యవసానంగా నిరుద్యోగిత రేటు రికార్డు స్థాయిలో పెరిగి 8శాతం వద్ద కొనసాగుతోంది. ఉద్యోగుల సంఖ్య దాదాపు స్తంభించిపోయింది. కరోనా మహమ్మారి తలెత్తడానికి ముందు 2020 జనవరిలో ఉద్యోగుల సంఖ్య 41.1కోట్లుగా వుండగా, 2023 జనవరిలో 40.9కోట్లుగా వుంది. గత ఎనిమిదేళ్ళుగా గ్రామీణ వేతనాలు పూర్తిగా స్తంభించిపోయాయి. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఇజిఎస్) అత్యంత అవసరంగా వున్న సమయంలో, బడ్జెట్ కేటాయింపుల్లో మూడో వంతు కోత విధించారు. చెల్లించాల్సిన వేతనాలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో, కేంద్ర ప్రభుత్వం ఉపాధి కల్పన పథకాలపై మరింతగా ఖర్చు పెట్టాలని కేంద్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. దీనివల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది, ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ కూడా పెరుగుతుంది.

అదానీ అవినీతిపై జేపీసీని వెంటనే వేయాలి

అదానీ గ్రూపుపై వచ్చిన అవినీతి ఆరోపణలపై దర్యాప్తు చేపట్టడానికి ప్రభుత్వం మొండిగా తిరస్కరించడం, దర్యాప్తుపై స్టేటస్ రిపోర్టు ఇవ్వడానికి మే 2తో పూర్తవుతున్న గడువును, మరో ఆరు మాసాల పాటు పొడిగించాలని కోరుతూ సెబి పిటిషన్ వేసింది. ఈ అవినీతి ఆరోపణలపై నిజాలు నిగ్గు తేలాలంటే సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని వెంటనే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

రెజ్లర్ల నిరసన

లైంగిక వేధింపుల ఆరోపణలకు వ్యతిరేకంగా న్యాయం చేయాలని కోరుతూ పతక విజేతలైన రెజ్లర్లు చేస్తున్న ఆందోళనకు కేంద్ర కమిటీ పూర్తి మద్దతు ఇస్తున్నది. తొలుత విముఖత చూపినప్పటికీ భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సి వచ్చింది. డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిని ఆ పదవి నుండి తొలగించాల్సిందేనని కేంద్ర కమిటీ డిమాండ్ చేసింది. ఆ ఎఫ్ఐఆర్‌పై పోలీసులు తదుపరి చర్యలు చేపట్టి, కఠినంగా శిక్షించాలని కోరింది.

జమ్మూ కాశ్మీర్

2018 నుండి జమ్మూ కాశ్మీర్‌కు ఎన్నికైన అసెంబ్లీ లేదు. ఎన్నికలు నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం మూడు షరతులను విధించింది. పునర్విభజనా క్రమాన్ని పూర్తి చేయడం, ఓటర్ల జాబితాను ఆధునీకరించడం, ఎన్నికల నిర్వహణకు శాంతియుత వాతావరణాన్ని ఏర్పాటు చేయడం - ఈ మూడు షరతులు నెరవేరాలని పేర్కొంది. ఆ మూడు నెరవేరాయని ప్రభుత్వమే అంగీకరించింది. అయినప్పటికీ ఎన్నికల నిర్వహణకు తిరస్కరించడం చూస్తుంటే, అక్కడ తనకు నచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలననే నమ్మకం పాలక పక్షానికి లేదని ఇది స్పష్టంగా రుజువుచేస్తోంది. ప్రజల మౌలిక రాజ్యాంగబద్ధమైన, ప్రజాస్వామ్య హక్కులను ఇది దారుణంగా ఉల్లంఘించడమే.

జమ్మూ కాశ్మీర్‌లో వెంటనే ఎన్నికలను నిర్వహించాలని కేంద్ర కమిటీ డిమాండ్ చేస్తోంది.

అటవీ సంరక్షణ చట్ట సవరణ

వృధా అయిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో గందరగోళ పరిస్థితుల మధ్య ప్రవేశపెట్టిన అటవీ సంరక్షణ చట్టం సవరణ ఓ వినాశకరమైన చర్య. వాతావరణ మార్పుల సవాళ్ళను మరింత అధ్వానంగా మార్చే చర్య. ఇప్పటికే వాతావరణ మార్పుల ప్రభావం దేశంలో వివిధ ప్రాంతాలపై చూపుతోంది. తమ ప్రాంతాల్లో ఏ ప్రాజెక్టు అయినా చేపట్టడానికి ముందు అనుమతినివ్వడానికి లేదా నిలుపుచేయడానికి గ్రామ సభలకు గల రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన హక్కులను ఈ సవరణలు తొలగిస్తున్నాయి. అలాగే అటవీ భూముల మళ్లింపునకు సంబంధించిన నిబంధనల సరళీకరణ, అడవుల ప్రైవేటీకరణను ప్రోత్సహించడం, అటవీ పాలనపై రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి మరిన్ని అధికారాలను ఇవ్వడం వంటి చర్యలు ఆదివాసీల, సాంప్రదాయ అటవీవాసుల హక్కులపై మరింతగా దాడిచేయడమే, ప్రస్తుతమున్న అటవీ హక్కుల చట్టాన్ని ప్రత్యక్షంగా ఉల్లంఘించడమే. ఈ సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

త్రిపుర

త్రిపురలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం పాలక బీజేపీ చేపట్టిన హింస కొనసాగడాన్ని కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. భౌతిక దాడులతో పాటూ పెద్ద ఎత్తున బలవంతపు వసూళ్ళకు పాల్పడడం కూడా జరుగుతోంది. డిమాండ్ చేసిన డబ్బు గనక చెల్లించకపోతే వారి ఆస్తులను, దుకాణాలను, ఆటో రిక్షాలు వంటి జీవనోపాధులను ధ్వంసం చేస్తామంటూ ప్రజలను బెదిరిస్తున్నారు. ఇది లక్షలాదిమంది ప్రజల జీవితాలను, వారి జీవనోపాధులను దెబ్బతీస్తోంది. తక్షణమే ఈ హింసను ఆపాలని కేంద్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. రాజ్యాంగ నిబంధనలకు గట్టిగా కట్టుబడాలని కోరుతోంది. దోషులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతోంది.

ప్రతిపక్షాల ఎత్తుగడలు

బిజెపిని ఏకాకిని చేసి, ఓడించాలన్నదే దేశం ముందు, ప్రజల ముందున్న ప్రధాన కర్తవ్యమని కేంద్ర కమిటీ పునరుద్ఘాటించింది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు, సీపీఐ(ఎం), ఇతర లౌకిక ప్రతిపక్ష పార్టీలకు సహకరిస్తూ, వాటితో కలిసి పనిచేస్తుంది. మత విభజన రాజకీయాలకు మరింత పదును పెట్టడం, ద్వేషం, హింస వంటి వాటితో కూడిన విషపూరిత ప్రచారం, అదానీ కుంభకోణం, కేంద్ర సంస్థల దుర్వినియోగం, కులాలవారీ జనగణనకు తిరస్కరించడం, సమాఖ్యవాదంపై దాడి వంటి జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలను ప్రముఖంగా ఎత్తిచూపడానికి లౌకిక ప్రతిపక్ష పార్టీల మధ్య గరిష్ట ఐక్యత వుండాలి. అలాగే ప్రజల జీవనోపాధులపై దాడులకు వ్యతిరేకంగా నిరసన చర్యలు చేపట్టేందుకు అన్ని లౌకిక ప్రతిపక్ష శక్తుల మధ్య ఐక్యత అవసరం, ప్రతి రాష్ట్రంలోనూ అక్కడ వున్న నిర్దిష్ట పరిస్థితుల ఆధారంగా ఎన్నికల్లో బిజెపి వ్యతిరేక ఓట్లను గరిష్టంగా సమీకరించేందుకు లౌకిక ప్రతిపక్షం ఎత్తుగడలను రూపొందించేందుకు కసరత్తు చేయాలి. రాష్ట్రం నుండి రాష్ట్రానికి పరిస్థితులు మారుతుండడంతో ఈ ఏర్పాట్లన్నీ కచ్చితంగా రాష్ట్ర అవసరాలు, పరిస్థితులకు తగ్గట్లుగా వుండాలి.

కేంద్ర కమిటీ పిలుపు

దేశం, ప్రజల జీవనోపాధులపై తక్షణం ప్రభావం చూపే అంశాలపై దేశవ్యాప్తంగా సమైక్య కార్యాచరణ చేపట్టేందుకు వామపక్షాలను సంప్రదించాలని కేంద్ర కమిటీ నిర్ణయించింది. ప్రజా కార్యాచరణ, వ్యక్తీకరణల ద్వారా జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలను లేవనెత్తడానికి ఇతర లౌకిక ప్రతిపక్ష పార్టీలతో సంప్రదింపులు జరపాలి.

నిర్మాణపరమైన అంశం

వ్యవసాయ కార్మికోద్యమ నేత విక్రమ సింగ్‌ను కేంద్ర కమిటీ సభ్యులుగా తీసుకోవడం ద్వారా కేంద్ర కమిటీలో ఖాళీని భర్తీ చేయాలని కేంద్ర కమిటీ నిర్ణయించింది.

ఆర్థికమే కాదు.. సామాజిక పోరాటాలూ ముఖ్యమే

కుల,మతాలకతీతంగా కార్మికులు సంఘటితమవ్వాలి

- ప్రభుత్వరంగ ధ్వంసమంటే సామాజిక న్యాయం దెబ్బతిన్నట్టే
- 12 గంటల పని అంటే తీవ్ర ఒత్తిడే..అనారోగ్యాల పాలే
- కనీసవేతనాల జీవోలు విడుదల చేయాలి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు



'కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశంలో కార్మికవర్గంపై దాడి తీవ్రమైంది. పరిస్థితులూ వేగంగా మారుతున్నాయి. కార్పొరేట్ల మేలు కోసం లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చి హక్కులను హరించి వేస్తున్నారు. మరోవైపు సామాజిక అణచివేత తీవ్రమవుతున్నది. సమస్యల్ని పక్కదోవ పట్టించేందుకు కులమతాల పేరుతో ఏలికలు విభజన చిచ్చు పెడుతున్నారు. ఇలాంటి సమయంలో ఆర్థిక పోరాటాలే కాదు..సామాజిక పోరాటాలూ ముఖ్యమే. కార్మికువర్గమంతా కుల, మతాలకతీతంగా సంఘటితం కావాలి. 12 గంటల పనికి వ్యతిరేకంగా పోరాటాల్లోకి రావాలి. దేశభక్తులంతా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు ముందుకు రావాలి. బీజేపీపై పోరుకు దిగిన కేసీఆర్‌కు కార్మికవర్గం మద్దతు దక్కాలంటే రాష్ట్రంలో కోటి మంది కార్మికులకు మేలు చేసే కనీస వేతనాల జీవోలను తక్షణమే విడుదల చేయాలి. బీజేపీలాగా తాము యాజమాన్యాల మేలు కోసం పనిచేయం..కార్మికవర్గం మేలు కోసం పనిచేస్తామనే చిత్తశుద్ధిని సీఎం కేసీఆర్ నిరూపించుకోవాలి' అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు అన్నారు. మేడే సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధి అచ్చిన ప్రశాంత్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే...

12 గంటల పనివిధానం, 24X7 షాపులకు అనుమతి ప్రభావం కార్మికుల మీద ఏ విధంగా ఉండబోతున్నది?

ఇది మేడే స్ఫూర్తికి విరుద్ధం. 8 గంటల పనివిధానం పోరాడి సాధించుకున్న హక్కు. పాలకులు పనిగంటలు పెంచేందుకు చట్టాలను సవరిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 12 గంటల పనివిధానం అమలవుతున్నది. దీనివల్ల శ్రమదోపిడీ, పనిభారం పెరుగుతుంది. ఇది తక్కువ మంది కార్మికులతో ఎక్కువ మంది చేసే పనిని చేయించుకుని అధిక లాభాలు గడించే కుట్ర. దీనివల్ల ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగ సమస్య తీవ్రమవుతుంది. కంటిన్యూగా 12 గంటలు పనిచేయడం వల్ల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. పనిప్రదేశాల్లో సౌకర్యాలు, భద్రత లేని పరిస్థితుల్లో ఎక్కువ పని గంటల చేయడం ప్రమాదకరం. 24+7 దుకాణాలకు అనుమతించడం అంటే కార్మికులతో వెట్టి చేయించడమే. దీని వల్ల జరిగే నష్టాన్ని కార్మికులకు అర్థమయ్యేలా చెబుతున్నాం. 8 గంటల పనివిధానం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం.

ప్రత్యామ్నాయ సంస్కృతి అంటే ఏమిటి? సామాజిక ఉద్యమాలను ఏవిధంగా ముందుకు తీసుకెళ్తున్నారు?

ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్థిక అంశాలనే తీసుకుని ముందుకెళ్లటం సరిగాదు. మనిషిని ఆర్థిక అంశాలే కాకుండా భాష, కట్టుబాట్లు, సాంఘిక, సాంస్కృతిక అంశాలు కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఆచారవ్యవహారాలు, కట్టుబాట్లు, జీవన విధానమే సంస్కృతి. సంస్కృతి పేరుతో ప్రజల సమస్యల్ని పక్కదారి పట్టించేందుకు సెంటిమెంట్‌ను ముందుకు తీసుకొస్తున్నారు. ఇక్కడ కులం, మతం ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. విశ్వాసాలను పాలనలో జొప్పిస్తున్నారు. ఇది ప్రమాదకరం. ఆపదలో ఉన్నప్పుడు కులం, మతం అనే తేడా లేకుండా కార్మికులు ఒకరికొకరు సహకరించేలా చైతన్యపరుస్తున్నాం. ఇది ప్రాథమికస్థాయిలోనే ఉంది. దీన్ని మరింత విస్తృతం చేయాల్సిన బాధ్యత ట్రేడ్ యూనియన్లపై ఉంది. సామాజికంగా మనుషులందరూ సమానమే. కులవివక్షను అడ్డుకోవడం, స్త్రీ, పురుషుల సమానత్వాన్ని సాధించడం, లౌకికవిధానాన్ని కాపాడటం, శ్రమ సంస్కృతిని ముందుకు తీసుకురావటం అనేదానిపై దృష్టిసారించాం. రణదివే, పూలే, అంబేద్కర్, వంటి వ్యక్తులు సామాజిక చైతన్యం కోసం చేసిన కృషిని విడమరుస్తూ ఏప్రిల్ ఆరో తేదీ నుంచి 14 వరకు వారోత్సవాలను నిర్వహించాం. ఆర్థిక, సామాజిక వివక్షలకు, దోపిడీకి వ్యతిరేకంగా జమిలి పోరాటాలే మా ముందున్న మార్గం.



కనీసవేతనాల జీవో విడుదల అంశం చర్చనీయాంశంగా ఉంది కదా దీనిపై మీరేమంటారు?

పెరిగిన ధరలు, ఇంటి అద్దెలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో వేతనాలు సవరించాలి. తెలంగాణ వచ్చి తొమ్మిదేండ్లవుతున్నా జీవోలను విడుదల చేయడం లేదు. కోటి మంది కార్మికుల సమస్యపై రాష్ట్ర సర్కారు దృష్టి సారించడం లేదు. పైగా, పొరుగు రాష్ట్రాల కంటే ఇక్కడే వేతనాలు ఎక్కువున్నాయనీ, పెంచితే పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలివెళ్తాయని సాకు చెప్పటం తగదు. కార్మికుల ప్రయోజనాలను బలిపెట్టడం సరిగాదు. శ్రమదోపిడీకి అనుమతిచ్చి పరిశ్రమలు నడిపించుకోవాలని ప్రభుత్వమే చెప్పటం ఎంత వరకు సముచితమో ఆలోచించాలి. కార్మికులకు రోజువారీ వేతనం రూ.178 ఇస్తే సరిపోతుందని మోడీ సర్కారు ప్రకటించింది. దీనిని సాకుగా చూపి యాజమాన్యాలు



వేతనాలు పెంచడం లేదు. బీజేపీపై రాజకీయ పోరులో గెలవాలంటే కేసీఆర్‌కు కార్మికవర్గం మద్దతు అవసరం. దీన్ని ఆయన గుర్తించాలి. కోటిమంది కార్మికులకు మేలు చేసే జీవోలను విడుదల చేయాలి. లేనిపక్షంలో ఐక్య పోరాటాలు చేస్తాం.

ప్రభుత్వ రంగ సంస్థల మీద కేంద్రం దాడి ప్రభావం తెలంగాణ మీద ఏ విధంగా ఉంది?

ఆ ప్రభావం తెలంగాణపై కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. సింగరేణి ప్రయివేటీకరణపై కేంద్రం కన్ను పడింది. ఇప్పటికే హైదరాబాద్‌లో, దాని చుట్టుపక్కల ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఆర్డర్లు తగ్గాయి. కేంద్రంలోని మోడీ సర్కారు అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ల మేలు కోసం పనిచేస్తున్నది. ఈ విధానాలు దేశ భవిష్యత్తుకే ప్రమాదకరం. డీఆర్‌డీఓ, మెదక్‌లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ధ్వంసం అవుతున్నది. ప్రభుత్వ రంగం ధ్వంసం కావడమంటే సామాజిక న్యాయం దెబ్బతిన్నట్టే. ఆర్థిక స్వావలంబన కూడా దెబ్బతింటుంది. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడమంటే ప్రజల ఆస్తులను కాపాడుకోవడమే. నిజమైన దేశ భక్తులంతా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు ముందుకు రావాలి.

రాష్ట్రంలో వలస కార్మికుల పోరాటాల పరిస్థితేంటి?

వలస కార్మికుల బతుకులు దుర్భరంగా ఉన్నాయి. తెలంగాణలో పరిశ్రమలు, నిర్మాణరంగం, వ్యవసాయ రంగంలోని తీరుతెన్నులను పరిశీలిస్తే అన్ని రకాల పనుల్లోనూ వలస కార్మికులు కనిపిస్తున్నారు. చివరకు సేవా రంగాల్లోనూ విస్తరించారు. ప్రత్యేకంగా హిందీ పాలిత ప్రాంతాల నుంచి ఈ వలసలెక్కువగా ఉన్నాయి. వారి నివాస ప్రాంతాలు చాలా దుర్భరంగా ఉంటున్నాయి. అతితక్కువ వేతనా లతో దీనావస్థల్లో జీవనం గడుపుతున్నారు. తీవ్ర దోపిడీకి గురవుతున్నారు. యాజమాన్యాలు వారిని కార్మిక సంఘాలవైపు కూడా చూడనివ్వడం లేదు. చేరనియ్యటం లేదు. వారిని ఆర్గనైజ్ చేయడంలో భాష ఒక సమస్యగా మారింది. వలస కార్మికులను సంఘటితం చేయడంలో సీఐటీయూకృషి మరింత పెరగాల్సిన అవసరం ఉంది.

మేడే సందర్భంగా కార్మికులకు మీరు ఇచ్చే సందేశం ఏంటి?

బీజేపీ ప్రభుత్వం ఉన్న కార్మిక చట్టాలను తొలగిస్తున్నది. పోరాటం చేయకుంటే హక్కులు నిలబడని పరిస్థితి. హక్కుల కోసం పోరాడటమే మేడే స్ఫూర్తి. రాబోయే రోజుల్లో కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా కార్మికులు సంఘటితం కావాలని పిలుపునిస్తున్నాం. శ్రమదోపిడీకి వ్యతిరేకంగా మరిన్ని పోరాటాలు రావాలి. బీజేపీ ప్రజల మధ్య మతం ప్రాతిపదికన చీలికలు తెస్తున్నది. దీని ప్రభావం కార్మికవర్గంపైనా ఉంది. మరోవైపు లేబర్ కోడ్‌లతో కార్మికుల హక్కులను హరిస్తున్నది. అందుకే బీజేపీని ఓడించాలి. రాబోయే కాలంలో రాజకీయంగానూ కార్మికులు ఆలోచించాలి. దేశ సంపదను, లౌకికతత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి. దీనికన్నింటికీ కార్మికుల ఐక్యపోరాటాలే శరణ్యం.

దేశభవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టే దుశ్చర్యలు



8 గంటల పనివిధానం కోసం యాజమాన్యాలకు వ్యతిరేకంగా చికాగో నగరంలో కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేశారు. ఆనాడు పోలీసుల కాల్పుల్లో మరణించిన కార్మికుల నెత్తురుతో తడిసిన జెండానే ఎర్రజెండా. మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులు ముందుకు సాగాలి. స్వాతంత్ర్యానికి ముందే పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తున్నది. మోడీ సర్కారు 44 కార్మిక చట్టాలను సమూలంగా మార్చేసి పెట్టుబడిదారులకు, యాజమాన్యాలకు అనుకూలంగా విధానాలు తీసుకొస్తున్నది. కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తున్నది. నాలుగు కోడ్‌లను వెంటనే రద్దు చేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి. కార్పొరేట్ల కోసం జాతీయ బ్యాంకులను కుదించడం, కేంద్ర ప్రభుత్వ సంస్థలను అమ్మేయడం వంటి చర్యలకు మోడీ సర్కారు పాల్పడుతున్నది. దేశ భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టే ఇలాంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలి. మోటారు రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఒక సమగ్ర చట్టం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల పట్ల వివక్ష చూపుతున్నది. లక్షలాది మంది కార్మికులకు లబ్ది చేకూర్చే కనీస వేతనాల జీవోలను కేసీఆర్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. అసంఘటిత, సంఘటిత రంగాల్లో కార్మికుల హక్కుల కోసం పోరాడుతాం.

- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బాలరాజ్


నాలుగు లేబర్ కోడ్లను నిలిపేయాలి



ప్రాణత్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను కాలరాసే అధికారం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి లేదు. రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులను కాలరాయడానికి వారెవ్వరు? కార్మిక వర్గ హక్కులను అణచాలని చూస్తే కార్మికవర్గ పోరాటాలు కూడా అంతే తీవ్ర స్థాయిలో వస్తాయి. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలి. రాష్ట్ర సర్కారు కూడా కార్మికుల పట్ల చిన్నచూపే చూస్తున్నది. షెడ్యూల్ పరిశ్రమల జీవోలను విడుదల చేయడంలో తాత్సారం చేస్తున్నది. కాంగ్రెస్ హయాంలో విడుదల చేసిన జీవోలే అమలవుతున్నాయి. వెంటనే కొత్త జీవోలను తీసుకొచ్చి కనీస వేతనాలను అమలు చేయాలి. వ్యవసాయ, గ్రామీణ, పారిశ్రామిక కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలి. ప్రత్యేక చట్టం ద్వారా కనీస వేతనాలకు భద్రత కల్పించాలి. మేడే స్ఫూర్తితో కార్మికులు మరింత చైతన్యమై తమ హక్కుల కోసం పోరాటాల్లోకి రావాలి.



- ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ.చంద్రశేఖర్



బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలి

- రెజ్లర్లు వినేశ్, సాక్షి, బజరంగ్ డిమాండ్
- జంతర్‌మంతర్ వద్ద ఎనిమిదో రోజు రెజ్లర్ల దీక్ష

భారత అగ్రశ్రేణి రెజ్లర్ల ఆందోళన ఎనిమిదో రోజుకు చేరుకుంది. భారతీయ జనతా పార్టీ (బిజెపి) పార్లమెంట్ సభ్యుడు, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్‌ఐ) అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని జంతర్‌మంతర్ వద్ద దీక్షలో రెజ్లర్లు వినేశ్ ఫోగట్, సాక్షి మాలిక్, బజరంగ్ పూనియా డిమాండ్ చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్‌భూషణ్‌ను ప్రశ్నించటం మానేసి.. బిజెపి నాయకులు బాధిత రెజ్లర్లపైనే నిందలు వేసే పనిలో నిమగ్నమయ్యారు.

నవతెలంగాణ-న్యూఢిల్లీ



విద్యుత్ సరఫరా నిలిపివేశారు, నీటి సరఫరా తీసివేశారు. సాధన చేసేందుకు అవసరమైన మ్యాట్లను తీసుకురాకుండా అడ్డుకున్నారు. బ్యారికేడ్లను అడ్డంగా నిలిపి ఉంచి.. మల్లయోధులను అసౌకర్యానికి గురి చేశారు. అయినా.. మల్లయోధులు ఏమాత్రం వెనక్కి తగ్గటం లేదు. ఓ మైనర్ సహా ఏడుగురు మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధింపులకు గురిచేసిన భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపీ, భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని ఉద్యమం ఉధృతం చేశారు. న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద రెజ్లింగ్ క్రీడాకారుల ఆందోళన ఆదివారం నాటికి ఎనిమిదో రోజుకు చేరింది. సుప్రీంకోర్టు ఆదేశంతో బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై ఢిల్లీ పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినా.. ఈ కేసులో ఢిల్లీ పోలీసుల నుంచి ఎటువంటి పురోగతి లేదు. దీంతో బిజెపి ఎంపీని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని రెజ్లర్లు డిమాండ్ చేస్తున్నారు.

బిజెపి నేతలూ మద్దతు ఇవ్వచ్చు!

భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకులు, అధికార పార్టీ అనుకూల మీడియా రెజ్లర్ల ఆవేదన పట్టించుకోకుండా.. రెజ్లర్లకు ఎవరు మద్దతు పలికినా ఓవరాల్‌గా ఉద్యమానికే రాజకీయ రంగు పులిమే పనిలో బిజీగా ఉన్నారు. జనవరిలో రెజ్లర్లు జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేశారు. కానీ ఏ రాజకీయ నేపథ్యం ఉన్నవారికి నిరసనలో భాగం కానివ్వలేదు. దిగ్గజ బాక్సర్ విజేందర్ సింగ్ మద్దతు ఇచ్చేందుకు వచ్చినా.. సున్నితంగా తిరస్కరించారు. తాజాగా, కేంద్ర ప్రభుత్వం, కేంద్ర క్రీడాశాఖ సహా ఢిల్లీ పోలీసులు రెజ్లర్లను లైంగికంగా వేధించిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను కాపాడేందుకు ప్రయత్నిస్తుండటంతో మల్లయోధులు నిరసన దీక్షను మరో స్థాయికి తీసుకెళ్లారు. ఈ సారి రైతుల నుంచి మహిళల వరకు ఎవరు మద్దతిచ్చినా సాదరంగా స్వాగతిస్తున్నారు. రాజకీయ నేతల మద్దతుతో రెజ్లర్ల ఉద్యమం రాజకీయ లక్ష్యాలతో కూడుకున్నది కాబోదని.. మా లక్ష్యం బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయటమేనని రెజ్లర్లు స్పష్టం చేశారు. 'మూడు నెలల క్రితం ఇదే జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేశాం. రాజకీయ నేతలను దీక్ష వద్దకు అనుమతించలేదు. కేవలం రెజ్లింగ్ సమాఖ్య సమస్యగానే పరిగణించి పోరాడాం. కానీ ప్రభుత్వం ఎటువంటి పరిష్కారం చూపలేదు. మూడు నెలలు ముగిసినా.. ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అందుకే మళ్లీ జంతర్‌మంతర్ వద్దకు రావాల్సి వచ్చింది. బాధిత రెజ్లర్లకు అండగా నిలిచేందుకు, మద్దతు ఇచ్చేందుకు రాజకీయ పార్టీల నాయకులు వస్తున్నారు. మాకు ఎటువంటి రాజకీయ ఉద్దేశాలు లేవు. బిజెపి నాయకులు కూడా వచ్చి మాకు మద్దతు తెలపవచ్చు. వాళ్లను కూడా మేము సాదరంగా స్వాగితిస్తాం. న్యాయ పోరాటం మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతామని' వినేశ్ ఫోగట్ పేర్కొంది.

రాజకీయ నేతలే నడుపుతున్నారు

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలపై స్పందించకుండా ఇన్నాండ్లు మౌనంగా ఉండిపోయిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్.. మల్లయోధులకు మద్దతుగా రాజకీయ నాయకులు రావటంతో రెజ్లర్ల ఉద్యమాన్ని నడిపిస్తున్నదే రాజకీయ నాయకులేనని బ్రిజ్‌భూషణ్ విమర్శలు గుప్పించారు. రెజ్లర్ల ఆందోళనను పక్కదోవ పట్టించేందుకు మీడియా ముందుకొచ్చి రాజకీయ నాయకుల మద్దతుపై ప్రశ్నించారు. 'ఈ పోరాటం ఇప్పుడు అథ్లెట్ల చేతుల్లో లేదు. రాజకీయ నాయకులు నడిపిస్తున్నారు. రెజ్లర్లు ఆందోళనకు దిగిన తొలి రోజు నుంచే నేను దీని వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని అనుమానించాను. అథ్లెట్ల ఆందోళనను కాంగ్రెస్ ఇతర రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయి. ఆందోళన చేస్తున్న రెజ్లర్లది రాజకీయ లక్ష్యమే కానీ నా రాజీనామా కాదు' అని బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ అన్నారు. రెజ్లింగ్ క్రీడాకారులు న్యాయం కోసం పోలీసులు, న్యాయస్థానాలను ఆశ్రయించాలి కానీ ఇలా జంతర్‌మంతర్‌లో కూర్చోవటం కాదు. ఈ విషయంలో న్యాయస్థానం ఏం తీర్పు ఇచ్చినా శిరసావహించేందుకు సిద్ధంగా ఉన్నానని బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ వ్యాఖ్యానించారు.



ఇక ఆదివారం జంతర్‌మంతర్ ఆందోళన చేస్తున్న రెజ్లింగ్ క్రీడాకారులకు రాజకీయ, ప్రజాసంఘాల నాయకుల మద్దతు వెల్లువెత్తింది. భీమ్ ఆర్మీ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్, రాబర్ట్ వాద్రా సహా తదితరులు సంఘీభావం తెలిపారు. లైంగిక వేధింపుల అంశంలో ప్రధాన మంత్రి, కేంద్ర ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ బాధిత రెజ్లర్ల పక్షాన కాకుండా, అధికార బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ పక్షాన ఉన్నారని సంఘీభావం తెలుపుతూ నేతలు ఆరోపించారు.

ఆర్థిక వ్యవస్థ మూలస్తంభాలను మోడీ సర్కారు కూల్చేస్తున్నది



ప్రభుత్వ రంగ సంస్థలు మన దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవటానికి ఎంతో దోహద పడ్డాయి. సామాజిక న్యాయం జరగటానికీ ఉపయోగ పడ్డాయి. మూలస్తం భాల్లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్లకు అమ్మేస్తున్నది. ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరం. అనేక పోరాటాల ఫలితంగా పారిశ్రామిక వివాదాల చట్టం మొదలుకొని కార్మిక, ఉద్యోగుల హక్కుల కోసం 44 కార్మిక చట్టాలు వచ్చాయి. నేడు వాటిని బీజేపీ సర్కారు నాలుగు కోడ్లుగా మార్చి కార్మికులు, ఉద్యోగుల హక్కులను హరిస్తున్నది. మేడే అంటేనే 8 గంటల పనివిధానాన్ని సాధించుకున్న దినం. నేడు మోడీ సర్కారు దానికి తూట్లు పొడిచి 12 పని దినాన్ని పార్లమెంట్‌లో ఆమోదించింది. బీజేపీ పాలిత రాష్ట్రాలు దీన్ని అమలు చేస్తున్నాయి. కార్మిక సంక్షేమం కోసం అనేక పథకాలను గత కేంద్ర ప్రభుత్వాలు తీసుకొచ్చాయి. అందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా స్పష్టంగా ఉండేది. మోడీ సర్కారు వచ్చాక కొంత అమౌంట్ ఇచ్చి మిగతాదంతా రాష్ట్రాలే భరించాలనే నెపంతో భారం మోపుతున్నది. ఇది దుర్మార్గం. సింగరేణిని అదానీకి కట్టబెట్టే కుట్రకు పూనుకున్నది. మేడే స్ఫూర్తితో మోడీ సర్కారు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుతాం.

భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబుయాదవ్


మేడే స్ఫూర్తితో పోరాడుతాం



కార్మిక వర్గానికి కనీస వేతనాల పెంపు, సామాజిక భద్రత, పనిగంటల తగ్గింపు కోసం మేడే స్ఫూర్తితో పోరాడుతాం.1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని కోసం కార్మికవర్గం పోరాడి విజయం సాధించింది. ఎంతో మంది కార్మికులు తమ రక్తాన్ని ధారపోశారు. వారి పోరాట ఫలితంగానే 8 గంటల పనివిధానం ఇన్నేండ్లు అమలైంది. నేటి కాలంలో కార్మిక వర్గం నాలుగు గంటలు పనిచేస్తే చాలు బతకగలిగేలాగా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం నేడు అందుబాటులో ఉంది. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 12 గంటల పనిని అమలు చేసి యజమాన్యాలకు అధిక లాభాలు గడించి పెట్టేందుకు తహతహలాడుతున్నాయి. 24 గంటలు దుకాణాలు, షాపులు తెరుచుకోవచ్చనే నిబంధనలు తీసుకురావడం ఈ సభ్య సమాజానికే సిగ్గుచేటు. పాలకవర్గాలు నిస్సిగ్గుగా పారిశ్రామికవేత్తలకు, కంపెనీ యాజమాన్యాలకు సేవ చేసే లక్ష్యంతో అనేక సంస్కరణలు తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కార్మిక వర్గం హక్కుల భద్రత కోసం, మెరుగైన జీవితాల కోసం కార్మికులు పెద్ద సంఖ్యలో పోరాటాల్లోకి రావాలి.

- కె.సూర్యం, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్‌లు




'మోడీ 2014లో అధికారం చేపట్టిన తర్వాత కార్మికవర్గం మీద దాడిని ముమ్మరం చేశారు. కార్మికుల హక్కులను హననం చేశారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాయడంలో భాగంగానే నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చారు. బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఈ దేశ కార్మికవర్గానికి భంగం కలిగేలా నిబంధనలు రూపొందించారు. పోరాడి సాధిం చుకున్న చట్టాలను కార్పొ రేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తు న్నారు. లేబర్ కోడ్‌ల ప్రకారం యూనియన్లను ఏర్పాటు చేసుకునే హక్కు లేదు. సమ్మె చేసే హక్కు కూడా లేదు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు భరోసా లేదు. సామాజిక భద్రత లేకుండా పోతుంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎనిమిది గంటలకు బదులుగా 12 గంటల పనివిధానాన్ని అమలు చేస్తున్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలకు సంపూర్ణమైన అధికారాలిచ్చారు. ఇవన్నీ అత్యంత ప్రమాదకరం. లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి. ప్రభుత్వరంగాన్ని పరిరక్షించాలి. తెలంగాణలోనూ కార్మికవర్గ వ్యతిరేక విధానాలనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. 74 షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాల జీవోను సవరించి అమలు చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించాలి.

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్



మోడీ నిర్బంధాన్ని ప్రతిఘటించాలి



కార్మికుల హక్కులు, స్వేచ్ఛ, సౌకర్యాలు, సమానత్వం, ఓటు హక్కు, దోపిడీ, పీడన, అణిచివేత, అన్యాయాలు, నిర్బంధం, నిరంకు శత్వం, నిరాదరణ అనేక సామాజిక అణిచివేతల నుంచి పుట్టిందే మేడే. బానిస బతుకుకు అంతిమ గీతం ఆలపించి గొంతెత్తిన రోజు మేడే. కార్మిక, కర్షక నవశక్తులకు కొత్త శక్తి అందించిన రోజు మేడే. చికాగో పోరాట వీరుల రక్తంతో ఎగిరిన పోరాట ఎర్రజెండా పీడిత కార్మిక వర్గానికి దిశా నిర్దేశాన్నిచ్చింది, అండగా నిలిచింది. ఎనిమిది గంటల పని విధానం నుంచి అనేక హక్కులను, చట్టాలను సాధించిపెట్టింది మేడే. పోరాడి సాధించుకున్న ఈ హక్కులను, చట్టాలను, స్వేచ్ఛను, సౌకర్యాలను మోడీ ప్రభుత్వం హరించివేస్తున్నది. 137వ మేడే స్ఫూర్తితో కాంట్రాక్టీకరణ, ఔట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల రెగ్యులరైజేషన్ కోసం కొట్లాడాలి. నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం ఉద్యమించాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలి. కార్మిక వర్గ ఐక్యతను కాపాడాలి.

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్థన్

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886

కార్మికుల త్యాగఫలమే మేడే

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి

అమెరికాలోని చికాగో నగరంలో పని గంటల తగ్గింపు కోసం పోరాటాలు చేసి అసువులు బాసిన కార్మికుల రక్తంతో తడిసిన జండా ఎర్రజెండా. నాటి అమరవీరుల త్యాగం స్మారకార్థం ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న దినోత్సవం మే డే ఈ సందర్భంగా సీఐటీయూ యాదాద్రి జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం నవ తెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాలో సీఐటీయూ బలం ఏమిటి?

జిల్లాలో 11450 మంది కార్మికులు సభ్యత్వం కలిగిన పెద్ద సంఘం సిఐటియు అని పేర్కొన్నారు. 17 మండలాలలో నాలుగు మున్సిపాలిటీలలో సిఐటియు కమిటీలు ఉన్నాయన్నారు. హమాలి, భవన నిర్మాణం రవాణా రంగం , ప్రభుత్వ స్కీం లలో పనిచేసే అంగన్వాడి, ఆశాలు, పశుమిత్ర, గ్రామపంచాయతీ, వీఆర్ఏలు సంఘాలు,జిల్లా లో బలంగా పనిచేస్తున్నాయి.

బలహీనతలు ఏమిటి ఎలా అధిగమిస్తారు?

జిల్లాలోని పారిశ్రామిక వాడల్లో అత్యధికంగా వలస కార్మికులు పనిచేస్తున్నారు.వారితో కార్మిక సంఘం ఏర్పాటు చేయలేక పోతున్నాం. వారిలో ఐక్యత లేకపోవడంతో యాజమాన్యం చాలీచాలి వేతనాలు ఇస్తున్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం లేదు. వలస కార్మికులను స్థానిక కార్మికులను సంఘటిత పరిచి ఉద్యమాలవైపు వచ్చేటట్లు చేస్తాం. కార్మికులను ఐక్యంగా ఉండే విధంగా కృషి చేయవలసి ఉంది.



మేడే ఎలా నిర్వహిస్తున్నారు.?

జిల్లా లో వారం రోజులపాటు మేడే వారోత్సోవలను నిర్వహిస్తాం. వివిధ కేంద్రాలలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆట,పాట, నృత్యం లాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తాము. నూతనంగా 50 జండా దిమ్మెలను నూతనంగా కార్మికులు నిర్మించారు. గ్రామాలు పారిశ్రామిక వార్డులలో తోపాటు మున్సిపల్ ప్రతి వార్డుల్లో జండాలు ఎగిరేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. జిల్లా కేంద్రంలో వారోత్సవాల్లో ముగింపు పురస్కరించుకొని భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు.

కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు?

2014లో అధికారంలోకి వచ్చిన మోదీ బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసింది. నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి కార్మికుల కంటే యాజమాన్యాలకు మరింత ఉపయోగపడే విధంగా ఆ చట్టాలు ఉన్నాయి. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటలు పని స్థానంలో 12 గంటలు చేసే విధంగా యాజమాన్యాలకు అనుగుణంగా చట్టాలు కేంద్రం చేసింది. కేంద్రము, రాష్ట్రము ప్రభుత్వ బడ్జెట్లో కార్మికుల సంక్షేమంకోసం ఏరకమైన నిధులు కేటాయించలేదు. 2019లో నూతన మోటార్ వాహన చట్టం ప్రమాదకరంగా మారింది. వాహన కార్మికులపై అధిక అపరాధ రుసుము లాంటి దుర్మార్గమైన నిబంధనలు తీసుకరావడంతో ఆ రంగం నుండి కార్మికులు తప్పు కుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులు ఒక వెయ్యి ఐదు కోట్లు దారి మళ్ళించారని వాటిని వెంటనే తిరిగి ఇవ్వాలని కోరారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల వెల్ఫేర్ ను ప్ర భుత్వం మర్చిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము స్కీం వర్కర్లకు కరోనా సమయంలో కేంద్రం ఇచ్చిన ఇన్సెంటివ్లను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు. వాటిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో 73 షెడ్యూల్ పరిశ్రమలు ఉన్నాయని వాటిలో ఐదు షెడ్యూల్ పరిశ్రమలకు మాత్రమే 2012 నుండి కనీస వేతనాలు ఇస్తున్నారని మిగతా పరిశ్రమలలో కనీస వేతనం జీవో ఇవ్వలేదు. కనీస వేతన చట్టాన్ని పెంపుదల చేయాలి.

జిల్లాలో చేసిన ఉద్యమాలు ఫలితాలు?.

యాదాద్రి భువనగిరి జిల్లాలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు అనేక ఉద్యమాలు నిర్వహించాము. గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యమం, చౌటుప్పల్ ప్రతిష్ట కార్మికులకు సమ్మె చేస్తే ప్రభుత్వంలో కదలిక వచ్చింది. రాష్ట్ర కార్మిక మంత్రి మల్లారెడ్డి కార్మికులు చేస్తున్న సమ్మె వద్దకు వచ్చి చర్చించారు. బీబీనగర్ మండలంలోని ఎస్ వి జి పరిశ్రమలో కరోనా సమయంలో లీవ్ వేతనాలు ఇవ్వాలని 56 రోజులు సమ్మె చేయడంతో కార్మికులకు వేతనాలు యాజమాన్యం అందజేశారు . బీడీ కార్మికులు ఇతర భవన నిర్మాణ కార్మికుల వేతనాలు పెంచే విధంగా కృషి చేశాం. సంఘటిత,అ సంఘటిత రంగాలలో పని చేస్తున్న కార్మికులందరి ఆరోగ్య బీమా, ప్రమాద బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి జిల్లాలో మే డే కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కల్లూరి మల్లేశం కోరారు.

సారూ మా వడ్లు ఎందుకు కొనరు..?

- అక్కినపల్లిలో నిలిచిన ధాన్యం కొనుగోలు
- అధికారులు వస్తున్నారు.. పోతున్నారు..?
- భయపెట్టిస్తున్న వర్షాలు.. ఆందోళన చెందుతున్న రైతులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రకృతి వైపరీత్యాలు చోటుచేసుకోకముందే రైతులకు నష్టం వాటిల్లకుండా ముందస్తుగా ధాన్యాన్ని కోయించడం, కొనుగోలు చేయడం వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ క్షేత్రస్థాయి అధికారుల తీరుతో ప్రభుత్వ లక్ష్యం నీరు కారుతుంది. ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న సంఘటన మండల పరిధిలోని అక్కినపల్లి గ్రామంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో చోటుచేసుకుంది. గత 15 రోజుల క్రితం కొనుగోలు ప్రారంభించి 12 లారీల ధాన్యాన్ని మిల్లులకు పంపించి వారం రోజులుగా కొనుగోలు నిలిపివేసిన సంఘటన రైతులకు ఆందోళన కలిగిస్తుంది. ఐకెపి కేంద్రంలో సుమారు 15,000 క్వింటాళ్ల ధాన్యం ఈ కేంద్రానికి వచ్చింది.

అక్కినపల్లిలో నిలిచిన ధాన్యం కొనుగోలు

మండలంలో మూసి పరివాహ ప్రాంతం ఎక్కువగా ఉన్న గ్రామం అక్కెనపల్లి ఈ గ్రామంలో సుమారు 20వేల క్వింటాళ్ల ధాన్యము సాగు అవుతుంది. ఈ గ్రామంలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఐకెపి ద్వారా కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభించిన మూడు రోజుల్లో వేగంగా ధాన్యాన్ని మొదట ఐదు లారీలు తర్వాత మూడు లారీలు మరో దఫా రెండు లారీలు ఇలా మొత్తం 12 లారీల ధాన్యాన్ని 15 రోజుల్లో పంపించారు. గత వారం రోజులుగా కనీసం ఒక గింజను కూడా తూకం వేయడం జరగలేదు. ఇప్పటివరకు 3000 క్వింటాళ్లు కొనుగోలు జరిగాయి. ఇప్పటికీ మార్కెట్లో నిల్వ ఉన్న రాశులు 65, సుమారుగా 12 వేల క్వింటాళ్లు ఉంటుంది. మార్కెట్ ప్రారంభించి 15 రోజులు అయిన

ఇప్పటివరకు మిల్లుకు పంపించిన లారీలు 12 మాత్రమే దిగుమతి చేశారు. ఇప్పటివరకు మిల్లుకు పంపిన ధాన్యం 3500 క్వింటాళ్లు ఇంకా మిల్లుకి టాగ్ కావలసిన ధాన్యం 12,000 క్వింటాళ్లు. 1300 బస్తాలు తూకం వేసి వారం రోజులు లారీలకు ఎక్కించకుండా కొనుగోలు కేంద్రంలోనే ఉంచి రైతుల ఒత్తిడితో ఎట్టకేలకు ధాన్యాన్ని దిగుమతి



చేశారు.

అధికారులు వస్తున్నారు.. పోతున్నారు.?

ధాన్యం కొనుగోలు చేయడం లేదని అక్కడ పల్లి అక్కినపల్లి గ్రామంలో రైతులు ఆందోళన చేస్తూ అధికారులకు ఫిర్యాదులు అందడంతో స్థానిక తహసిల్దార్ మండల వ్యవసాయ అధికారి మహిళా సమాఖ్య సహాయ ప్రోగ్రాం అధికారి జిల్లాస్థాయి అధికారులు రావడం ధాన్యాన్ని పరిశీలించడం జరుగుతుంది. రైతులు మెరుగైన ధాన్యాన్ని తూకం వేసే విధంగా శుభ్రం చేయాలని చెప్పడం వెళ్లడం మాత్రమే చేస్తూ ఉండడంతో కొనుగోలు నిలిపివేయడంతో ధాన్యాన్ని సర్దిపై చేయాల్సిన వ్యవసాయ విస్తరణ అధికారితో వాగ్ వివాదం చేసుకోవడంతో చేసేది లేక అధికారి కన్నీరు పెట్టుకొని వెళ్లిన సంఘటన సైతం చోటుచేసుకుంది. అధికారులు వస్తూ పోతూ కొనుగోలు చేయకపోవడంతో సమస్య పరిష్కారం జరగడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భయపెట్టిస్తున్న వర్షాలు.. ఆందోళన చెందుతున్న రైతులు

వరి కోతలు చేయకముందు వడగండ్ల వర్షం వచ్చి రైతులకు కన్నీరు పెట్టించింది. దాదాపు అక్కనపల్లి గ్రామం పరిధిలో సగం వరకు ధాన్యం రాలిపోయింది. వరి కోతలు కోసి మార్కెట్‌కు తరలించి, కొనుగోలు ప్రారంభించగానే వర్షాలు ఒకవైపు అధికారుల నిర్లక్ష్యం మరోవైపు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ధాన్యాన్ని శుభ్రం చేయడం లేదని దీంతో మిల్లర్లు కొనుగోలు చేసేందుకు ఇబ్బందులు పెడుతున్నట్టు ఐకెపి అధికారులు వాపోతున్నారు. ఇదే విషయంపై పదేపదే రైతులకు చెప్పినప్పటికీ రైతులు సహకరిస్తాలేరని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే కొనుగోలు కేంద్రంలో ఐకెపి. కొనుగోలు కమిటీకి అక్కడున్న హమాలీలకు సమన్వయం లేకపోవడంతో కొనుగోలు కూడా నత్త నడకన సాగుతుంది.

సారూ మా వడ్లు ఎందుకు కొనరు.?

అక్కినేపల్లి రైతు చేకూరి పద్మ



మండల వ్యాప్తంగా ఐకెపి పిఏసిఎస్ ద్వారా 19 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వేగంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న క్రమంలో అక్కినపల్లి ఐకెపి కేంద్రంలో మా ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయరని అక్కినపల్లి రైతు చేకూరి పద్మ ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు. ప్రతిరోజు మార్కెట్‌కు రావడం ధాన్యాన్ని పరిశీలించడం సాయంత్రం వరకు ఇక్కడే ఉండడం చేస్తున్నాం.

వృధాగా ఉన్న ధాన్యం శుభ్రం చేసే యంత్రం..

రైతులు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను ఏ గ్రేడ్ ధాన్యము కేంద్రంలో కొనుగోలుకు తీసుకొచ్చే విధంగా వేల రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వం నుంచి సరఫరా చేసిన



ధాన్యం శుభ్రం చేసే యంత్రము కేంద్రంలో వృధాగా ఉంది. త్రీఫేస్ కరెంటు సౌకర్యం లేకపోవడం వలన ఉపయోగంలోకి రావడం లేదు అని కొనుగోలు కమిటీ సభ్యులు పేర్కొంటున్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

బెక్కంటి శంకర్, అక్కినేపల్లి రైతు

మండలంలోని ఇతర గ్రామాల్లోఐకెపి పిఎసిఎస్ కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం మాదిరిగానే సైతం అక్కిని పల్లి ఐకెపి కేంద్రంలో ధాన్యం కొనుగోలు వేగాంతం చేయాలి. కేంద్రంలో కనీస సౌకర్యాలు కూడా లేవు దీంతో ఇబ్బందులు ఎ దుర్కొంటున్నాం.



రోజు వడ్లు ఆరబోస్తున్నాం

వంగూరి సుజాత(రైతు)

పది ఎకరాల్లో పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకానికై అక్కేన పల్లి ఐకెపి కేంద్రంలో అమ్మకానికి తీసుకొచ్చాం కొనుగోలు నత్త నడకన సాగుతుండడంతో వర్షాలకు ధాన్యం తడిచి ప్రతిరోజు వడ్లు ఆరబోసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులకు సరిపడా సౌకర్యాలు కూడా లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

లారీల సమస్య వేధిస్తుంది

ఐకెపి ఎపిఎం దూదిమెట్ల శ్రీనివాస్

ఒకవైపు ప్రకృతి వైపరీత్యం వర్షం సూచనలు మరోవైపు లారీల సమస్య మిల్లర్లు కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో ఇబ్బందులు పె డుతుండడం ధాన్యం కొనుగోలు నత్తనడకన సాగుతుంది. రైతులు సకాలంలో నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావడంలో అధికారులకు సహకరించడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.


అర్వపల్లిలో...

మేడేను జయప్రదం చేయండి

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలో నేడు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం మండలకేంద్రంలో నిర్వహించనున్న మేడేను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు పోలేబోయిన లింగయ్య కోరారు.ఆదివారం ఆయన మండలకేంద్రంలో మేడే జయప్రదం కోసం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పోలేబోయిన మధుకర్, వల్లాలకోటి,నోముల సైదులు,చెనగానియోగానందం, సైదుల నర్సయ్య, దాసరి నర్సయ్య, మధుసూదన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ :ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా మే 1 నుండి 7వ తేదీ వరకు వాడవాడలా మేడే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ కోరారు.మండలంలోని దోసపహాడ్‌లో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ శాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.మేడే సందర్భంగా సూర్యాపేట జిల్లావ్యాప్తంగా నాలుగు నియోజకవర్గ కేంద్రాలలో వేలాదిమంది కార్మికులు, ప్రజలతో భారీ ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. పార్టీకి సంబంధం ఉన్న అన్ని గ్రామాలు, ఆవాసాలలో మేడే సందర్భంగా పార్టీ జెండాలను ఎగరవేయాలని కోరారు. మేడే ప్రాధాన్యతను వివరిస్తూ అన్ని , గ్రామాలలో సమావేశాలను నిర్వహించి కార్మికులను, పార్టీ కార్యకర్తలను మేడేకి సిద్ధం చేయాలని పార్టీ కార్యకర్తలను కోరారు.ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, కొండేటి రాములు, బోగరాజు సోమయ్య, కొండేటి అంజయ్య, చెన్ను రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్‌ను వీక్షించిన కనగాలనారాయణ

నవతెలంగాణ-అనంతగిరి

మండలంలోని 138వ పోలింగ్ బూత్‌లో బొజ్జగూడెంతండా స్టేజీ వద్దశక్తి కేంద్రం ఇన్‌చార్జి సాయికృష్ణ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన, ,అసెంబ్లీ కన్వీనర్ కనగాలనారాయణ హాజరై వార్డు ప్రజలతో కలిసి మన్ కీ బాత్‌ను వీక్షించారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొతురిరంగాచారి,బాలాజీనాయక్, వెలివోలు చిట్టిబాబు, కనగాల పుల్లయ్య,కోటేశ్వర్‌రావు,ఇంద్రజిత్, పాపోలు రాఘవులు, బీజేపీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

బొడ్రాయి పండుగ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఆదివారం బొడ్రాయి పండుగ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కడియం రామచంద్రయ్య ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల శోభారాణి, తిరుమలగిరి మండల అధ్యక్షులు వేల్పుల బంగార్రాజు, తొండ గ్రామఅధ్యక్షులు కన్నెబోయిన సోమయ్య, గ్రామశాఖ యూత్ అధ్యక్షులు వేల్పుల నరేష్, బూత్ అధ్యక్షులు గొడుగు ఏకస్వామి, వేల్పుల శ్రీనివాస్,ఏనుగుల గణేష్, కౌన్సిలర్ హనుమంతు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బాల సాహితీవేత్తగా బుచ్చిరెడ్డి

నవతెలంగాణ-చండూర్

చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డికి బాల సాహితీవేత్తగా గుర్తింపు లభించింది. ప్రపంచ తెలుగు బాల సాహితీవేత్తల పరిచయాలతో కూడిన "బాల సాహితీ శిల్పులు" సంకలన గ్రంథంలో బుచ్చిరెడ్డికి చోటు లభించినట్లు గ్రంథకర్త పైడి మర్రి రామకృష్ణ తెలిపారు. బాల సాహిత్యానికి బుచ్చిరెడ్డి చేస్తున్న కృషికి నల్లగొండ జిల్లా నుంచి ఎంపికైనట్లు తెలిపారు. బుచ్చిరెడ్డి బాలల కోసం గత 15 సంవత్సరాల నుండి 300 పైగా కథలు, గేయాలు, కవితలు రాశారు. మొలకలు అనే పేరుతో పిల్లల కథల పుస్తకం రాశారు. బాల సాహితీవేత్తగా గుర్తించడం పట్ల కవులు రచయితలు, ఉపాధ్యాయులు , విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.



కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

- కనీస వేతనాలు అమలు చేయని వైనం
- చట్టాలున్నా కాగితాలకే పరిమితం
- కష్టజీవుల పండుగ మేడే
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

పొట్టకూటి కోసం పలుగు పారలెత్తి చెమటను చిందించిన శ్రమజీవులకు పండుగ రోజే మేడే అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మేడే సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు.దోపిడీదారుల దురాగతాలకు వ్యతిరేకంగా శ్రామికులు పిడికిలెత్తిన రోజు మేడే అని పేర్కొన్నారు.హక్కుల కోసం పోరాటాన్ని మరింత శక్తివంతం చేసేందుకు కార్మికవర్గం నినదించిన రోజు మేడే అని తెలిపారు.ఎనిమిది గంటల పని చేయించుకోవాలని అమెరికాలోని చికాగో నగరంలో 1886 మే 1న జరిగిన కార్మిక వర్గ ప్రదర్శనపై ప్రయివేట్ యాజమాన్యాల ప్రోద్బలంతో ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించిందన్నారు.ఆ పోరాటంలో ఎంతో మంది కార్మికులు ప్రాణాలర్పించారని,ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైందని, అ రక్తంలో తడిసిన గుడ్డని ఎర్రజెండాగా కార్మికులు ఎగరవేశారని వివరించారు. అప్పటి నుండి ప్రతిఏడాది మే 1న కార్మిక దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు.పోరాడి కార్మికులు సాధించుకున్న హక్కులు నేడు పెట్టుబడిదారులు, వారి తొత్తులుగా పనిచేస్తున్న పాలకవర్గాల కబంధహస్తాలలో నలిగి పోతున్నాయని విమర్శించారు.శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనేలేదని మహాకవి శ్రీశ్రీ అన్నారని పేర్కొన్నారు.ఈ రోజుల్లో ప్రపంచంలో కష్టజీవుల శ్రమకు సరిపడా వేతనం ఇచ్చే యాజమాన్యాలు లేవని తెలిపారు.శ్రమ చేసినవారికి హక్కులు కల్పించే పాలకులు లేరన్నారు.వారికి అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు కూడా కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయని ధ్వజమెత్తారు.రాజ్యాంగం కార్మికులకు ఎన్నో చట్టాలను కల్పించినప్పటికీ ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత కార్మికులతో వెట్టి చేయించుకుంటున్నాయని కూలి పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అనేకసార్లు ఆందోళన చేసినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.లక్షలాది మంది అసంఘటిత,సంఘటిత రంగ కార్మికులు జిల్లాలో పని చేస్తున్నారని చెప్పారు. మున్సిపాలిటీలలో 800 మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారని వారికి నెలకు రూ.8 వేలు మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని,రూ.12 వేల వేతనం చెల్లించాలని జీవో వచ్చినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు.అదేవిధంగా నాలుగు వేల మంది భవన నిర్మాణ కార్మికులు, 3వేల మంది పేయింటర్లు, 5 వేలకు పైగా హమాలీలు, నాలుగు వేలమంది అంగన్వాడీలు, 3500 మంది మధ్యాహ్నం భోజన కార్మికులు, రెండు వేల మంది ఆశావర్కర్లు జిల్లాలో పని చేస్తున్నారని వివరించారు.సంఘటిత కార్మికులు కొన్ని హక్కులు పొందుతున్నా అసంఘటిత రంగ కార్మికులు మాత్రం అభద్రతాభావంతో పని చేస్తున్నారని చెప్పారు. ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు వెట్టి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో మాత్రం రోజూవారీ కూలీల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. 2004లో కేంద్రంలో యూపీఏ-1 ప్రభుత్వం ఏర్పాటు అయినప్పుడు అసంఘటిత రంగ కార్మికులను గుర్తించి, రెండోసారి అధికార పగ్గాలు చేపట్టిన యూపీఏ ప్రభుత్వం దాని ఊసే ఎత్తలేదన్నారు.అదేవిధంగా ఎన్డీఏ ప్రభుత్వం సైతం అదే బాటలో నడుస్తుందన్నారు.వామపక్షాల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి చేయగా కార్మికులకు కొన్ని హక్కులు కల్పించారని చెప్పారు.పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర రాష్ట్రాలలో మాదిరిగా భవన నిర్మాణకార్మికుల సంక్షేమానికి చట్టం చేయాలని వామపక్షాలు పోరాటాలు చేశాయని కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించలేదన్నారు.8 గంటల పని విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలలో పనిచేసే కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా కనీస వేతన సౌకర్యాన్ని కల్పించడం లేదన్నారు.దీంతో ప్రయివేట్ పరిశ్రమల యాజమాన్యాలు యథేచ్ఛగా కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని విమర్శించారు.ఈ విధానాలు జిల్లా కార్మికవర్గం, ఉద్యోగులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశావర్కర్లు,గ్రామ సేవకులు, మెడికల్ అండ్ హెల్త్, మున్సిపల్, గ్రామపంచాయతీ, విద్యుత్ లాంటి రంగాలలో సేవల నిర్వహణకు స్వచ్ఛంద సంస్థల ముసుగులో బడా కంపెనీలకు అప్పగించి కార్మికులను రోడ్డుపాలు చేయడానికి కుట్ర పన్నుతుందని విమర్శించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా 300కు పైగా భారీ మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయన్నారు.ఇందులో 50 వేల మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు.అసంఘటిత రంగ కార్మికులు రెండు లక్షల మంది వరకు ఉన్నారని పేర్కొన్నారు.కార్మికులంతా ఐక్యంగా ప్రభుత్వాలకు యాజమాన్యాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో పోరాడి హక్కుల సాధనకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు.మేడే పర్వదినాన్ని శ్రామికులు, కార్మికులు, కష్ట జీవులు, కర్షకులు పండుగలా వాడవాడలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.





దత్తాత్రేయ స్వామి ప్రతిష్ఠ మహోత్సవం

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

మండలపరిధిలోని కృష్ణానది తీరాన బౌద్ధమ దేవాలయాల వద్ద శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చందోలు జయశంకర్ గుప్తా మంగమ్మ విగ్రహాన్ని బహుకరించారు. అనంతరం సుమారు 2000 మందికి పైగా అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామివారి పూజా కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఎడవల్లి రఘురామయ్య శర్మ, శ్రీ మహిషాసుర మర్దిని అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు వెల్లటూరి రామ్మోహన్ శర్మ, ఎడవల్లి వెంకటకృష్ణ శర్మ ఆలయ కమిటీ, భక్తులు పాల్గొన్నారు.

వాసవి మాత జయంతి వేడుకలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఆర్యవైశ్య కులదైవం వాసవి మాత జయంతి వేడుకలను ఆదివారం చిట్యాలలోని బీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పందిరి గీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజ పూజలు చేసిన అనంతరం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంగం అధ్యక్షుడు తెరటుపల్లి హనుమంతు,పట్టణ అధ్యక్షుడు వాసా విద్యాసాగర్, మాజీ మార్కెట్ చైర్మన్ పందిరి శ్రీనివాస్, చాయ్,ప్రోగ్రామ్ ఇంఛార్జి మెడిశెట్టి ఉమాశంకర్ మహిళ మండల అధ్యక్షురాలు అధ్యక్షురాలు బెలిదే నర్మద, యువజన విభాగం మండల అధ్యక్షుడు కలకుంట్లరవి పాల్గొన్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ప్రతి ఒక్కరు తమ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. ఆదివారం కొండ మల్లేపల్లి పట్టణంలోని మల్లెల గట్టు సమీపాన నూతనంగా నిర్మించినటువంటి బ్రహ్మంగారి దేవాలయాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కొండమల్లేపల్లి ప్రాంత ప్రజలకు బ్రహ్మంగారి గుడి అందుబాటులో ఉన్నదని ప్రతి ఒక్కరు కూడా తమ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దసురు నాయక్, ఎలిమినేటి సాయి, ఉపసర్పంచ్ గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'దళిత బంధు' కేసును సుమోటోగా స్వీకరించాలి

నవతెలంగాణ-నల్లగొండ


దళితబంధులో కమిషన్లకు పాల్పడిన ఎమ్మెల్యేల కేసును హైకోర్టు సుమోటుగా స్వీకరించాలని ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు బకరం శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, ఎమ్మెల్యేల చిట్టాను ముఖ్యమంత్రి కేసీఆర్ బహిర్గతం చేయాలన్నారు. ఎమ్మెల్యేల మీద క్రిమినల్ కేసులు నమోదు చేసి వచ్చే ఎన్నికల్లో అనర్హులుగా ప్రకటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నాయకులు కొమిరే స్వామి, మహిళా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, కందుల మోహన్, బొజ్జ దేవయ్య, దుబ్బ సత్యనారాయణ, కత్తుల సన్నీ, మాసారం వెంకన్న తలకొప్పుల రాజు, బూసిపాక రణవీర్, బొజ్జ నాగరాజు, బీపంగి అర్జున్, బుర్రి స్వామి, కంచి మహేష్, నితిన్ సాయి తదితరులు పాల్గొన్నారు.













ఉచిత వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇరు ఫౌండేషన్ల ప్రతినిధులు తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మే 2 నుండి జూన్ 3 వరకు నెల రోజులపాటు ఆన్లైన్లో ఉచిత శిక్షణ ఉంటుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ జరుగుతుందని వివరించారు. ఐదవ తరగతి నుండి డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఈ శిక్షణలో చేరవచ్చని పేర్కొన్నారు. ఈ శిక్షణలో మ్యాథ్స్ ఓరియంటేషన్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, కరాటే, డ్యాన్స్, మ్యూజిక్, కంప్యూటర్, ధ్యానం, యోగ, వ్యక్తిత్వ వికాస తరగతులు అనుభవం కలిగిన అధ్యాపకులచే ఆన్లైన్ ద్వారా నేర్పిస్తామని అన్నారు. వివరాలకు 9299552066, 970571717 చరవాణి లో సంప్రదించాలని కోరారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో 2003-2004 బ్యాచ్‌కు సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నేరడ జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో హట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ గురువులను ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించారు. చిననాటి స్నేహితులు అందరూ ఒకే వేదికపై కలిసి వారి పాత జ్ఞాపకాలను మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం పాఠశాలకు 18 వేల రూపాయల ప్రింటింగ్ మిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, రాజు, ప్రదీప్, శ్రీను, రమేష్, మహేష్, లావణ్య, రాజేశ్వరి, అనురాధ, సరిత, విమల, తదితరులు పాల్గొన్నారు.















అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
9
సోమవారం 01 మే 2023



నేడే..మేడే...

పండుగ సంబరాల్లో కార్మిక లోకం

ఎరుపెక్కిన దిమ్మెలు.. తోరణాలతో అలంకరణ

ప్రధాన కేంద్రాలలో భారీ ర్యాలీలు.. సభలు

వారం రోజులపాటు జరగనున్న మేడే ఉత్సవాలు

నవతెలంగాణ -మిర్యాలగూడ

మొదటిసారిగా అమెరికా దేశంలోని చికాగో నగర కార్మికులు సంఘటితమై ఎనిమిది గంటల పని దినం కావాలని, కార్మికుల కనిస హక్కులు ఉండాలని విరోచితంగా పోరాడి హక్కులు సాధించుకున్న రోజే మేడే...

137 ఏళ్ల క్రితం కార్మికుల సాగించిన విరోచిత పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయి. అప్పటినుంచి ప్రపంచవ్యాప్తంగా మే ఒకటో తేదీన మేడే ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. వాడవాడనా ఊరు ఊరునా కార్మికులంతా ఒకటై మే 1న పండుగ వాతావరణం లో మేడే జరుపుకుంటున్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రంలో అన్ని జిల్లాలలో మే ఒకటి నుండి 7వ తేదీ వరకు మేడే వారోత్సవాలు జరపాలని నిర్ణయించారు. అందులో భాగంగా అన్ని జిల్లాలలో ప్రధాన కేంద్రాలలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు కార్మికులోకం సిద్ధమయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ ,సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, హాలియా, దేవరకొండ, చండూరు, భువనగిరి, యాదగిరిగుట్ట, ఆలేరు, చౌటుప్పల్, చిట్యాల ,రామన్నపేట, నకిరేకల్, నార్కట్‌పల్లి పట్టణ కేంద్రాలలో మేడే ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి.

ఎరుపెక్కిన దిమ్మెలు.. తోరణాలతో అలంకరణ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో మేడో ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు కార్మికులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు గ్రామాలలో వార్డులలో శివారు ప్రాంతాలలో ఉన్న సిఐటియు, ఏఐటీయూసీ, టిఎన్టియుసి, ఐ ఎన్ టి యు సి బీఆర్ ఎస్ కెవి తదితర కార్మిక సంఘాలు మే డే ఉత్సవాలు ఘనంగా జరుపనున్నారు. ఆయా కార్మిక సంఘాల దిమ్మెలకు రంగులు దిగారు దిమ్మెల చుట్టూ తోరణాలు కట్టి అలంకరించారు. ఆయా పార్టీల గుర్తులు ముగ్గుల రూపంలో వేసి అలంకరించారు. ప్రధాన పట్టణాల్లో ప్రధాన రోడ్డుల వెంట తోరణాలు కట్టారు. ప్రధాన కూడల్లో సైతం తోరణాలు కట్టారు. ఆయా ప్రాంతాలలో ఉన్న పరిశ్రమలలో గ్రామ బస్తీ పట్టణ స్థాయిలో మేడే జెండాలు ఎగరవేనున్నారు. మేడే ఉత్సవ నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో పాట పాటల పోటీలు కవి సమ్మేళనాలు వివిధ కళారూపాలతో సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల కుటుంబ సభ్యులు ఈ ఉత్సవాల్లో పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. రాష్ట్రంలోనే చరిత్ర గల మిర్యాలగూడలో మేడే సందర్భంగా సోమవారం సాయంత్రం పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించనున్నారు స్థానిక హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి రాజీవ్ చౌక్ ఎంపీడీవో ఆఫీస్ వరకు ప్రదర్శన చేపట్టనున్నారు. కోలాట బృందాలు, వివిధ కళారూపాలు, వివిధ వేషాదరణలతో, కార్మికులందరూ ఎర్రచొకాలు టీ షర్టు ధరించి ర్యాలీలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనున్నారు. మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.



ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలో కొత్త నందికొండ ఐకేపీ సెంటర్‌ను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐకేపీ సెంటర్లలో ధాన్యం కొనుగోలే కాక రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే రైతాంగ ఇబ్బందులు తొలగించాలన్నారు. ఐకేపీ కేంద్రాలలో గత నెల రోజుల నుండి రైతులు ధాన్యాన్ని తీసుకొని వచ్చి ధాన్యం అమ్మకం కాక, వాతావరణంలో వస్తున్న మార్పుల వలన ఎప్పుడు వర్షం వస్తుందో ధాన్యం ఆగమైతుందోనని రైతులు ఆందోళన ప్రభుత్వం, అధికారుల దృష్టికి రావడం లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎంత పంట వేశారు? ఎంత పంట ఐకేపీ కేంద్రాలకు వస్తుందని ముందస్తు ప్రణాళిక, ప్రభుత్వానికి ప్రభుత్వ యంత్రాంగానికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే కొన్ని ఐకేపీ సెంటర్లలో ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మిల్లర్లు తరుగు కింద రెండు కేజీలు తీసేస్తున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయని, అవి రాకుండా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐకేపీ కేంద్రాలకు వచ్చిన దాన్యం కప్పి ఉంచడానికి టార్పాట్లు కూడా రైతులకు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఐకెపి కేంద్రాల్లో ఉన్న సమస్యలను జేసీకి వివరించి తగిన పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కోటిరెడ్డి, అడవిదేవులపల్లి మండల కార్యదర్శి జటంగి సైదులు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు హనుమంతు నాయక్, ముని, స్వామి, సర్వయ్య, శివ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అకాల వర్షం, ఈదురుగాలుల బీభత్సం

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలోని చోల్లేడు, సింగారం గ్రామాలలో ఆదివారం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యం పూర్తిగా తడవడంతో పాటు ఈదురు గాలులకు ఇండ్ల పైకప్పులు లేచి పోవడంతో అధిక నష్టం వాటిల్లింది. చోల్లేడు గ్రామంలో నామోజు అనసూర్య, కొంక నరసింహ, బొమ్మ కంటి సైదులు, లింగస్వామి, వనం స్వామి ఇంటి పైకప్పులు లేచిపోయాయి. అదే గ్రామానికి చెందిన కట్కూరి శ్రీను రేకుల షెడ్డు పూర్తిగా నేలమట్టమైంది. పలు వీధులలో వీధి స్తంభాలు విరిగి నేలకొరిగాయి, సింగారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యం పూర్తిగా తడవడంతో రైతులు కలిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

మేడే పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియం వద్ద ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో ఆదివారం మే డే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి శంకర్ ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి మాట్లాడుతూ మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెర్రిపోతుల వెంకన్న, మహేష్, నాగరాజు, కృష్ణ, మంగమ్మ, పార్వతమ్మ, కేతమ్మ, కవిత, పద్మ పాల్గొన్నారు.



ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం అమ్మకానికి నోచుకోక రైతన్న ఆగమాగం అవుతున్నాడు. మరో వైపు ఐకేపీ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు తరలించడానికి లారీలు రాకపోవడంతో నెలల తరబడి ధాన్యం రాసులు కల్లాల వద్దే వుంటున్నాయి. ఇంకో వైపు ఆకాశంలో గత రెండు రోజుల నుండి వర్షాలు పడుతున్నాయి. దీంతో రైతన్నను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పండిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామన్న అధికారులు, పాలకుల హామీ అమలుకు నోచుకోవడం లేదు. ధాన్యం ఎగుమతులు. దిగుమతులు సక్రమంగా జరిపేందుకు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో తనిఖీల బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు ప్రతిరోజు జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను తిరుగుతూ ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు ఎగుమతులు చేసే విధంగా మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకునేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ బృందాలు శనివారమే తనిఖీలు ప్రారంభించినా జిల్లాలో కొన్ని కేంద్రాలలో ధాన్యపు రాశులు కుప్పలు, కుప్పలుగా దర్శనమిస్తున్నాయి.

రైతన్న ఆగమాగం..!

- ఎగుమతికి రాని లారీలు
- కాంటాలకు నోచుకోని ధాన్యం
- నెలరోజులు దాటినా అమ్మకానికి ఎదురుచూపులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ జిల్లాలో 346 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు ఇందులో 168 ఐకేపీ, పీఏసీఎస్ 174, ఎఫ్‌పిఓ 3 కేంద్రాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి వస్తుందని అందులో 8లక్షలు ధాన్యం 1010 రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అధికారులు అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా 109 మిల్లులకు సీఎంఆర్ కు కేటాయించారు. .మిర్యాలగూడలో 60 రైస్ మిల్లులు సీఎంఆర్‌కు కేటాయించగా కొత్తగా 14 రైస్ మిల్లు గుర్తించి వాటిని కూడా చేర్చారు. దీనితో మొత్తం 74 రైస్ మిల్లులు సీఎంఆర్ కింద ఉన్నాయి. ఇప్పటివరకు 27,491 మంది రైతుల వద్ద 2.2 0 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించారు. ఇందులో ఐకెపి ద్వారా 96,360 మెట్రిక్ తన్నులు పీఏసీఎస్ ద్వారా 1,22,449 మెట్రిక్ టన్నుల, ఎఫ్‌పిఓ ద్వారా 1678 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. దీని విలువ 454.21 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయగా ఇప్పటివరకు 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాగ ఇంకా 5.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రావాల్సి ఉంది.

కేంద్రాలలో నిల్వ ఉంటున్న ధాన్యం

కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉన్న ధాన్యాన్ని ఎగుమతి చేసేందుకు నిర్వాహకులు నానా తంటాలు పడుతున్నారు కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోనే సంచిలో నింపి ఏరోజుకారోజు లారీల్లో మిల్లులకు తరలించాలి. మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలి. కానీ మిల్లర్లు సన్నరకం ధాన్యాన్ని భారీగా కొనుగోలు చేశారు అట్టి దాన్యాన్ని మిల్లులలో నిలువ చేసుకోగా, దొడ్డు రకం ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు స్థలం లేదంటూ నిరాకరిస్తున్నారు. దీంతో మిల్లుల వద్ద రోజు పదుల సంఖ్యలో లారీలు క్యూలో నిలబడి ఉంటున్నాయి. కొనుగోలు కేంద్రాలలో ఆదివారం నాటికి 7394 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉన్నట్లు అధికారులు చెబుతున్నప్పటికీ దానికి మూడింతలు రెట్టింపులో ధాన్యం నిల్వ ఉన్నట్లు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని బట్టి అర్థమవుతుంది. కాంటాలు వేసేందుకు హమాలీలు రాకపోవడం సరైన సమయంలో లారీలు రాకపోవడం దిగుమతి సరిగా జరగకపోవడంతో కేంద్రాలలో పెద్ద ఎత్తున ధాన్యం రాశులు కుప్పలు కుప్పలుగా పడి ఉన్నాయి

పైసలు ఇస్తేనే కంటాలు...లారీలు...



రోజుల తరబడి కేంద్రాల వద్ద ధాన్యపు రాశులతో పడిగాపులు కాస్తున్న కాంటాలు వేయించుకోవడంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీగా సీనియార్టీ ప్రకారం కేంద్రాల్లో రైతులకు టోకెన్లు ఇస్తున్నారు దాని ఆధారంగా గోనె సంచులు అందిస్తున్నారు. కానీ కాంటాలు వేసే హమాలి ముఠాలు రైతుల వద్ద డబ్బులు తీసుకొని కాంటాలు వేస్తున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. ఎవరైతే రెండు మూడు వేల రూపాయలు ఇస్తే వారి కుప్పలు మాత్రమే కాంటాలు వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రోజుల తరబడి ధాన్యం రాశులతో పడిగాపులు కాస్తున్నామని కాంటాలు వేసుకునేందుకు గన్ని సంచులు ఇచ్చిన హమాలీలు డబ్బులు ఇవ్వని కారణంగా కాంటాలు వేయడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో రైతుల తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో హమాలీలను మందలించిన హమాలీలలో మార్పు రాలేదు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని ఎగుమతి చేసేందుకు సరైన సమయంలో లారీలు రాకపోవడంతో దాన్యపు రాశులు నిల్వ ఉంటున్నాయి లారీ డ్రైవర్లు వెయ్యి రూపాయలు ఇస్తేనే కేంద్రాలకు లారీలు వస్తున్నాయి. బస్తాకు రూపాయి చొప్పున కేంద్రాల వద్ద లారీ డ్రైవర్లు మొక్కుబండి మామూలు వసూలు చేస్తున్నారు అలా ఇచ్చిన కేంద్రాలకే లారీలను కేటాయిస్తున్నారు. దీంతో పైసలు ఇవ్వని కేంద్రాల వద్ద రోజుల తరబడి ధాన్యపు బస్తాలు నిల్వ ఉంటున్నాయి.త్రిపురారం మండలం లచ్యతండ గ్రామ పంచాయతీలో నెల రోజులకు పైగా దాన్యం అమ్మకానికి వచ్చి ఐకేపీ కేంద్రంలో రాసులుగా పడివున్నా చూసే దిక్కు లేదు. దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతన్న ఆకాశం వైపు చూస్తు పాలకులపై దుమ్మెత్తి పోస్తున్నారు. లచ్యతండాలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 15000 బస్తాల వరకు దాన్యం రాసులు ఉండగా 2000 బస్తాల కాంట వేసిన బస్తాలు తరలించడానికి లారీలు రాక కేంద్రంలోనే పడివున్నాయి. మరో వైపు కాంటాలు వేసిన ధాన్యం మూడు రోజుల క్రితం తడవడంతో మొలకలు వచ్చాయి.

ప్రొక్యూర్మెంట్ ధాన్యంపై దృష్టి పెట్టాం :డిఎస్ఓ వెంకటేశ్వర్లు



ప్రొక్యూర్మెంట్ ధాన్యం ప్రత్యేక దృష్టి పెట్టాం జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు బస్తాలను ఎప్పటికప్పుడు కాంటాలు వేసే విధంగా అక్కడి నుండి ఎగుమతి చేసే విధంగా మిల్లర్లు దిగుమతి చేసుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ధాన్యం ఎగుమతి దిగుమతి పై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. ఆ బృందాలు నిత్యం పర్యవేక్షిస్తూ దాన్యపు బస్తాలు నిల్వ ఉండకుండా అన్ని చర్యలు తీసుకుంటారు. ధాన్యం కొనుగోలులో నల్గొండ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది.



విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులు అన్ని రంగాలలోనూ రాణించాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షాపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి అన్ని రంగాలలో రాణిస్తూ దేశ నలుమూలల పేరు ప్రఖ్యాతలు సాధించాలన్నారు.నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, సాయి త్రివేణి కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పెసర జనార్ధన్‌రెడ్డి, తన్నీరు ఉపేందర్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు జె.నరసింహ రావు, అధ్యాపకులు తండా రమేష్‌గౌడ్, నాయకులు శ్రీను, వినయ్, సుష్మ,మయూరి, శ్రావణి,ఎంజలీనా, స్వప్న, భవాని, స్రవంతి, కవిత, త్రివేణి, మౌనిక తదితరులు పాల్గొన్నారు..

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవననిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ సంఘ భవన నిర్మాణ పనులకు ఆదివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో భూమి పూజ చేశారు.ఈ కార్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. సంఘం భవనం సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి,ఇండోర్ గేమ్స్ ఆడుకోవడానికి, మానసిక ఉల్లాసానికి పెన్షనర్లకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



జిల్లా కోశాధికారి ఎస్.కె.హమీద్‌ఖాన్, తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షులు జి.సుదర్శన్‌రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.రవీందర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ మండడి పద్మారెడ్డి, సూర్యాపేట మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు డి.శ్యాంసుందర్‌రెడ్డి, ఎస్.నాగేశ్వరరావు, ఆత్మకూరు(ఎస్) సెక్రెటరీ టి.లక్ష్మీకాంతారెడ్డి, తిరుమలగిరి ప్రధానకార్యదర్శి బన్సోరి నర్సయ్య, కోశాధికారి పి.సత్యనారాయణ, మద్దూరి రాములు, సంకేపల్లి విటల్‌రెడ్డి, కాకి వెంకట్‌రెడ్డి, వంగాల నర్సయ్య, వి.అనసూయమ్మ, కె.కృష్ణమాచారి, జె.ఉపేందర్‌రావు, ఇ.రామచంద్రయ్య, తాడూరి కృష్ణమూర్తి, కె.దామోదరాచారి తదితరులు పాల్గొన్నారు.

కమీషన్లకు పాల్పడిన ఎమ్మెల్యేల కేసును హైకోర్టు సుమోటుగా స్వీకరించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

దళితబంధులో కమీషన్లకు పాల్పడిన ఎంఎల్‌ఏల కేసులను హైకోర్టు సుమోటాగా స్వీకరించి కేసులు నమోదు చేయాలని ఎంఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజన్న మాదిగ డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లాకేంద్రంలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎంఎస్ ఎఫ్,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఖమ్మంక్రాస్ రోడ్డు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా ఉందని, మీ అనుచరులు రూ.2 లక్షల నుండి రూ.3లక్షల వరకు వసూలు చేసిన జాబితా కూడా నా దగ్గర ఉన్నది తెలిపారన్నారు.ఇలా మీరు డబ్బులు తీసుకోవడం కొత్త కాదని స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మొన్న జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో తెలిపారన్నారు.ఒక




ప్రభుత్వ ఉద్యోగి ఒకసారి ఏసీబీకి దొరికితే ఇదే మొదటిసారి అని వదిలిపెట్టరని,మరి స్వయంగా ముఖ్యమంత్రి వారి పార్టీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడ్డారన్నారు.చీటింగ్ కేసు కింద నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.వెంటనే అలాంటి ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఇంకోసారి ఎన్నికలలో పోటీ చేయకుండా అనర్హత వేటు వేయాలని,లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ, మహాజన మహిళా సమైక్య నాయకురాలు మారేపల్లి సావిత్రమాదిగ,పిడమర్తి నాగేశ్వరి మాదిగ,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు బొడ్డు విజయ్‌కుమార్, గార కనకయ్యమాదిగ,పుట్టల మల్లేష్, దాసరి వెంకన్నమాదిగ, మామిడి కరుణాకర్‌మాదిగ, చింత



వినయ్‌బాబుమాదిగ, నవీలె బద్రి, ఫణికరె గణేష్,మిరియాల చిన్ని, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో అవినీతి జరిగిందని, అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తమ వద్ద ఉందని స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ ప్లీనరీ సమావేశంలో మాట్లాడారన్నారు.అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను బహిర్గతం చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఆదివారం తిరుమలగిరి మండలకేంద్రంలోని పూలే,అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యచరణలో భాగంగా ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఉమ్మడినల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడెం లింగయ్య మాట్లాడారు. దళితబంధు పథకంలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్‌కు చెందిన అనేక మంది ఎమ్మెల్యేలు,వారి అనుచరులు కమీషన్ల పేరిట కటిక పేదరికంలోనున్న అమాయక నోరులేని దళితుల దగ్గర కొటేషన్ల పేరు మీద లక్షలాది రూపాయలు తీసుకుని వారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరి శ్రీను మాదిగ, ఎంఎస్పీ ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ నాయకులు దుప్పెల్లిఅబ్బాస్, మాజీ ఎంపీటీసీ.కందుకూరి శ్రీనువాస్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల కమిటీ నాయకులు పడిశాల ప్రశాంత్,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొండ్ల మోషె, వంశీ, ఉడుగు రోహిత్, పేరాల నరేష్, రామచంద్ర, రాకేష్, అనుదీప్, వెంకట్, సోమన్న, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



చెర్వుగట్టు దేవస్థానానికి విరాళం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నల్లగొండకు చెందిన కట్ల తిరుమలి, అనసూర్య దంపతులు వారి పెండ్లి రోజు సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి, దేవస్థానంకు అన్నదానం కోసం రూ.5వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, నర్సిరెడ్డి, మాజీ ధర్మకర్త రాధారపు బిక్షపతి పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నవతెలంగాణ-నిడమనూరు



త్రిపురారం మండలం కోమటిగూడెం గ్రామానికి చెందిన అలంపల్లి గణేష్ బాలుడికి హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌లో గుండె ఆపరేషన్ జరిగింది. అదేవిదంగా ప్రస్తుతం బాలుడికి నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. బాలుడి తల్లీతండ్రులు స్థోమతకి మించి డబ్బులు ఖర్చు చేశారు. వైద్యానికి సంబదించిన మెడిసిన్‌కి సరిపడా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నాన్న సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులూ ఆదివారం హదరాబాద్‌లోనీ ఆస్పత్రికి వెళ్లి ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకి ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి మండల బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షులు కడియం సైదులు, ముద్ద నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని వెంటనే ఆపాలి

- రైతు సంఘం జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి

నవతెలంగాణ-చండూర్

గట్టుప్పల మండలంలో ఫార్మా కంపెని నిర్మాణాన్ని తక్షణమే ఆపుదల చేయాలని రైతు సంఘం జాతీయ నాయకులుసారంపల్లి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం గట్టుప్పల మండల కేంద్రంలో పోరెడ్డి సత్తిరెడ్డి రెండవ వర్ధంతిని పురస్కరించుకొని అమరవీరుల సంస్మరణ సభనిర్వహించారు. ఈ సభకు సీపీఐ(ఎం) గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల మండలంలో అనేక ఫార్మా కంపెనీల వలన ఏర్పడిన కాలుష్య బారినపడి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలుష్య ప్రభావం వలన చాలామంది పల్లెటూరు వదిలి, హైదరాబాదుకు ప్రజలు వెళ్తున్నారని తెలిపారు. ఇక్కడ సాగు భూములకు, ఈ కాలుష్యం వల్ల తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికి ఫార్మా కంపెనీ ఈ ప్రాంతానికి గాని, రాష్ట్రాన్ని గాని ఎలాంటి ప్రయోజనం లేదు. ధనిక దేశాలుతమ దేశాలలోఫార్మా ఉత్పత్తులను నిలుపుదల చేసి,దశాబ్దం గడిచిన ఇక్కడ ఫార్మా కొనసాగించడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి తక్షణమే గట్టుప్పలో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీని తక్షణమే మూసివేయాలని, రాష్ట్ర ప్రభుత్వంఫార్మాకు బదులు, ఇతర చేతివృత్తుల కంపెనీలను ఏర్పాటుచేసిఉద్యోగ వసతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శికట్ట నరసింహ, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులుపో రెడ్డి రవీందర్‌రెడ్డి, సీపీఐ(ఎం) గట్టుప్పల గ్రామ శాఖ కార్యదర్శి కర్నాటి సుధాకర్, సీఐటీయూ నాయకులు పగిళ్ల శ్రీనివాస్, కర్నాటి వెంకటేశం, కకునూరు నాగేష్, ఎండి. రబ్బాని, విశ్వనాథ చారి,చెన్నయ్య, పెద్దగాని నరసింహ,దుబ్బాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాలు సామాజిక సమస్య

- అదనపు డీజీపీ శివధర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రోడ్డుపై వాహనాలు నడిపే వారి నిర్లక్ష్యము అతి విశ్వాసంతో ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారని, ప్రమాదాలు ప్రస్తుతం సామాజిక సమస్యగా మారిందని అదనపు డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని తొండ్లాయి గ్రామంలో రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేసిన ఆలంబన ఉద్ఘటన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోడ్డుపై వాహనాలు నడిపేవారు ద్విచక్ర వాహనం నడిపి వారు హెల్మెట్ ధరించకుండా కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించకుండా లారీలు నడిపేవారు ఎడమవైపు నుంచి ఓవర్టేక్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. గత సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 21,500 ప్రమాదాలు చోటు చేసుకుంటే 7,500 మంది మృతి చెందారని, అందులో 4,000 మంది ద్విచక్ర వాహనదారులు, 1200 మంది పాదచారులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలను సామాజిక సమస్యగా గుర్తించి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు పెట్టుకునేలా కుటుంబ సభ్యులు వారిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. లారీలు నడిపేవారు వాహనాలను నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటిస్తూ కుడి వైపు నుంచి వాహనాలను ఓ వర్టేక్ చేయాలని సూచించారు.

మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు

జిల్లా ఎస్పీ అపూర్వరావు

వాహనదారులు వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులతో కలిసి వాహనాలపై ప్రయాణించేటప్పుడు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని జిల్లా ఎస్పీ అపూర్వరావు పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాల గురై కుటుంబాలకు కన్నీరు మిగుల్చోదని ఆమె సూచించారు. కుటుంబ యజమాని మృతి చెందితే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని రోడ్డుపై పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ ట్రాఫిక్ ఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, సీఐ శివరాంరెడ్డి, స్థానిక సర్పంచ్ బింగి కొండయ్య, ఎంపీటీసీ చింత దేవమ్మ, ఎస్సై సైదాబాబు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు మృతి తీరని లోటు

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ పట్టణంలో టైలరింగ్ కార్మికులకు సంఘం పెట్టి వారి సమస్యలపై నిరంతరం పోరాడిన శ్రీరామదాసు వెంకటేశ్వర్లు మరణం టైలరింగ్ కార్మికులకు తీరని లోటని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని హనుమాన్ నగర్‌లో అనారోగ్యంతో మరణించిన శ్రీరామదాసు వెంకటేశ్వర్లు పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో టైలరింగ్ కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడిన నాయకుడని ఆయన సేవలను కొనియాడారు. కార్మికులంతా ఐక్యంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ వేతనాల పెంపు కోసం పోరాటాలు చేసినప్పుడే అతనికి నిజమైన నివాళి అర్పించిన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు సయ్యద్ హాశమ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఇటికాల శ్రీనివాస్, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాపర్తి లక్ష్మీనారాయణ, మాజీ కార్యదర్శి రాము, లతీఫ్ పాషా, అంజా తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

దామరచర్ల మండలం సర్పాపురం గ్రామానికి చెందిన భుక్య చరణ్ సింగ్ రాథోడ్ గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకునిరాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా చరణ్ సింగ్ రాథోడ్‌కు రూ.2 లక్షలు మంజూరు చేయించారు. ఆ ఎల్ఓసీని ఆదివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కరరావు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే విధంగా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొనుగోలు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఆదివారం శాలిగౌరారం మండలం వల్లాల, అడ్లూరు గ్రామంలలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి కొనుగోళ్లు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్ళ పై రైతులు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడారు. వరి ధాన్యం రైతుల నుండి తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం తరలింపుకు అవసరమైన లారీ లు ఏర్పాటు చేసి మిల్లుకు తరలించాలని ఆదేశించారు. సాయి బాలాజీ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతుల తీరు పరిశీలించి వరి ధాన్యం దిగుమతి చేసుకోవాలని మిల్లర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిరోజు సుమారు 800 లారీల ద్వారా వరి ధాన్యం సెంటర్‌ల నుంచి మిల్లర్లకి ఎగుమతి చేస్తున్నట్లు, సుమారుగా 100 మిల్లులలో 3000 మంది హమాలీలను ఏర్పాటు చేసి వరి ధాన్యం మిల్లర్ లు దిగుమతి చేసుకుంటున్న ట్లు తెలిపారు. సూపర్వైజర్ అధికారులు విధిగా సెంటర్లు సందర్శించి కొనుగోళ్ల పర్యవేక్షణ చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాలు అధికారి వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ఉన్నారు.

పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేతపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు సుమారు100 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే చిరుమర్తి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ చిర్ర చంద్రయ్య, రావుల చిన్న మల్లయ్య, రావుల లింగరాజు, రావుల రాములు, గౌని సర్వయ్య, బయ్యా సతీష్, కడెం గణేష్, అర్వ గంగయ్య, బయ్యా నరేష్, రావుల శంకర్, ఆవుదొడ్డి రామలింగయ్య, బయ్యా అంజయ్య, కడెం లింగయ్య, కడెం ఉపేందర్, చిర్ర సతీష్, చిర్ర నరేష్, దొంగలు లింగయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిమట వెంకన్న యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండేటి సైది రెడ్డి, గ్రామా శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



ప్రశాంతంగా కానిస్టేబుల్ రాత పరీక్ష

- 11,128 మంది అభ్యర్థులు హాజరు

నవతెలంగాణ-నల్లగొండ

పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన తుది వ్రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 11,239 మంది అభ్యర్థులకుగాను 11,128 మంది హాజరు కాగా 111 మంది అభ్యర్థులకు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో నాగార్జున డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని ఎస్పీ కే.అపూర్వరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అభ్యర్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులకు ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పే వారి మాటలు విని మోసపోవద్దని సూచించారు. అలాంటి వారు ఎవరైనా ఉంటే వెంటనే డైయల్ 100 గానీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందిచగలరని తెలిపారు.

కాంటాలకు నోచుకోని ధాన్యం

- ఎగుమతికి రాని లారీలు

నవతెలంగాణ-త్రిపురారం



త్రిపురారం మండలం లచ్చతండ గ్రామ పంచాయతీలో నెల రోజులకు పైగా దాన్యం అమ్మకానికి వచ్చి ఐకేపీ కేంద్రంలో రాసులుగా పడివున్నా చూసే దిక్కు లేదు. దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతన్న ఆకాశం వైపు చూస్తు పాలకులపై దుమ్మెతి పోస్తున్నారు. నెలరోజులు దాటినా అమ్మకానికి ఎదురుచూపులు. ఆరుగాలం శ్రమించి పండించిన దాన్యం అమ్మకానికి నోచుకోక రైతన్న ఆగమాగం అవుతున్నాడు. మరో వైపు ఐకేపీ ద్వారా కొనుగోలు చేసిన దాన్యం బస్తాలు తరలించడానికి లారీలు రాకపోవడంతో నెలల తరబడి దాన్యం రాసులు కల్లాల వద్దే వుంటున్నాయి. ఇంకో వైపు ఆకాశంలో గత రెండు రోజుల నుండి మబ్బులుపడుతుండడం రైతన్నను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఆడపడదప పడుతున్న చినుకులు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. పండిన దాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామన్న అధికారులు, పాలకుల హామీ అమలుకు నోచుకోవడం లేదు. . లచ్యతండాలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 15000 బస్తాల వరకు దాన్యం రాసులు ఉండగా 2000 బస్తాల కాంట వేసిన బస్తాలు తరలించడానికి లారీలు రాక కేంద్రంలోనే పడివున్నాయి. మరో వైపు కాంటాలు వేసిన దాన్యం గత మూడు రోజుల క్రితం తడవడంతో మొలకలు వచ్చాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం దాన్యం కాంటాలు వేసి తరలించే ఏర్పాట్లు చేయాలని రైతులు కోరుతున్నారు.

50 ఏండ్ల ప్రాయంలో అపూర్వ కలయిక



- ఘనంగా ఎల్ఎఫ్‌డబ్ల్యూడబ్ల్యూ విద్యార్థుల సంబురాలు

నవతెలంగాణ-నల్లగొండ

50 ఏండ్ల ప్రాయంలో చిన్నతనంలో తనతోపాటు విద్యను అభ్యసించిన విద్యార్థులందరూ ఒకే వేదికపై కలవడం ఎంతో మధురానుభూతిని కలిగిస్తున్న దినం. ఆదివారం పట్టణంలోని ఐఎంఏ హాల్లో నల్గొండ లిటిల్ ఫ్లవర్ విజ్ఞాన మందిర్ 1975 నుండి 1981 వరకు చదువుకున్న ఎలిమెంటరీ స్కూల్ బ్యాచ్ అ"పూర్వ" విద్యార్థులు 42 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. స్నేహితులంతా కలుసుకున్న వేళ ఉద్విగ్నతతో కూడిన ఉత్తేజకరమైన మధుర క్షణాలు ఆవిష్కృతం అయ్యాయి. ఈ సందర్భంగా రీయూనియన్ బ్యాచ్" విద్యార్థులు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో450 మంది రోగులకు ఆహార పంపిణీ చేశారు. మదర్ థెరిస్సా చికిత్స కేంద్రం వద్ద సుమారు 60 మంది మానసిక రోగులకు సహాయం,శిశుగృహ లో పాలపొడి,న్యాప్‌కిన్‌ల పంపిణీ చేశారు. ఈ సమ్మేళనం బ్యాచ్‌మేట్ డాక్టర్ అనితా రాణి కన్వీనర్‌గా సారధ్యం వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రేణుక, లలిత గౌతం గోలి, ప్రసాద్,రాజు, సుబుర్ అలీ, విజయ్, యూసుఫ్ అలీ, కుల్దీప్ సింగ్, నరేందర్, సుధ, శ్రీధర్, అరుణ, కరుణ, మాధవి, రమ , మహేందర్ ముసుకు తదితరులు ఉన్నారు.



త్వరలో ఓపెన్ డ్రెయినేజీ పనులను ప్రారంభిస్తాం

- మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

శివనేనిగూడెంలో ఓపెన్ డ్రెయినేజీ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం చిట్యాల పట్టణ పరిధిలోని 1వ వార్డుశివనేని గూడెంలో ఆయన పర్యటించారు. ఓపెన్ డ్రైనేజి నిర్మాణ పనులను నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య చొరవతో నిధులు మంజూరయ్యాయని, స్థానిక రైతులతో మాట్లాడి స్థల పరిశీలన చేసి త్వరలోపనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, మెండే సైదులు, పొన్నం లక్ష్మయ్య, బొబ్బిలి బిక్షంరెడ్డి, కన్నీబోయేనా శ్రీశైలం, రుద్రవరం యాదయ్య,జగిని బిక్షంరెడ్డి, విఠల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, కృష్ణ, మహేష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

నవతెలంగాణ-చండూర్



వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె ఆదివారం 14వ రోజు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఆసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పి.యాదగిరి ,మానుక ఆహల్య పెండ్యాల లలిత,మిట్టపల్లి అరుణ,లెంకల రాణి, బోయపల్లి అమృత, నేర్లకంటి మోక్షారాణి, దొంతగాని శశికళ, జక్కలి యాదమ్మ, ఇడెం పుష్ప కుమారి, మాదగోని అరుణ, పాల్వాయి లక్ష్మి, సుగుణ, జెట్టి పద్మ, డోనాల కరుణ, నారపాక నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

భిక్షాటన చేస్తూ వీఓఏల నిరసన

నాంపల్లి : ఇందిరా క్రాంతి పథకం వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం 14 వ రోజుకి చేరుకుంది. నాంపల్లి మండల కేంద్రంలో వీవోఏలు సమ్మెలో భాగంగా డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ భిక్షటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, వీవోఏలా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కే.సైదాబేగం, ఎస్‌కే.పరహాన, నాంపల్లి రోజారాణి, అలివేలు, సంతోష, భవాని, భిక్షపమ్మ, దీప, కలమ్మ, వసుమతి చంద్రకళ రామలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుత్తా సుఖేందర్‌రెడ్డిని విమర్శించడం తగదు

నవతెలంగాణ-నల్లగొండ



దశాబ్దాల కాలంగా మచ్చలేకుండా రాజకీయ రంగంలో రాణిస్తున్న శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని విమర్శించడం తగదని కనగల్ జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, పలువురు బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని మండలి చైర్మెన్ సుఖేందర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గుత్తా సుఖేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డికి లేదని, ఆయన సుఖేందర్‌రెడ్డిపై మాట్లాడే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉన్నత విలువలు కలిగిన గుత్తా సుఖేందర్‌రెడ్డి పేరు ఎత్తడానికి కూడా అర్హత లేని వ్యక్తి మోహన్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మూనాస వెంకట్, యామ దయాకర్, మందడి మధుసూధన్ ఒడ్డి, కంచరకుంట్ల గోపాల్ రెడ్డి, శ్రీరామదాసు హరి కృష్ణ పాల్గొన్నారు.

చిరుమర్తి వ్యాఖ్యలపై దైద రవీందర్ ఫైర్



నవతెలంగాణ-నకిరేకల్

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మండిపడ్డారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నోరు అదుపులో పెట్టుకుని గౌరవంగా మాట్లాడితే మర్యాద దక్కుతుందన్నారు. రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని వెన్నుపోటు పొడిచి బీఆర్ఎస్‌కు అమ్ముడుపోయిన మీరు ఓటుకు నోటు దొంగ అని రేవంత్‌రెడ్డిని విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. రేవంత్ రెడ్డి కోమటిరెడ్డి నాయకత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నకిరేకల్ నియోజకవర్గంలో పాటు మిగిలిన 11 నియోజకవర్గాలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో కేతేపల్లి సింగిల్ విండో చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, కేతేపల్లి పెరుమాళ్ల శేఖర్, కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, నాయకులు బొబ్బిలి నర్సింహారెడ్డి, ముద్దం విజయ్, ఎండీ. యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక సతీష్ , నర్సింగ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-నల్లగొండ

పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు ఇన్చార్జ్ మామిడి కార్తీక్ ఆధ్వర్యంలో రివర్ నిమ్స్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్‌రెడ్డి, హాస్పటల్ సిబ్బంది, పబ్బతిరెడ్డి జయమ్మ, గుండెబోయిన నరసింహ, ఏనుగు మల్లారెడ్డి, అంజిరెడ్డి జగాల్‌రెడ్డి, పెరిక యాదయ్య సురిగి ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అండగా మావెరిక్స్ రోటరీ క్లబ్, రోజ్ చారిటబుల్ ట్రస్ట్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మార్చి 1న అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. మండల పరిధిలోని తొండ్లయి చెందిన యువరైతు బండారు స్వామి ఆర్థిక ఇబ్బంది తాళలేక గుడిపాల ఆకుతిని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని పత్రికలులో వచ్చిన కథనానికి స్పందించిన హైదరాబాద్ మావెరిక్స్ రోటరీ క్లబ్, రోజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆ గ్రామంలో సందర్శించి వారి ఆర్థిక స్థితిగతులను పరిశీలించారు. మృతుని కుమార్తెలు బండారు వాసవి ఐదవ తరగతి చదువుతున్నది, బండారు వైష్ణవి మూడవ తరగతి చదువుతున్నది. నెమ్మాని శివారులోని ఓ ప్రైవేటు పాఠశాల చదువుతున్న విషయాన్ని తెలుసుకొని ఆలంబన కార్యక్రమంలో భాగంగా వారి కావాల్సిన స్కూల్ ఫీజుని ఒక్కొక్కరికి 40 ,000 చొప్పున, వారికి ఆహారం కోసం నెలకి వెయ్యి రూపాయల చొప్పున, దీనికి తోడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సత్యనారాయణ కుమార్తె తొట్ల అక్షిత నార్కట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నది, అలానే కుమారుడు తొట్ల అద్వత్ ఒకటో తం గతిచదువుతున్నాడు.దీనిలో భాగంగా ఆదివారం ఆ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దేవ్ అమర్ అధ్యక్షన మృతుని చిన్నారులకు చదువుకు అవసరమైన డబ్బులను అందజేశారు. 40,000 చొప్పున, ఆహారం కు 2000 చొప్పున అందించారు. . ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవ దృక్పథంతో ముందు పోవాలని సూచించారు, ఈ ట్రస్టు ద్వారా ఇంత సహాయం చేసినందుకు వారికి అభినందించారు, ఈ కార్యక్రమంలో ఆలంబన ప్రాజెక్టు నిర్వహక సభ్యులు జాల మధుసూదన్‌రెడ్డి, పి. రాజేష్, జెవి నరసింహం, కే .సాంబశివరావు, జి .శేఖర్, డి.లక్ష్మీనారాయణ, ఎస్.మధుసూదన్‌రావు, రోటరీ డిస్ట్రిక్ గవర్నర్స్ టీ.రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ బి. శంకర్‌రెడ్డి, డాక్టర్ ఎస్. రాంప్రసాద్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

ఐకేపీ కేంద్రాలలో ధాన్యపు కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ సంజీవరెడ్డి నిర్వాహకులకు సూచించారు.ఆదివారం మండలపరిధిలోని గుండ్లసింగారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా మొలకెత్తు తున్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు.నిర్వహణలోగోనె సంచులు, లారీలు, గోనె సంచుల సప్లై, మిల్లర్లు ధాన్యం దిగుమతి ఆలస్యం వంటి సమస్యలను తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. వారి వెంట కొనుగోలు నిర్వాహకులు,రైతులు ఉన్నారు.



పిడుగుపాటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-అర్వపల్లి



పిడుగుపాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని తిమ్మాపురంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలపరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వడకాల సైదులు (35) ఆదివారం సాయంత్రం వర్షానికి పిడుగుపాటు తో అక్కడికక్కడే మృతి చెందాడు.అతనితో పాటు మూడు గొర్రెలు మృతి చెందాయి.అయితే సైదులు అడివెంల గ్రామానికి చెందిన మేడబోయిన సత్తయ్య వద్ద జీతం ఉంటున్నాడు.సత్తయ్య యొక్క గొర్రెల కాసుకొని ఇంటికి వస్తుండగా పిడుగుపాటు సంభవించింది.దీంతో సైదులు మృతి చెందాడు.మృతునికి ఇద్దరు పిల్లలు, భార్య ఉన్నారు.



'విజ్ఞాన్'లో పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని విజ్ఞాన్‌పాఠశాలలో 2003-2004లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఆటాపాటలు సాంస్కృతిక కార్యక్రమాలతో సంతోషంగా గడిపారు.అనంతరం తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులు కొత్త శ్రీనివాసరావు, సైదులు, రాజేంద్రప్రసాద్, ధర్మభిక్షం, వీరబాబు, అనంతరెడ్డిలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పట్టికూటి మహేష్, ఎరగాని సమత గోపి,లక్ష్మీ,రమ్య, నవీన్, రమేశ్, రమణ, ఈశ్వరి, సునీత, స్వాహీన, సంతోష్, సైదారాణి, రాజేశ్వరి, ఉమా, రవీందర్‌రెడ్డి, రమ్య, విజయ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



దళితబంధులో కమీషన్లకు పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

దళితబంధులో కమీషన్లకు పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఆ సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపూరి రాజు కోరారు.దళితబంధు పథకంలో జరిగిన అక్రమాలకు నిరసనగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు.సీఎం కేసీఆర్ దళితబంధు పథకంలో రూ.2 లక్షల నుండి రూ.3 లక్షలు వసూలు చేసిన ఎమ్మెల్యేల చిట్టా నా దగ్గర ఉందంటూ స్వయంగా తానే ఒప్పుకున్నారని, అట్టి ఎమ్మెల్యేలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.లబ్దిదారుల నుండి వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించాలన్నారు.అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ నుండి సస్పెండ్ చేసి ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేయాలన్నారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ పట్టణ మండల నాయకులు సోమపంగు నరేష్, పిడమర్తి బ్రహ్మం, ఏపూరి శ్రీనివాస్, ఎస్కె నాగుల్‌మీరా, నాగిళ్ల వెంకటేశ్వర్లు, ఇటికాల ఏసు, ఇటకాల నాగరాజు, ఇటికాల వంశీ, నాగిళ్ల రంగ, నాగిళ్ల రాము, నాగిళ్ల బ్రహ్మం, నాగిళ్ల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



దిశ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనసన్మానం

నవతెలంగాణ-అర్వపల్లి

దిశ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి దిశా గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మెన్ గొల్లబోయిన అంబేద్కర్ ఆధ్వర్యంలో వారి తల్లి పుష్పలత జ్ఞాపకార్థం స్ఫూర్తి పురస్కారాలు అందజేశారు.జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ సైదుల మల్లికార్జున్‌గౌడ్, సామాజిక కార్యకర్త దడిపెల్లి వెంకట్‌లకు డాక్టర్ అంబేద్కర్ జయంతి స్ఫూర్తి పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి ఎన్.బలచారి, బహుజనగళం పత్రిక సంపాదకులు ఎస్‌బీ.సత్యానందం, ఆర్పీఐ తెలంగాణ జనరల్ సెక్రెటరీ విజయ్‌జోందే, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, జర్నలిస్ట్ బండారు రాజు, రఘుపతిరావు, మంచాల లింగస్వామి, తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మెన్ మందాల భాస్కర్, డాక్టర్ సత్తయ్య, ప్రొఫెసర్ వెంకటలక్ష్మి, న్యాయవాది భగవంతురెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయుడు గొల్లబోయిన అక్కులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారుల నియామకం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ధాన్యం సేకరణను సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం ఉన్న ప్రత్యేక అధికారులతో పాటు గతంలో ప్రత్యేక అధికారులు కేటాయించని మండలాలకు నియామకం చేపట్టారు ప్రస్తుతం నియమించిన ప్రత్యేక అధికారులు మండలాల్లో వరి ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలని, కొనుగోలు చేసిన ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ (ఎల్‌బీ), పాటిల్ హేమంత కేశవ్ పర్యవేక్షణలో ప్రత్యేక అధికారులు పనిచేస్తారని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగుల క్రమవర్గీకరణ ఫైల్‌పై సీఎం కేసీఆర్ తొలి సంతకం చేసి కాంట్రాక్టు ఉద్యోగులకు తీపి కబురు అందించినందుకు కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇందిరాల రామకృష్ణ సీఎం కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డికి, హుజూర్‌నగర్‌ఎమ్మెల్యే సైదిరెడ్డికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సీఎం కేసీఆర్ కాంట్రాక్టర్ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

తప్పుడు సాక్ష్యం చెప్పాల్సిందే..!

- సంబంధం లేని కేసులో గిరిజనుడికి పోలీసుల బెదిరింపులు
- స్టేషన్‌కు రావాలంటూ యువకుడి తండ్రిపై దాడి

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

ఓ చోరీ కేసులో గిరిజన యువకుడిని స్టేషన్లో చిత్రహింసలకు గురిచేసాడంటూ గిరిజనులు ఆందోళన చేయగా కారకుడైన ఎస్ఐని సస్పెండ్ చేసిన కేసులో ఇరు వర్గాలు రాజీకుదిరినప్పటికీ కేసుకు సంబంధం లేని యువకులను సాక్షిగా పెట్టి కోర్టుకు రమ్మంటూ సంతకాలు పెట్టాలంటూ పోలీసులు వేధిస్తున్న సంఘటన ఆత్మకూరు ఎస్ మండలంలోని రామోజీ తండాలో ఆలస్యంగా వెలుగుచూసింది. కేసు వివరాల్లోకి వెళితే.. గత ఏడాదిన్నర క్రితం ఆత్మకూరు (ఎస్) మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ మోటార్లు, వైరు దొంగతనాలు జరుగుతుండగా అప్పట్లో డ్యూటీలో ఉన్న ఎస్ఐ లింగం రామోజీ తండాకు చెందిన గిరిజనులను విచారణ చేశారు. ఈ విచారణలో వీర శేఖర్ అనే గిరిజన యువకుడిని పోలీస్ స్టేషన్లో ఎస్సై, సిబ్బంది తీవ్రంగా కొట్టి చిత్రహింసల పాలు చేయగా గిరిజనులు ఆందోళనకు దిగారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి ఎస్ఐ లింగం పై కేసు నమోదు చేసి సస్పెండ్ చేశారు. ఈ కేసు కోర్టులో కొనసాగుతుండగా గత ఆరు నెలల క్రితం కేసు విషయం ఇరువర్గాలు రాజీ కుదుర్చుకున్నట్లు సమాచారం. అప్పట్లో ఈ కేసు కు సంబంధం లేని, ఆ సమయంలో స్థానికంగా లేని ఇద్దరు అమాయకులను సాక్షులు గా పెట్టారు. ఈ కేసులో సాక్షుల లో ఒకరైన బానోతు శ్రీను కుమారుడు సాయిని స్టేషన్ కు రావాలంటూ గత కొద్ది రోజులుగా ఎస్ఐ లింగం తరపున వకాల్తా పుచ్చుకుని స్థానిక పోలీసులు వేధిస్తున్నారని బాధితుని కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. సాక్షిగా ఉన్న సాయి తండ్రి బానోత్ శ్రీను పై శనివారం నాడు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల సమక్షంలో హెడ్ కానిస్టేబుల్ తనను తీవ్రంగా కొట్టినట్టు బాధితుడు తెలిపాడు. తన కుమారుడు గ్రామంలో గొడవ జరిగే సమయంలో హైదరాబాద్ లో అమ్మమ్మ కు ఆరోగ్యం బాగాలేక హాస్పటల్ లో ఉన్నారని, కేసు విషయం లో అసలు సంబంధం లేదని చెప్పినా వినిపించుకోకుండా తలపై కొట్టాడని కన్నీళ్ల పర్యంతమయ్యాడు. ఈ కేసులో సంబంధం లేని మమ్ములను 'వీరశేఖర్‌ను పోలీసులు కొడితే దెబ్బలు తగల్లేదు, చెట్టుపై నుండి పడి తగిలాయని తప్పుడు సాక్ష్యం చెప్పాలని' పోలీసు బెదిరింపులకు దిగుతున్నారని, తరచూ పోలీసులను పంపి తమను భయాందోళనలకు గురిచేస్తున్నారని తెలిపారు. సంబంధం లేని కేసులో తప్పుడు సాక్ష్యం చెప్పాలని బెదిరిస్తున్న పోలీసులపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



వెంకటేశ్వర్లు

చోరీ కేసుపై విచారణ కోసమే
ఎస్సై యాదవేందర్ రెడ్డి

రామోజీతండాకు చెందిన కొందరు గిరిజనులు గతంలో విద్యుత్ మోటార్లు, స్టార్టర్ల చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నందున వారిలో కొందర్ని విచారించేందుకు భానోతి సాయి అనే యువకున్ని విచారణ కోసం పిలిపించే ప్రయత్నం చేశాం తప్ప ఏ ఒక్కర్ని కొట్టడంగానీ, వేధించడం గానీ చేయలేదు.

సీఎం కేసీఆర్ నిర్ణయంతోనే నీలివిప్లవం

- చేపల ఉత్పత్తిలో దేశంలో నెంబర్‌వన్ తెలంగాణ రాష్ట్రం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక తాళ్లగడ్డలో ఇండ్ల సురేష్‌కు చెందిన నూతన లైవ్‌ఫిష్ మార్కెట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.సీఎం కేసీఆర్ నిర్ణయంతో రాష్ట్రంలో నీలివిప్లవం వచ్చిందన్నారు.మత్స్య కార్మికుల కోసం రూ.500కోట్లు ఖర్చు పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కేసీఆర్ చేపట్టిన చర్యలతో చేపల ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు.ప్రతిఏడాది 100 శాతం సబ్సిడీతో చేపపిల్లలను జలాశయాల్లో వదులుతోందన్నారు.నీలి విప్లవంతో చేపలు సమృద్ధిగా పల్లె, పట్టణవాసులకు దొరుకుతున్నాయన్నారు.గతంలో చేపలకోసం సుదూరం వెళ్లాల్సి రాగా..రెండు, మూడేండ్లుగా స్థానికంగానే తక్కువ ధరకే బొచ్చ, రొయ్య తదితర రకాల చేపలు దొరుకుతున్నాయన్నారు.సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా మత్స్యకార్మికులకు చేపల యూనిట్ నిర్మాణాలను, ఐస్ ప్లాంట్ల నిర్మాణం, వాహనాలను సబ్సిడీపై అందిస్తున్నామన్నారు.చేపలను విక్రయించేందుకు మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,మున్సిపల్ చైర్మెన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్,కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, అనంతుల యాదగిరిగౌడ్, శభరి,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులుగౌడ్, చెనగాని రాంబాబు, బైరు వెంకన్నగౌడ్, బైరు దుర్గయ్య, కక్కిరేణి నాగయ్య, కటికం శ్రీనివాస్‌గౌడ్, ఎలుగూరి రాంబాబు, గోవర్ధన్, రమాకిరణ్, రఫీ,దండు రేణుక,సల్మాయాదగిరి, మత్స్య కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ సీఎం వైఎస్ఆర్ విగ్రహాన్ని కూల్చివేయడం అమానుషం



నవతెలంగాణ-నాగారం

మాజీసీఎం వైఎస్ఆర్ విగ్రహాన్ని విగ్రహాన్ని కూల్చివేయడం అమానుషమని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. మండలపరిధిలోని పస్తాల గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహాన్ని కూల్చివేసిన ప్రదేశాన్ని కాంగ్రెస్ గ్రామ కార్యకర్తల సమక్షంలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రాష్ట్రాలో కెల్లా పేరు ప్రఖ్యాతిగావించిన మహాగొప్ప నేత డాక్టర్ వైఎస్ఆర్ అన్నారు.రాష్ట్రంలో గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లతో నీడనిచ్చి, ఆర్థికంగా లేని కడుపేదలకు ఆరోగ్యశ్రీ పేరుతో కార్పొరేట్ హాస్పిటళ్లలో ఉచిత వైద్యసౌకర్యం, 108 సౌకర్యం, పేదలకు ప్రభుత్వ చౌకధరల దుకాణాల నుండి తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు, పేదలకు నిత్యావసర సరుకుల ధరలు అందుబాటులో ఉంచి పేదల కొరకు రాజ్యం పరిపాలించిన పేదల పెన్నిధి అందరికీ ఆప్తబాంధవుడు డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. విగ్రహాన్ని కూల్చివేయుట దురదృష్టకరమని కూల్చివేసిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని ఇది హేయమైన చర్యని దుయ్యపట్టారు. విగ్రహాన్ని కూల్చివేసిన ఎంతటి వారినైనా వదలకూడదని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండ గొర్ల కుమార్ ,బండ గొర్ల ఇదప్ప, పుష్ప రాజ్,బండగొర్ల అంజయ్య, ఎంపి.టి.సి.బండగొర్ల నరేష్,బొంగు నర్సయ్య,యాదయ్య,దుషర్ల,శ్రీను, కండె అంజయ్య, మొగలగాని వెంకటయ్య బొంగు సతీష్, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతం చేయాలని హెచ్‌పీ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ అశోక్‌కుమార్, డీలర్ శారద అన్నారు.ఆదివారం స్థానిక ఖమ్మంరోడ్డు వద్ద గల హెచ్‌పీ గ్యాస్ వద్ద ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీని ప్రారంభించి వారు మాట్లాడారు.ఇంధన వనరులు తరిగి పోయేవని, వాటిని జాగ్రత్తగా కాపాడుకుంటేనే రాబోయే తరానికి మిగులుతాయన్నారు.పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లను ప్రజలు పొదుపుగా వాడుకొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.రాబోయే తరానికి ఇంధనం వనరులను పొదుపుగా ఎలా వాడుకోవాలని ఎస్వీ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది, డెలివరీబాయ్స్, ఎన్‌సీసీ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి



నవతెలంగాణ-తుంగతుర్తి

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరించాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం మూడో రోజు కొనసాగింది.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు నోముల జగదీష్ మాట్లాడుతూ దేశాభివృద్ధి గ్రామాల అభివృద్ధిపై ఆధారపడి ఉంటుందని,క్షేత్రస్థాయి అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైందన్నారు. గ్రామపంచాయతీలలో రికార్డుల నిర్వహణ,పన్నుల వసూళ్లు,బిల్లుల చెల్లింపులు,పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాలు, పల్లెప్రకృతివనాల పర్యవేక్షణ ఇలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమంలో ముందు ఉండి,విజయవంతం చేసింది జేపీఎస్‌లేనన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల ఉపాధ్యక్షురాలు ఎనగందుల వెంకటలక్ష్మీ ట్రెజరరీ బరపటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు నవీన్, శ్రీధర్, శేఖర్, నజీర్,దత్తు, దుండి రమేష్, పులిమామిడి శ్రీకాంత్‌రెడ్డి, భీమారెడ్డి, జ్యోతి, శ్వేత, వరలక్ష్మి చైతన్య తదితరులు పాల్గొన్నారు.



మృతి చెందిన పశువులతో విద్యుత్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో రెండు పశువులు చనిపోయిన సంఘటన మద్దిరాల మండలపరిధిలోని గుమ్మడవెల్లి గ్రామ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన రైతు జక్కి శ్రీనివాస్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రం వద్ద రెండు పశువులు మేతమేస్తుండగా పొలంలో 11కేవీకి సంబంధించిన విద్యుత్ స్తంభాల వైర్లు లూజుగా ఉండటంతో అవి పశువులకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాయి.దీంతో ఆయన గ్రామస్తులతో కలిసి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట మృతి చెందిన పశువులను ఉంచి తనకు నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు.ధర్నాకు ఓయూ విద్యార్థి నాయకుడు భాషబోయిన వేణురాజు, పలువురు రైతులు సంఘీభావం తెలిపి నిరసన వ్యక్తం చేశారు.విద్యుత్ శాఖ అధికారులు వచ్చి నష్టపరిహారం చెల్లించేంతవరకు ధర్నా విరమించే లేదని రైతులు భీష్మించుకుని కూర్చున్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు.ఆదివారం సెలవురోజు కావడంతో అధికారులు అందుబాటులో లేకపోవడంతో పోలీసులు ఫోన్‌లో సంప్రదిస్తున్నారు.

తుమ్మలపెన్‌పహాడ్ విద్యార్థికి జేఈఈ మెయిన్స్‌లో ఆలిండియా 62వ ర్యాంక్

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్



మండలపరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన గోనె నిషాంత్‌కు జేఈఈ మెయిన్స్‌లో ఆలిండియా 62 ర్యాంకు సాధించాడు. గోనె రవి రేణుకల కుమారుడు నిశాంత్ 10 వ తరగతి వరకు సూర్యాపేట జయ స్కూల్, ఇంటర్మీడియట్ నారాయణ కాలేజీలో చదివాడు. పేద కుటుంబానికి చెందిన నిశాంత్ జేఈఈలో జాతీయ ర్యాంక్ సాధించడం పట్ల పలువురు అభినందించారు.



పౌరహక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు అన్నారు.మున్సిపాలిటీలో పరిధిలోని రామాపురం 7 వార్డులో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా వార్డు ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడారు.భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు పౌరహక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు.కులవివక్ష లేకుండా గ్రామంలో అందరూ సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో 08 వార్డు కౌన్సిలర్స్ కొదమగుండ్ల సరిత, ఆర్పీ సావిత్ర,వార్డు ప్రజలు సైదులు, కుమారస్వామి, లక్ష్మయ్య చంద్రయ్య, సరిత, పండు, తదితరులు పాల్గొన్నారు.



దేవాలయంలో ఆరాధన మహోత్సవాలు

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం ఆరాధన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మమాతృ సంఘం మండల అధ్యక్షులు బంగారపు శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించి మాట్లాడారు.శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 330 వ ఆరాధన క్రీ.శ 1693 వ సంవత్సరం జీవసమాధి యందు ప్రవేశించారని చెప్పారు.ఆ రోజునే శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధనోత్సవాలు భక్తులు జరుపుకుంటారని గుర్తుచేశారు.మతాల కతీతంగా మహ్మదీయుడైన సిద్దయ్యను ప్రియశిష్యునిగా స్వీకరించి ఆదరించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాశీ నాగార్జునచారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనాలకోట నాగమణి, వెలిది వెంకటప్పచారి, సందీప్ పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

నేటి నుండి జరిగే మేడే వారోత్సవాలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు పిలుపునిచ్చారు.ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రపంచ కార్మికులంతా ఏకమై ప్రపంచవ్యాప్తంగా జరిగే మేడే వారోత్సవాలలో భాగంగా జిల్లావ్యాప్తంగా వాడవాడనా కార్మికుల జెండాను ఎగరవేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యవసాయ, కార్మిక వ్యతిరేక విధానాలను అనుదినం నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాటాలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం, మండల నాయకులు వెంకట ముత్యం, రవి, లింగన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.



వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలోని రాగూర్ రోడ్డు లోగల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ జనార్ధన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు చందా ఈశ్వర్ గుప్తా , ఆలయ పాలక వర్గసభ్యులు మంచుకంటి వెంకటేశం , జూలూరు కృష్ణమూర్తి , బాదం ప్రకాష్ , పెద్ది ధనంజయ , తోడుపునూరి సత్యనారాయణ , జిల్లా వెంకటరమణ , పబ్బతి సురేందర్ , చింతల వెంకటేశం , ప్రొద్దుటూరు ఉదయ్ కుమార్ , జూలూరు అశోక్ , జూలకంటి వెంకట నారాయణ , యెర్రం రాజశేఖర్ , బెలిదె ఆనంద్ , గణేష్ , జూలూరు కిరణ్ , ఇమ్మిడి నరేందర్ , ప్రొద్దుటూరు నాగేందర్ , గాదె కృష్ణ , నంగునూరు సందీప్ , బెలిదె ప్రవీణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం 264 రోజుకు చేరుకుంది. దీక్షకి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నేమిలమహేందర్ గౌడ్, దూదివేంకటపురం ఎంపీటీసీ ఎర్రోళ్లస్వరూపబాబు, చల్లురిచిన్నపోచయ్య, సిసశ్రీపతి, బల్లనరహరి, కటకంప్రశాంత్, శ్యామలభాస్కర్, కలకుంట్లకొమురయ్య, గోళికిరణ్ ,కటకంనగేష్, కటకంగణేష్, కటకంశివ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ ,నరేందర్ ,సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

కిష్టయ్య మృతి సీఐటీయూకు తీరని లోటు

- **సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి**

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

సీఐటీయూ నాయకులు కట్టెల కిష్టయ్య అకాల మృతి కార్మిక ఉద్యమానికి తీరని లోటని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని సర్వేలు గ్రామానికి చెందిన కట్టెల కిష్టయ్య గుండెపోటుతో మరణించారు. కిష్టయ్య భౌతికకాయాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కిష్టయ్య అనతి కాలంలోనే సీఐటీయూ మండల కమిటీ సభ్యునిగా,భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాడుతూ మంచి నాయకునిగా గుర్తింపు పొందారన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో సీఐటీయూ మండలం కో కన్వీనర్ కొంగరి మారయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నెల్లికంటి జంగయ్య, మండల కమిటీ సభ్యులు కత్తుల గాలయ్య, బంగారు కృష్ణయ్య, కట్టెల యాదయ్య,పంది లింగస్వామి,కట్టెల గాలయ్య,కొలను మల్లేష్, నుక్క నరసింహ,కత్తుల శంకర్,పంది ఉత్తరయ్య,వడ్డేపల్లి గణేష్,చిలక రాజు నరసింహ,కట్టెల రవి, సీపీఐ(ఎం) నాయకులు గంగాదేవి బిక్షపతి,కట్టెల వీరయ్య పాల్గొన్నారు.



బట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జూడో యాత్ర స్ఫూర్తితో సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్ మార్చ్ పాదయాత్ర ఆదివారం రాత్రి ఆలేరు పట్టణానికి చేరుకుంది. జెడ్పీ ఫ్లోర్ లీడర్, ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కూడుదల నగేష్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శిలు బీర్ల ఐలయ్య, జనగామ ఉపేందర్ రెడ్డి, కల్లూరి రామచంద్రారెడ్డి , బొరెడ్డి అయోధ్య రెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్ ల ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. డప్పుచప్పులతో బాణ సంచా పేల్చి శ్రీ కనకదుర్గ ఆలయం నుండి రైల్వే గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క రాకతో పట్టణమంతా జనసంద్రంగా మారింది పట్టణంలో స్వాగత తోరణాలతో ఫ్లెక్సీలు జెండాలు నాటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. బట్టి విక్రమార్క రాకతో పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు వాహనాలను ఇతర మార్గాల నుండి మళ్ళించారు. అనంతరం రైల్వే గేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగాడుతూ అన్ని



పక్షాలను కలుపుకొని ఉద్యమాలను చేపడతామని ప్రజల ముందు పిలుపునిచ్చారు. బట్టి విక్రమార్క రాకతో పట్టణమంతా జన సముద్రంగా మారింది. అభిమానులు కార్యకర్తలు బట్టి విక్రమార్కకు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. బొకేలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గానికి చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, నియోజకవర్గంలోన్ని అన్ని మండలాల ఆ పారీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్ష ,కార్యదర్శులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

యాత్ర సాగింది ఇలా..

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం తీసుకురావడానికి సిఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదివారం మధ్యాహ్నం జనగామ జిల్లా పెంబర్తి గ్రామ శివారులోని కాకతీయ కళాతోరణం నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా గుండ్లగూడెం గ్రామంలోకి అడుగు పెట్టింది. జిల్లాలోకి అడుగుపెట్టిన పాదయాత్ర రథసారథి భట్టి విక్రమార్కకు డీసీసీ అధ్యక్షులు



కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి, పీసీసీ జనరల్ సెక్రెటరీ బీర్ల ఐలయ్య, పీసీసీ ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి, మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్, ఆలేరు నియోజకవర్గ నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, పీసీసీ మాజీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, కోఆర్డినేటర్ నీల పద్మ, పీసీసీ జనరల్ సెక్రెటరీ పోతున్న ప్రమోద్ కుమార్, పీసీసీ సభ్యులు రవికుమార్, అండెం సంజీవరెడ్డి తదితరులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కాకతీయ కళాతోరణం నుంచి బయలుదేరగానే వర్షం కురిసినప్పటికీ వర్షంలోనే నడుస్తూ విక్రమార్క తన పాదయాత్రను కొనసాగించారు. సుమారు నాలుగు కిలోమీటర్లు వర్షంలోనే నడుస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాసపురం వద్ద భట్టి విక్రమార్కకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికి భారీ గజమాలతో సత్కారం చేశారు. పటేల్ గూడెం రైతు వేదిక వద్ద తడిసిన ధాన్యాన్ని సిఎల్పీ నేత పరిశీలించారు. అనంతరం ఆలేరు పట్టణానికి చేరుకున్న పాదయాత్రకు స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

భట్టి విక్రమార్క పాదయాత్రలో మండల నాయకులు

భువనగిరిరూరల్ : సీఎల్పీ లీడర్ బట్టి విక్రమార్క పాదయాత్ర ఆలేరు



మండలంలో కొనసాగగా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో మండల అధ్యక్షులు కోట పెద్ద స్వామి, కాంగ్రెస్ మండల నాయకులు నుచ్చు నాగయ్య యాదవ్, చుక్క స్వామి, సిరికొండ శివకుమార్, పాశం శివానంద్, పాక వెంకటేష్ యాదవ్, బొల్లేపల్లి అశోక్ ఉన్నారు.



శ్రీశ్రీ కవితాగానం

నవతెలంగాణ - భువనగిరి

జిల్లాకేంద్రంలోని సుందరయ్య భవన్‌లో ఆదివారం మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా శ్రీ శ్రీ కవితాగానం నిర్వహించారు. మహాప్రస్థానం, ఖడ్గ సృష్టి, సిరిసిరిమువ్వ, మరో ప్రస్థానం నుండి... భువనగిరి ఆలేరు వలిగొండ ఉప్పల్ ప్రాంతాల నుండి హాజరైన సాహిత్య సామాజిక చైతన్య శీలురు గానం చేశారు. ఈ సభలో పత్రికా రచయిత ఎస్. మల్లారెడ్డి, కథా రచయిత చిన్నయ్య కవి రచయిత విశ్లేషకుడు ఏబూషి నరసింహ వక్తలుగా మాట్లాడారు. శ్రీ శ్రీ కవితలు ప్రజాధరణ అంశాలను ప్రస్తవిస్తూ మాట్లాడారు. శ్రీనివాసచారి సభను నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ , డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. భాస్కర్, యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం. సైదులు, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.సత్యం, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సింహారెడ్డి, జర్నలిస్టు షేక్.హమీద్ పాష, బండారు జయశ్రీ, ఏం.జయశ్రీ పలువురుఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దుర్గమ్మ ఉత్సవంలో డీసీసీ అధ్యక్షులు కుంభం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని చీమల కొండూరు దుర్గమ్మ పండుగ ఉత్సవాలు ఆదివారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నూతి రమేష్ గౌడ్, చెరుకు అచ్చయ్య గౌడ్, చిన్నం శ్రీనివాస్, మంగ ప్రవీణ్, రాజ్ కుమార్, కృష్ణ మూర్తి, విజయ్, నుచ్చు నాగయ్య యాదవ్, సిరికొండ శివ కుమార్, ఆదినారాయణ, శివానంద్, చుక్క స్వామి, బొల్లె పల్లి అశోక్, పాక వెంకటేష్, చిక్కుల వెంకటేష్, చిన్నం వెంకటేష్, సిరికొండ వెంకటేష్, పోచమ్మ, చంద్ర రెడ్డిపాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- **సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి**

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకొని అకాల వర్షాలతో పంటనష్టపోకుండా రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి అన్నారు .ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారం రోజుల నుండి పడుతున్న అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి, పొల్లాల్లో చేతికొచ్చిన పంట నేలకొరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు పొలాలలో వరి నేలకొరిగి మార్కెట్లో ధాన్యం తడిసి రైతులు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని చరిత్ర లేకుండా ఏ గ్రేడ్ మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తదనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో ఫోనులో మాట్లాడి ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.



కార్మికుల పండుగ మేడేను జయప్రదం చేయండి

- **సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు**

నవతెలంగాణ -భువనగిరి

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్మికులు పండుగలాగా జరుపుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో ఆ సంఘం పట్టణ, మండల ముఖ్యనాయకులతో సమావేశం జాని అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాలు , ప్రాణ త్యాగాలు చేసి కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని వ్యక్తి చాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేసే సాధించుకున్న దినం మేడే అని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు చేసి అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా యాజమాన్లకు తొత్తులుగా వ్యవహరిస్తూ కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాల అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జానీ, పరమేష్ ,నరసింహ ,యాదగిరి ,కనకయ్య ,కిష్టయ్య ,నరసింహ, ఐలయ్య పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలో జరిగే ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్‌కేవీ మండల అధ్యక్షులు సట్టు విజయ్ కోరారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఉదయం 9 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని భవన నిర్మాణ కార్మికులు, ఆటో యూనియన్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆపార్టీ మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష్, మండల ప్రధాన కార్యదర్శి సామల రమేష్, గ్రామ కార్మిక శాఖ అధ్యక్షులు,ఎర్ర గోకుల చంద్రయ్య, నిమ్మ, నీల మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : బీఆర్ఎస్ కేవీ మండల, గ్రామ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు మండల హెడ్ క్వార్టర్ నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలని ఆలేరు శాసన సభ్యురాలు,రాష్ట్ర ప్రభుత్వ విందు సునీత మహేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికులు, ఆటో యూనియన్ కార్మికులు, ఆశ వర్కర్లు , గ్రామ పంచాయతీ సిబ్బంది, హమాలీలు,బీఆర్ఎస్ మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు , కమిటీ సభ్యులు తదితరులు హాజరుకావాలని కోరారు.



మోత్కుపల్లిని పరామర్శించిన ప్రభుత్వవిప్ సునీత

నవతెలంగాణ - రాజాపేట

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు కొంతకాలంగా కంటి సమస్యతో బాధపడుతూ ఇటీవల కంటికి శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మర్యాదపూర్వకంగా కలిశారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



ముత్తిరెడ్డిగూడెంలో ఇంటింటికి టీడీపీ

నవతెలంగాణ- భువనగిరి రూరల్

మండలంలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో ఆదివారం టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఎనబోయిన కనకరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి, ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నె సంజీవ రావు హాజరై, మాట్లాడారు. రానున్న రోజుల్లో టీడీపీ పూర్వ వైభవం రూపుదిద్దుకుంటునదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలిమినేటి సుధాకర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ ,సురకంటి జంగా రెడ్డి ,రేగు బీరప్ప ,వలిగొండ మండల అధ్యక్షులు కల్లూరి నవీన్ కుమార్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ సభల సాగిన నిరుద్యోగ నిరసన సభ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నల్లగొండలో జరిగిన నిరుద్యోగ నిరసన దీక్షలో కాంగ్రెస్ నేతలు తమ సొంత డబ్బాకొట్టుకోవడం కోసం మాత్రమే నిర్వహించారని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో విమర్శించారు. హస్తం పార్టీ నేతల వైఖరిని చూసి నిరుద్యోగులు అసహించుకొంటున్నాని తెలిపారు. కోమటి రెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి మీద విమర్శలు చేస్తే నల్గొండ జిల్లా ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి అస్సలు లేదు. కాంగ్రెస్ నల్లగొండ అధ్యక్షుడు గుమ్మల మొహన్‌రెడ్డికి గుత్తా సుఖేందర్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని పేర్కొన్నారు.

వరిచేనును నారాయణరెడ్డి

నవతెలంగాణ -పోచంపల్లి

మండలంలోని ముక్తాపూర్ గ్రామంలో ఆదివారం రజక కులదైవమైన శ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు లింగస్వామి, ఉపాధ్యక్షుడు సురేందర్, కార్యదర్శి శ్రీశైలం, బిజెపి పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సిరం లింగాస్వామి యాదవ్, ఉపాధ్యక్షుడు కార్తిక్, కోశాధికారి విజయ్ తదితరులు పాల్గొన్నారు.





కేసీఆర్‌ను కలిసిన నవీన్‌గౌడ్

నవతెలంగాణ -మోటకొండూర్

సచివాలయం ప్రారం భం సందర్భంగా సీఎం కేసీఆర్‌ను ఆదివారం బీఆర్ఎస్ యువజన ఆలేరు నియోజకరవ్గ నాయకులు నవీన్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయ నిర్మాణం అద్భుతంగా ఉందన్నారు.

పోలీసుల అదుపులో బెట్టింగ్ నిర్వాహకులు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తితో పాటు అందులో పాల్గొన్న మరో ముగ్గురిని శనివారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు మండల కేంద్రంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తమకు అందిన సమాచారం మేరకు అనుమానితులను తనిఖీ చేశామన్నారు. మండల కేంద్రంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న పెద్ద గోని రాజు పట్టుకోగా అతని దగ్గర రూ.20 వేల నగదు , సెల్‌ఫోన్‌లభించిందన్నారు. అతని దగ్గర బెట్టింగ్ నిర్వహిస్తున్న మహమ్మద్ యయా, గోనిగంటి రాజు,చింతల సత్యనారాయణ లను అదుపులోకి తీసుకుని తెలంగాణ గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కార్మికులకు మేడే శుభాకాంక్షలు

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని కార్మికులకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మేడే శుభాకాంక్షలు రైల్వే గేట్ ఆవరణలో ఆదివారం తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చి నవభారత నిర్మాణం చేసి, అనేక పరిశ్రమలను ఏర్పాటు చేసి, కార్మికుల హక్కులను అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కార్మికుల పక్షపాతిగా ఉంటుందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని తెలిపారు. లక్ష 5 వేల ఉద్యోగాలు ఉన్న సింగరేణిలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 42 వేలకు కుదించి 60 వేల మంది కార్మికుల జీవితాలను రోడ్డుపాలు చేసిందన్నారు. ఆర్టీసీలో కూడా కార్మిక సంఘాలు లేకుండా చేసి కార్మిక హక్కులను కాలరాసిందని దుయ్యబట్టారు.

సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా రాజు

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని శర్బనాపురం గ్రామంలో సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు సుధగాని సత్త రాజయ్య బుగ్గ నవీన్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు. ఆదివారం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా కారే రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామంలో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదుపురం నరసయ్య, వార్డు సభ్యులు సుదగాని నరేందర్ ,నాయకులు బద్దం ముత్తిరెడ్డి ,బుగ్గ ఎర్రయ్య ,అంగడి యాదగిరి ,బుగ్గ ప్రవీణ్ పాల్గొన్నారు

